ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 18.06.2025 | సంపుటి : 11 సంచిక : 330 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




బనకచర్లపై సర్కారు

# సమర శంఖం

**నేడు తెలంగాణ ఎంపీలతో సమావేశం • ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్**



- గౌరవ అతిథులుగా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి
- ఎంఐఎం ఎంపీలు హాజరుకావాలని లేఖలు
- తెలంగాణపై ప్రాజెక్టు ప్రతికూల ప్రభావం చూపుతుంది
- ఈ విషయమై కేంద్రానికి అభ్యంతరాలు తెలిపాం
- సీఎం, నేను లేఖలు రాశాం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరిం చాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభు త్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయం త్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను

మిగతా 2లో..

## బనకచర్లతో నష్టం లేదట!

ఆంధ్రా సర్కారు కల్లిబొల్లి మాటలు

గోదావరి మిగులు జలాలతోనే నిర్మాణం

మంత్రి నిమ్మల రామానాయుడు

2లో

## కెనడాకు మోదీ

జీ7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని



ఒట్టావా(జనంసాక్షి):మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కెనడాకు చేరుకున్నారు. అక్కడ జరగనున్న జీ7 సదస్సులో మోదీ పాల్గొననున్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సులో

మిగతా 2లో..


## నేటి నుంచి ‘టెట్’

30 వరకు కొనసాగనున్న పరీక్షలు

ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో నేటి నుంచి ఈనెల 30 వరకు టెట్ పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 66 కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. టెట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లను

మిగతా 2లో..





## తెలంగాణలో 600 మంది ఫోన్ల ట్యాప్

**బాధితుల్లో రాజకీయ నాయకులు, సినీప్రముఖులు, జర్నలిస్టులు**

- జాబితాలో రేవంత్, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు
- మరోసారి విచారణకు హాజరైన ప్రభాకర్ రావు
- ట్యాపింగ్ వ్యవహారంలో వెలుగులోకి సంచలన విషయాలు

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి (ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముం దు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేం దుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది.

మిగతా 2లో..



## వారికి శిక్షపడాల్సిందే..

- బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి
- వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేశారు
- కేసీఆర్, కేటీఆర్‌లు సిగ్గుతో తలదించుకోవాలి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలం

వార్త 2లో



టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్‌కు

## కేటీఆర్ లీగల్ నోటీసులు

హైదరాబాద్(జనంసాక్షి):టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపణలు చేయడంతో కేటీఆర్ ఈ నోటీసులు పంపినట్లు సమాచారం

మిగతా 2లో..

మారిన మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా

# సింగరేణి ఎదగాలి

- బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలి
- సంస్థ బలోపేతమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



భూపాలపల్లిబ్యూరో(జనంసాక్షి):45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. మంగళవారం భూపాలపల్లి లోని సింగరేణి జీఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు.సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు.గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియా లది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయ పడ్డారు.ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్ప టికప్పుడు అధికారులు, సిబ్బం ది పోల్చుకోవాలని డిప్యూ టీ సీఎం సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని,

మిగతా 2లో..

## ‘మొస్సాద్’పై ఇరాన్

# క్షిపణుల వర్షం



- టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు..
- ఖమేనీ సన్నిహిత సలహాదారు మృతి
- ఇరు దేశాల మధ్య ఘర్షణలు తీవ్ర రూపం

ఇరాన్ క్షిపణిని ప్రయోగించడంతో ఇజ్రాయెల్‌లోని టెల్అవీవ్ కేంద్రకార్యాలయం ధ్వంసం కాగా మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది


టెల్అవీవ్(జనంసాక్షి):ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య దాడులు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ గగనతల దాడులు చేస్తుండగా.. ఆ దేశంలోని వ్యూహాత్మక ప్రాంతాలపై ఇరాన్ క్షిపణుల్ని ప్రయోగిస్తోంది. ఈ క్రమంలోనే ఐదో రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ దాడికి పాల్పడింది. అత్యంత కచ్చితత్వంతో మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై క్షిపణుల వర్షం కురిపించినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. అంతేకాకుండా గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌పైనా క్షిపణి ప్రయోగించినట్లు తెలిపింది.ఇజ్రాయెల్ పక్కా ప్రణాళికలతో దాడులు చేస్తోందంటే.. దానికి కారణం కచ్చితంగా మొస్సాద్ సంస్థే. ఇరాన్‌లో అణుస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయన్న సంగతి నుంచి.. కీలక అధికారులు, శాస్త్రవేత్తల గృహాలకు సం బంధించిన సమాచారాన్ని కూడా ఇజ్రాయెల్‌కు చేరవేసింది. అంతేకాకుండా ముందుగానే ఇరాన్‌కు భారీ మొత్తంలో డ్రోన్లను తరలించి ఇజ్రాయెల్ కోవర్ట్ ఆపరేషన్ నిర్వహించడం వెనుకా ఈ సంస్థ హస్తముంది. ఈ నేపథ్యంలోనే మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ క్షిపణి

మిగతా 2లో..



## ఇరాన్ అణుకార్యక్రమానికి ముగింపు పలకాలి

ఘర్షణల వేళ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు



వాషింగ్టన్(జనంసాక్షి): ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడు లు ఉద్ధృతమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం దిశగా ప్రయత్నాలు చేయాలని గతంలో చెప్పిన ఆయన.. తాజాగా పూర్తి భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాల మధ్య

మిగతా 2లో..

## టెహ్రాన్‌ను తక్షణమే వీడండి

భారతీయులకు ఎంబసీ తాజా అడ్వైజరీ

వార్త 2లో

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి

- ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు
- ఇది ప్రజస్వామ్య సూత్రాలకు విరుద్ధం
- మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి
- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు



హైదరాబాద్(జనంసాక్షి): ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరా పార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్


మిగతా 2లో..

## మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

**రూ. 1,551.89 కోట్లు విడుదల చేశాం: తుమ్మల**

ఖమ్మం,జూన్ 17(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి.

మిగతా 2లో..



## గాజానూ వదలని ఇజ్రాయెల్

**ఆహారం కోసం వేచి చూస్తున్న వారిపై కాల్పులు.. 45 మంది మృతి**

గాజా(జనంసాక్షి): ఒకవైపు ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్ మరోవైపు గాజానూ వదిలిపెట్టడం లేదు. ఐక్యరాజ్యసమితి, వాణిజ్య ట్రక్కులు ఆహారంతో వస్తుండడంతో మంగళవారం పెద్ద సంఖ్యలో శరణార్థులు గాజా స్ట్రిప్‌లో వేచి ఉన్నారు.అదే సమయంలో ఇజ్రాయెల్ వారిపై కాల్పులకు తెగబడడంతో 45మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక వైద్యాధికారులు పేర్కొన్నారు. గాయాలపాలైన క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.ఇజ్రాయెల్ దాడుల కారణంగా గాజాలో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడి సామాన్యుల ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. మరోవైపు గాజాలోకి మానవీయ సాయం చేరకుండా ఇజ్రాయెల్ కట్టడి



చేసింది. ఈ నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్‌ల మద్దతు ఉన్న దాతృత్వ సంస్థ, గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జీహెచ్ఎఫ్) పాలస్తీనీయులకు ఆహారం సరఫరా చేసే కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే.. శరణార్థులు ఆహారం కోసం

మిగతా 2లో..



## ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడి

14 మంది మృతి

కీవ్(జనంసాక్షి):ఒకవైపు ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో మరోవైపు రష్యా- ఉక్రెయిన్ ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.కీవ్‌పై మాస్కో భీకర క్షిపణి దాడులకు పాల్పడుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై జరిగిన దాడుల్లో 14మంది ప్రాణాలు కోల్పోగా.. 40 మందికి పైగా పౌరులు తీవ్ర గాయా లపాలైనట్లు అధికారులు పేర్కొన్నారు. కీవ్ సైనిక పరిపాలన అధిపతి తైమూ ర్ ట్కాచెంకో మాట్లాడుతూ రష్యా దాడిలో కీవ్‌లోని డజన్లకొద్దీ

మిగతా 9లో..

# టెహ్రాన్‌ను తక్షణమే వీడండి

### భారతీయులకు ఎంబసీ తాజా అడ్వైజరీ

**టెహ్రాన్(జనంసాక్షి):** ఇజ్రాయెల్‌-ఇరాన్‌ యుద్ధంతో పశ్చిమాసియా రగులుతోంది. ఇజ్రాయెల్‌ జరుపుతున్న పేలుళ్లతో టెహ్రాన్‌ నగరం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయ పౌరులను ఉద్దేశిస్తూ మన ఎంబసీ తాజా అడ్వైజరీ జారీ చేసింది. తక్షణమే ఆ నగరాన్ని వీడి వెళ్లాలని సూచించింది."టెహ్రాన్‌లోని భారతీయులు, పబ్లిక్‌ ఇన్ఫర్మేషన్‌ అధికారులందరూ తమ తమ సొంత మార్గాల్లో నగరాన్ని వీడండి. టెహ్రాన్‌ వెలుపల సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోండి. ఇప్పటివరకు భారత ఎంబసీని సంప్రదించని భారతీయులు వెంటనే దౌత్యాధికారులతో కాంటాక్ట్‌ అవ్వండి. మీరు ఉంటున్న లొకేషన్లు, మొబైల్‌ నంబర్లను వారితో పంచుకోండి" అని ఇరాన్‌లోని భారత ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. టెహ్రాన్‌ను ఖాళీ చేయాలని ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రమయ్యే సంకేతాలు కన్పిస్తున్నాయి. నేరుగా అమెరికా యుద్ధ రంగంలోకి దిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్‌ ఈ ప్రకటన చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కెనడా పర్యటనను అర్ధంతరంగా ముగించుకుని అమెరికా అధ్యక్షుడు తిరుగు ప్రయాణమయ్యారు. వచ్చీరాగానే సిట్యుయేషన్‌ రూమ్‌లో భద్రతా సలహాదారులతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే భారత ఎంబసీ తాజా అడ్వైజరీ జారీ చేసింది. మరోవైపు.. చైనా, సౌదీ అరేబియా వంటి దేశాలు కూడా ఇరాన్‌లోని తమ పౌరులకు హెచ్చరికలు చేశాయి. వెంటనే టెహ్రాన్‌ నుంచి వెళ్లిపోవాలని సూచించాయి. అటు ఇజ్రాయెల్‌లోని చైనీయులు కూడా అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని బీజింగ్‌ అడ్వైజరీ జారీ చేసింది.

# ఆపరేషన్‌ కగార్‌ వెంటనే ఆపాలి

హరగోపాల్‌ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్‌ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్‌ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్‌ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్‌ చేశారు. ఆపరేషన్‌ కగార్‌ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్‌ కార్పొరేట్‌ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్‌ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్‌ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్‌, జంగిల్‌, జమీన్‌ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్‌ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్‌ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్‌ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్‌ షా .. నక్సలైట్‌ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్‌ నారాయణ మూర్తి ఫైర్‌ అయ్యారు పాకిస్తాన్‌ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్‌.. అడగని వాడు ఆల్‌ రైట్‌ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు.హైదరాబాద్‌ ధర్నా చౌక్‌ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్‌ కె. నాగేశ్వర్‌ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్‌ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్‌ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్‌ కగార్‌ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్‌ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్‌ హరగోపాల్‌. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్‌ కగార్‌ ప్రైవేట్‌ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్‌ అన్నారు..

# బనకచర్లపై సర్కారు సమరశంఖం

గౌరవఅతి థులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్‌ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్‌ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్‌, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్‌ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవ దానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని తెలిపారు.

## బనకచర్లతో నష్టం లేదట!

- ఆంధ్రా సర్కారు కల్లిబొల్లి మాటలు
- గోదావరి మిగులు జలాలతో బనకచర్ల
- సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్‌
- ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు
- మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి(జనంసాక్షి):**గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని అన్నారు

# 'మొస్సాద్‌'పై ఇరాన్‌ క్షిపణుల వర్షం

ప్రయోగించినట్లు తెలుస్తోంది.మరోవైపు చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు మధ్యవర్తుల ద్వారా అటు ఇజ్రాయెల్‌, ఇటు అమెరికాలకు సమాచారం ఇచ్చిన ఇరాన్‌.. దాడులు మాత్రం ఆపడం లేదు. ఇరుదేశాల మధ్య మొదలైన ఈ సంఘర్షణపై ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇది ఎక్కడి వరకు దారితీస్తుందో తెలియని పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఈ క్రమంలోనే కెనడాలో జరుగుతున్న జీ-7 సదస్సుకు వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌.. మధ్యలోనే తన పర్యటన ముగించుకొని ఆగమేఘాల మీద అమెరికా పయనమయ్యారు. ఇరాన్‌ చేపడుతున్న అణుకార్యక్రమానికి నిజమైన ముగింపు ఉండాలని ఆయన చెప్పడం.. యుద్ధం తీవ్రత మరింత పెరుగుతుందన్న సంకేతాలు ఇస్తోంది.



**ఇరాన్‌పై ఇజ్రాయెల్‌ భీకర దాడులు..**

ఇజ్రాయెల్‌-ఇరాన్‌ల మధ్య యుద్ధం ఐదో రోజూ కొనసాగుతోంది. తాజాగా టెహ్రాన్‌పై టెల్‌అవీవ్‌ చేసిన దాడుల్లో ఇరాన్‌ సీనియర్‌-మోస్ట్‌ మిలిటరీ అధికారి, ఇరాన్‌ సుప్రీంలీడర్‌ అయతొల్లా అలీ ఖమేనీ సన్నిహిత సైనిక సలహాదారు అయిన అలీ షాద్మానీ మృతి చెందినట్లు ఇజ్రాయెల్‌ దళాలు వెల్లడించాయి. ఆయన సెంట్రల్‌ టెహ్రాన్‌లోని ఓ ప్రదేశంలో తల దాచుకున్నట్లు తమకు వచ్చిన కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్‌ చేస్తున్న పలు క్షిపణి దాడులకు అలీ షాద్మానీ నేతృత్వం వహించారని తెలిపింది. ఇదివరకు షాద్మానీ అల్‌-అన్బియా అత్యవసర కమాండ్‌ సెంటర్‌ డిప్యూటీ కమాండర్‌గా, ఇరాన్‌ సాయుధ దళాల జనరల్‌ స్టాఫ్‌ ఫోరమ్‌లో ఆపరేషన్స్‌ డైరెక్టరేట్‌ అధిపతిగా విధులు నిర్వహించాడు.మరోవైపు ఇరాన్‌..ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. మంగళవారం దాదాపు 20 బాలిస్టిక్‌ క్షిపణులను టెల్‌అవీవ్‌పై ప్రయోగించడంతో భారీ నష్టం సంభవించినట్లు ఐడీఎఫ్‌ పేర్కొంది. భవనాలు, వాహనాలపై క్షిపణులు పడడంతో మంటలు ఎగసిపడుతున్నట్లు తెలిపింది. ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇజ్రాయెల్‌ దాడుల్లో ఇప్పటివరకు పలువురు ఇరాన్‌ కీలక నేతలు ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌కు చెందిన సాయుధ దళాల జనరల్‌ స్టాఫ్‌ నిఘా డిప్యూటీ జనరల్‌ ఘోలామ్రేజా మెహ్రాబీ, ఆపరేషన్‌ డిప్యూటీ జనరల్‌ మెహదీ రబ్బానీ, ఇరానియన్‌ రెవల్యూషనరీ గార్డ్‌ కోర్‌ చీఫ్‌ మేజర్‌ జనరల్‌ హొస్సేన్‌ సలామీ, సైనిక దళాల పర్యవేక్షకుడు జనరల్‌ మహమ్మద్‌ బాఘేరి, దేశ క్షిపణి కార్యక్రమ అధిపతి జనరల్‌ అమీర్‌అలీ హాజీజదే, పలువురు అణుశాస్త్రవేత్తలు మృతిచెందినట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం విషయంలో సోమవారం ఇజ్రాయెల్‌ ప్రధాని బెంజమిన్‌ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌ సుప్రీంలీడర్‌ అయతొల్లా అలీ ఖమేనీని హతమారిస్తేనే యుద్ధం ముగుస్తుందని పేర్కొన్నారు. దీంతో టెల్‌అవీవ్‌..టెహ్రాన్‌లోని కీలక నేతలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# మహేశ్‌ కుమార్‌ గౌడ్‌కు కేటీఆర్‌ లీగల్‌ నోటీసులు

మహేశ్‌కుమార్‌గౌడ్‌ ఏమన్నారంటే?.."టెలిగ్రాఫ్‌ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్‌ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్‌ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్‌, కేటీఆర్‌ సిగ్గుతో తలదించుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్‌ చేశారు. గతంలో కాంగ్రెస్‌ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్‌ రెడ్డితో పాటు నా ఫోన్‌ కూడా ట్యాప్‌ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్‌ చేశారు. 2022 నుంచి సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్‌ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్‌ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసింది" అని మహేశ్‌ కుమార్‌గౌడ్‌ అన్నారు.

# కెనడాకు మోదీ

పాల్గొ నున్నారు. ఈక్రమంలో సోమవారం (స్థానిక కాలమానం ప్రకారం) కెన డాలో కాల్గరీ అంతర్జాతీయ విమా నాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభిం చింది. 2015 తర్వాత మోదీ కెనడాలో పర్యటించడం ఇదే తొలిసారి. కననాస్కిస్‌లో రెండు రోజుల పాటు జరగనున్న జీ7 సదస్సుల్లో మోదీ పాల్గొననున్నారు. ఈ సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులోభాగంగా జీ7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కం˙ణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్‌ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు. కాగా.. తిరుగు ప్రయా ణంలో భాగంగా ఈనెల 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

ఈ సంద ర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.



# నేటి నుంచి 'టెట్‌'

పూర్తి చేసినట్లు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్‌ డాక్టర్‌ ఇ.నవీన్‌ నికోలస్‌, ఐఏఎస్‌ ఈ మేరకు వెల్లడించారు.

# గాజానూ వదలని ఇజ్రాయెల్‌

వస్తున్న సమయంలో వారిని లక్ష్యంగా చేసుకొని టెల్‌అవీవ్‌ పదే పదే కాల్పులు జరుపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ విధంగా ఆహారం కోసం వేచి ఉన్న వారిపై చేసిన దాడుల్లో డజన్ల కొద్దీ ప్రజలు మరణించారని..వందలాది మంది గాయపడ్డారని తెలిపారు.కాగా ఆహార కేంద్రానికి నిర్దిష్ట మార్గంలోనే రావాలని ఇజ్రాయెల్‌ సైన్యం సూచించిందని టెల్‌అవీవ్‌ పేర్కొంది. అయితే ఆహారం చేజిక్కించుకోవాలన్న ఆతృతలో పలువురు ఈ మార్గం నుంచి పక్కకు వెళ్తుండడంతో వారిని అదుపు చేయడానికి మాత్రమే సైన్యం కాల్పులు జరుపుతోందని సమర్థించుకుంటోంది.

# తెలంగాణలో 600 మంది ఫోన్లు ట్యాప్‌

ఇప్పటికే 600 మంది ఫోన్‌ ట్యాపింగ్‌ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్‌ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్‌ ట్యాపింగ్‌ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధార ణ ఎన్నికల సమయంలో నవంబర్‌ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్‌ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్‌ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్‌ రావు టీమ్‌ ట్యాప్‌ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్‌ టీమ్‌ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్‌ రావు ట్యాప్‌ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్‌ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్‌ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్‌ అయ్యారని కమిటీకి ప్రభాకర్‌ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్‌ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్‌ అయ్యాయి. రేవంత్‌ రెడ్డి, ఈటెల రాజేందర్‌, అరవింద్‌ , రఘునందన్‌ రావు ఫోన్‌లను ట్యాప్‌ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్‌ఎస్‌ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్‌ చేశారు. ట్యాపింగ్‌ కోసం ప్రభాకర్‌ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్‌ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్‌ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్‌ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు



ప్రణీత్‌ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్‌ఎస్‌ నేతలకు ఫోన్‌ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్‌ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్‌ ఫోర్స్‌ ఓఎస్‌డీ రాధా కిషన్‌ రావును ప్రభాకర్‌ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్‌ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

షర్మిల ఫోన్‌ను ట్యాప్‌ చేసిన గత ప్రభుత్వం

తెలంగాణ ఫోన్‌ ట్యాపింగ్‌ కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అనేక మంది ప్రజాప్రతినిధులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్‌కు గురైనట్లు ఇప్పటికే సిట్‌ గుర్తించింది. తాజాగా ఆ జాబితాలో ఏపీసీసీ చీఫ్‌ వైఎస్‌ షర్మిల (ంఖఅఅ అరతిఱ÷బి జా ÷ూరజీసపత్తి÷జీ) కూడా ఉన్నట్లు తేలింది. జగన్‌ చె÷-లలెలు, కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షురాలు వైఎస్‌ షర్మిల ఫోన్లు ట్యాప్‌ అయినట్లు బయటపడింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అత్యంత గోప్యంగా షర్మిల మొబైల్స్‌ ట్యాప్‌ అయినట్లు తేలింది. షర్మిల కోసం కోడ్‌ భాష ఉపయోగించినట్లు సమాచారం. షర్మిల వాయిస్‌ రికార్డులు అయ్యాయని, ఎవరెవరితో మాట్లాడుతుంది అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నకు (వైఎస్‌ జగన్‌) చేరినట్లు తెలుస్తోంది. షర్మిల ఎవరెవరితో మాట్లాడే వారో ప్రతీ ఒక్కరిపై నిఘా పెట్టినట్లు సమాచారం. షర్మిల దగ్గరి మనుషులను పిలిపించి ఓ సీనియర్‌ పోలీస్‌ అధికారి వార్నింగ్‌ ఇచ్చినట్లు గుర్తించారు. తన ఫోన్లు ట్యాప్‌ అవుతున్నట్లు అప్పట్లోనే షర్మిల గుర్తించారు. ఈ క్రమంలో తన ఫోన్లు ట్యాప్‌ విషయంలో షర్మిల వద్ద కీలక సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం వైజాగ్‌ ఎయిర్‌పోర్టులో ఫోన్‌ ట్యాపింగ్‌పై వైఎస్‌ షర్మిల స్పందిచనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఫోన్‌ ట్యాపింగ్‌ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్‌ మహేష్‌ కుమార్‌ గౌడ్‌ స్టేట్‌మెంట్‌ను జూబ్లీహిల్స్‌ పోలీసులు రికార్డు చేశారు. అలాగే జడ్పీ చైర్‌పర్సన్‌ సరిత కూడా తన ఫోన్‌ ట్యాప్‌ అయ్యినట్లు తెలపడంతో ఆమె వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. తాజాగా ఏపీసీసీ చీఫ్‌ షర్మిల ఫోన్‌ ట్యాప్‌ అయినట్లు గుర్తించిన పోలీసులు.. ఆమెకు నోటీసులు పంపించే అవకాశం ఉంది. షర్మిలను కూడా సాక్షిగా పరిగణిస్తూ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ఛాన్స్‌ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో షర్మిల తెలంగాణలో ఉన్న సమయంలో ఆమె ఫోన్‌ ట్యాప్‌ జరగడం.. ఆమె కదలికలను అప్పటి ప్రభుత్వం ముందస్తుగానే తెలుసుకుని అరెస్ట్‌ చేయడం, అడ్డుకోవడం, హౌజ్‌ అరెస్టులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతే కాకుండా షర్మిల ఏయే రాజకీయ నాయకుడితో మాట్లాడుతుందన్న విషయాలతో పాటు వ్యక్తిగత కాల్స్‌ను ట్యాప్‌ చేసి జగన్‌కు సమాచారం అందించారనే అభియోగాలు ఉన్నాయి.

## వారికి శిక్షపడాల్సిందే..

**హైదరాబాద్‌(జనంసాక్షి):** ఫోన్‌ ట్యాపింగ్‌ కేసులో కెసిఆర్‌ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్‌ మహేష్‌ కుమార్‌ గౌడ్‌ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్‌, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్‌ నేతల ఫోన్లు టాప్‌ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్‌ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌ ఓటమికి ఫోన్‌ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్‌ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతి పరుల పేరుతో తమ ఫోన్లు టాప్‌ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్‌ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్‌ ట్యాపింగ్‌ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలో కాంగ్రెస్‌ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌ జరిగిందన్నారు. కాంగ్రెస్‌ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్‌ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్‌ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్‌ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్‌ అన్ని కూడా ట్రాక్‌ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్‌ నాయకుల ఫోన్‌ ట్యాపింగ్‌ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్‌ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్‌ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్‌ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్‌ చేశారు. ఫోన్‌ ట్యాపింగ్‌ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్‌ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్‌ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్‌ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్‌ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్‌ డిస్కులను ప్రభాకర్‌ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్‌ రావు, అప్పటి చీఫ్‌ సెక్రటరీ కలిసి హార్డ్‌ డిస్కులు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్‌ మహేష్‌ కుమార్‌ గౌడ్‌ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్‌ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌ గౌడ్‌ తెలిపారు. ఫోన్‌ ట్యాపింగ్‌ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'టెలిగ్రాఫ్‌ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్‌ చేశారు.ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్‌, కేటీఆర్‌ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయా ల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్‌ చేశారు. గతంలో కాంగ్రెస్‌ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్‌ రెడ్డితో పాటు నా ఫోన్‌ కూడా ట్యాప్‌ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.



# మారిన మార్కెట్‌ పరిస్థితులకు అనుగుణంగా సింగరేణి ఎదగాలి

సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూ చించారు.ఇదంతా ఒక భాగమైతే మైనింగ్‌ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్‌ కార్యక లాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్‌ మినరల్స్‌ ఏమిటి , వాటికి ఉన్న డిమాండ్‌ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్‌ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు.సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు.సింగరేణి మైన్‌ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రెండు గ్రామాలు ప్రభావితం అవుతున్నాయని స్థానికులు తెలిపారు, ఈ అంశంపై విచారణ చేయాలని, సింగరేణి మైన్స్‌ కోసం భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన జాబితా పై విచారించాలని అర్హుల జాబితా పంపాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్‌ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్‌, జిల్లా కలెక్టర్‌ రాహుల్‌ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తిలో మరోమారు భూ 'మాఫియా'

## తెరలేపిన గంగుల గ్యాంగ్

**ఎ1గా ఎమ్మెల్యే గంగుల అనుచరుడు నందెల్లి మహిపాల్..ఎ2గా బండిపల్లి సురేందర్, ఎ3గా బండారి మారుతి**

**రేకుర్తిలో భూభకాసురుల బాగోతం బట్టబయలు.. రెవెన్యూ రికార్డుల్లో లేని సర్వే నెంబర్లను పుట్టించిన కేటుగాళ్లు**

**రేకుర్తి రెవెన్యూ రికార్డులలో మొత్తం సర్వే నెంబర్లు 230 మాత్రమే ఉండగా.. తాజాగా 231, 232,233 దొంగ సర్వే నంబర్లను సృష్టించిన భూమాఫియా**

**షేక్ అబూ బకర్ ఖాలీద్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన కొత్తపల్లి పోలీసులు.. పరారీలో నిందితులు**





కరీంనగర్, జూన్ 17 (జనంసాక్షి) : నగరంలోని రేకుర్తి రెవెన్యూ పరిధిలోని 18వ డివిజన్లో భూ బకాసురుల బాగోతం మరోమారు బట్టబయలైంది. రేకుర్తి రెవెన్యూ పరిధిలో 230 మాత్రమే సర్వే నెంబర్లు ఉండగా, తాజాగా 231, 232, 233 అనే నెంబర్లతో ఏకంగా దొంగ సర్వే నెంబర్లను భూమాఫీయా కొత్తగా సృష్టించింది. 227 సర్వే నెంబర్లో షేక్ సాజిదాకు చెందిన 19గుంటల భూమిని పైన తెలిపిన దొంగ సర్వే నెంబర్లను సృష్టించి, నకిలీ భూ పత్రాలు తయారు చేయించి, ఆక్రమించిన అంశంలో కరీంనగర్ ఫతేపురాకు చెందిన షేక్ అబూబకర్ ఖాలీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కరీంనగర్ ఎమ్మెల్యే అనుచరుడు నందెల్లి మహిపాల్‌పై ఏ1గా కేసు నమోదయింది. కేసు వివరాల్లోకి వెళితే...రేకుర్తి గ్రామ రెవెన్యూ శివారు సర్వే.నెం.227 లో విస్తీర్ణం 1.20 ఎకరాల భూమి 1954-55 ఖాస్రా పహాని ప్రకారంగా పట్టాదారుల పట్టాదారు అయిన షేక్ సాజిద, తన అమ్మమ్మ, తాత షేక్ సాలం, భర్త షేక్ సాలెహ్ పేరిట పట్టా కలదు. అప్పుడు సాజిద తాత భూములు పంచగా సర్వే.నెం. 227 పూర్తి విస్తీర్ణం 1.20ఎకరాల భూమి, మాఅమ్మ షేఖ్ బీ, తండ్రి షేక్ సాలెహ్ కి ఇచ్చారు. 1954-55 పహాని కాస్తూ కాలంలో హిస్సిదారీ అని కూడా మాఅమ్మ పేరు నమోదు కాబడింది. ఆ తర్వాత మా అమ్మ పేరిట ఉన్న ఆస్తులు వారసులైన మేము పంచుకొనగా సర్వే. నెం.227 లో విస్తీర్ణం 1.20 ఎకరాల భూమిని, పేఖా సాజిదా, తండ్రి పేఖ్ సాలేహ్ కి వచ్చినది తన సోదరుడైన షేక్ అబూబకర్ కు జీపీఏ ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటి దాకా 2014-15 వరకు పహానిలో కూడా నమోదు అయ్యి వున్నారు. తేది: 18-01-2010 న డాక్యుమెంట్ నెం.10/2010 ద్వారా శేఖా సాజిదా నుండి, షేక్ అబూ బకర్ జీపీఏ తీసుకొని కాస్తూ చేపిస్తున్నారు. 2012లో అస్తపురం సాయిలు, తండ్రి. మల్లయ్య, అస్తపురం తిరుపతి, తండ్రి, కొండయ్య, అస్తపురం మల్లయ్య, తండ్రి. కొమురయ్య నా భూమి మొఖాపైకి వచ్చి నా భూమిని వారి భూమి అని అనగా నేను కొప్పడితే తిరిగి వెళ్ళిపోయి ఓఎస్ నెం. 307 ఆఫ్ 2012 ద్వారా కోర్ట్ లో నా మీద సూట్ వేయగా తేది:08-07-2019 రోజున జడ్జిమెంట్ నా ఫేవర్ లో వచ్చింది. మళ్లీ అప్పీల్ నెం. 11 ఆఫ్ 2024 ద్వారా అప్పీల్ వేసుకున్నారు. అయితే అప్పుడు నా పేరిట %+ూా% వున్న భూ విస్తీర్ణం నుండి 2014లో తేది: 24-07-2014 రోజున సెల్ డీడ్ నెం.6281/2014 ద్వారా బండి రఘురాంకి విస్తీర్ణం 2783 చదరపు గజాలు అనగా 0.23 గుంటలు అమ్ముకోగా మిగితా 0.37 గుంటల భూమి అప్పటి నుండి ఇప్పటి వరకు నా అదీనంలోనే ఉంది. ఇట్టి నా మిగులు భూమిని కాజేయలనే దుర్బుద్ధితో నందెల్లి మైపాల్ తండ్రి జనార్ధన్, బండిపెల్లి సురేందర్, తండ్రి పర్శరాం, బండారి మారుతి, తండ్రి మల్లయ్య వీరు ముగ్గురు కలిసి పథకం ప్రకారం కుట్ర పన్ని భూమి లేని వారికి భూమి వున్నట్టు సృష్టించి, అస్తపురం సాయిలు, తండ్రి మల్లయ్య పేరిట 0.19 గుంటలు, అస్తపురం తిరుపతి, తండ్రి కొండయ్య పేరిట 0.19 గుంటలు, అస్తపురం మల్లయ్య, తండ్రి కొమురయ్య పేరిట 0.21 గుంటలుగా వున్నట్టు చూయించి ఇలా మొత్తం విస్తీర్ణం 1.19 ఎకరాల భూమిని దొంగ సర్వే నెంబర్లు వేసి (సర్వే నెం.లు 231, 232 మరియు 233) డాక్యుమెంట్ నెం.12965/2013 ద్వారా విక్రయ దస్తావేజు చేసుకొని దాదాపు పది సంత్సరాల తర్వాత నాడు అధికార బీఆర్ఎస్ పార్టీలో స్థానిక మంత్రికి అత్యంత సన్నిహితుడిగా కొనసాగుతున్న బలంతో నా సర్వే నెం.227లోకి 2023 సంఎలో అక్రమంగా ప్రవేశించి బ్లెడ్ ట్రాక్టర్ తో భూమిని చదును చేస్తున్నారని నాకు సమాచారం అందగా, తక్షణమే నేను, నాపనివారు రాజేందర్, మహబూబ్ ని మోఖా పైకి వెళ్లి పని ఆపమని చెప్పగా వారు వారు అక్కడికి వెళ్ళి పని ఆపమని చెప్పగా, నాపని వారిని నోటికి వచ్చినట్టు బూతులు తిడుతూ, మీ సార్ కి ఇక్కడ భూమి లేదు. ఇది మా భూమి మరొకసారి మీరు గానీ మీ సార్ గానీ భూమి దగ్గరికి వస్తే చంపి ఇక్కడే పాతి పెడతామని బెదిరించినారు. నేను మార్చి 2024 లో కరీంనగర్ వచ్చిన తర్వాత సంబంధిత తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తెలుసుకోగా 231,232 మరియు 233 సర్వే నంబర్లు రేకుర్తి రెవెన్యు రికార్డులో లేవని 230 సర్వే నెంబర్ వరకే వున్నాయని తెలిసింది. ఆ తర్వాత నేను భూమి దగ్గరికి ఎప్పుడు వెళ్ళినా నన్ను నా పని వారిని వేధిస్తూ మా భూమి ఇది, మీకు భూమి లేదంటూ మా భూమిని కబ్జా చేయాలనే దుర్బుద్ధితో నన్ను ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదుదారుడు షేక్ అబుబకర్ ఖలీద్ పోలీసులను ఆశ్రయించాడు. నందెల్లీ మహిపాల్ బండి పల్లి సురేందర్ బండారి మారుతీలు ముగ్గురు కలిసి పథకం ప్రకారం కుట్ర పన్ని భూమి లేని వారికి భూమి వున్నట్టు పైన పేర్కొన్న అస్తపురం కుటుంబీకుల పేర్ల పై దొంగ సర్వే నెంబర్లు వేసి దొంగ దస్తావేజులు తయారుచేసిన అంశంలో కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి కేసు నమోదు చేశారు.



## ప్రజావాణిలో 272 దరఖాస్తులు

**దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి**

హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 272 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 51, రెవెన్యూ శాఖకు సంబంధించి 74, ఇందిరమ్మ ఇండ్ల కోసం 28, విద్యుత్ శాఖకు 24, ప్రవాసి ప్రజావాణికి 02 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 93 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులపై దాడి

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్**




హైదరాబాద్ (జనంసాక్షి) : ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులపై కార్పొరేట్ దాడిని సహించేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన "మహాధర్నా" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "ఇది మాకైతే 'ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా' లాంటిదని, ఇది గిరిజనులపై, వారి జీవనావకాశాలపై, సహజ వనరులపై కేంద్ర ప్రభుత్వం నడిపిస్తున్న కబ్జా యుద్ధం. ఇది భద్రత పేరిట నడిపే సంఘటిత నిరంకుశత. ఇది రాజ్యాంగానికి, మానవతకు విరుద్ధమని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నలకు తుపాకులు సమాధానమా? అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని, ఈ ప్రభుత్వం ప్రశ్నించిన గొంతులను అణచివేస్తోందని తెలిపారు. మావోయిస్టులు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోరుకుంటున్నారని, ఇవే విషయాలను మన రాజ్యాంగం కూడా వాగ్దానిస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, న్యాయం, ఆరోగ్యం వంటి ప్రాథమిక హక్కుల్లో గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీ పేదలు తీవ్ర అసమానతలకు గురవుతున్నారని తెలిపారు. బ్యాంకుల రుణాలే అందని పరిస్థితుల్లో, చిన్న వ్యాపారమే మొదలుపెట్టలేని స్థితిలో, ప్రజలు ప్రశ్నించక తప్పదని అన్నారు. అసమానతలు ఉన్నంతవరకు ప్రశ్నలు ఆగవన్నారు. సమస్యల పరిష్కారం కోసం చర్చలు, విధాన మార్పులు, రాజ్యాంగ నిబద్ధతలతో ముందుకు సాగాలన్నారు. ప్రజల విశ్వాసం సంపాదించాలని, భయం రేపితే కాదని తెలిపారు. ఇది పాకిస్తాన్ కాదుగాక, తాలిబాన్ పాలన కాదుగాక.. ఇది ప్రజల చేత ప్రజల కొరకు ఏర్పడిన ప్రజాస్వామ్యమని, ఇక్కడ తుపాకులకు కాదు, చర్చలకు స్థానం ఉండాలని తెలిపారు. అడవులు, జీవన వనరులు కార్పొరేట్ సంస్థల ఖాతాలోకి వెళ్లకూడదన్నారు. ఆదివాసుల ఆత్మగౌరవాన్ని రక్షించాల్సిన బాధ్యత పాలకులదేనన్నారు. 'కేసీఆర్ వరంగల్ సభలో స్పష్టంగా పేర్కొన్నారని, కాల్పులు బేషరతుగా ఆపాలని, కేంద్రం చర్చల బాట పట్టాలని, అదే బీఆర్ఎస్ అధికారిక వైఖరి అని, తాము ఎల్లప్పుడూ శాంతియుత పరిష్కార మార్గాన్ని కోరుకుంటామని తెలిపారు. కానీ తుపాకులతో ప్రజలను అణచాలనే కుట్రలు కొనసాగితే, విపక్షంగా తామె మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. తాము రాజ్యాంగ పునాదుల కోసం, ఆదివాసుల భద్రత కోసం, బలమైన రాజకీయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల గొంతు అణచలేరని, ఒకవేళ పాలకులు తమ భద్రత పేరుతో ప్రజలను కాల్చితే, ప్రజల భద్రత ఎక్కడ ఉంటుంది? అని ప్రశ్నించారు. కార్పొరేట్ వ్యాపారాలకు రక్షణ కల్పించేందుకు ప్రాణాలను తీయడం అభివృద్ధి కాదని, అది రక్తంతో రాసిన విధ్వంసమని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని, ఈ ఆపరేషన్‌లో మరణించినవారిపై స్వతంత్ర న్యాయ విచారణ జరగాలని, గిరిజనుల హక్కులు, భూమి స్వామ్యాన్ని కేంద్రం గౌరవించాలని, 5వ షెడ్యూల్ ప్రకారం గ్రామసభల అనుమతి లేకుండా ఆదివాసుల భూముల్లో ఏ చర్యలూ చేపట్టకూడదని, మావోయిస్టు సమస్యపై కేంద్రం చర్చల బాట పట్టాలని, శాంతియుత పరిష్కారానికి మార్గం వేసుకోవాలని డిమాండ్ చేశారు.

## డల్లాస్ రజతోత్సవ విజయంపై
# మహేష్ బిగాలకు కేసీఆర్ అభినందన



హైదరాబాద్ (జనంసాక్షి) : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల మంగళవారం బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల అమెరికాలోని డల్లాస్‌లో అద్భుతంగా నిర్వహించిన బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభ విజయవంతంగా పూర్తయిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారై శ్రేణుల ఐక్యతతో, సమన్వయంతో జరిగిన ఈ ఘన కార్యక్రమ వివరాలను మహేష్ బిగాల గారు కేసీఆర్ గారికి నివేదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ విజయవంతతపై ఆనందం వ్యక్తం చేస్తూ, మహేష్ బిగాలను ప్రత్యేకంగా అభినందించారు. "సుదూర అమెరికాలో దేశభక్తితో, పార్టీ పట్ల అపారమైన అంకితభావంతో ఇంత భారీ సభను విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయం. ఇది మీ త్యాగానికి, సమర్పణకు నిదర్శనం. విదేశాల్లో ఉన్న మన ఎన్నారైలు ఇప్పుడు బీఆర్ఎస్ ఆశయాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు." అని కేసీఆర్ అభినందించారు

మహేష్ బిగాల మాట్లాడుతూ "డల్లాస్ సభను చూసిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారై బీఆర్ఎస్ శ్రేణుల్లో విపరీతమైన ఉత్సాహం నెలకొంది. ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, లండన్ వంటి దేశాలు రజతోత్సవ సభలు నిర్వహించేందుకు తమ ఆసక్తిని తెలియజేశాయి," అని వెల్లడించారు.

డాక్టర్ పెప్పర్ అరేనా, డల్లాస్ వేదికగా జూన్ 16న జరిగిన ఈ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై, అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన వేలాది మంది తెలుగు ప్రజల్ని ఉద్దేశించి ఆవేశభరితంగా ప్రసంగించారు. మహేష్ బిగాల కేటీఆర్ ప్రసంగాన్ని గుర్తు చేసుకుంటూ అన్నారు. "కేటీఆర్ ప్రసంగం రాజకీయ ఉపన్యాస శైలికి భిన్నంగా సాగి అందరి మనసులను గెలుచుకుంది. తెలంగాణ నైపుణ్యం, భవిష్యత్తు సవాళ్లపై లోతుగా విశ్లేషించిన ఆయన మాటలు దేశదేశాల్లోని తెలంగాణవాసుల హృదయాలను తాకాయి. ఈ సభ ఒక్క సంబురమే కాదు ు అది బీఆర్ఎస్ గ్లోబల్ ఉద్యమానికి సత్సంకల్పం ఇచ్చింది' అని తెలిపారు.

# బహ్రైన్‌లో తొమ్మిది మంది అరెస్టు

**సహాయం కోసం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించిన కుటుంబం సభ్యులు**



హైదరాబాద్ (జనంసాక్షి) : బహ్రెయిన్‌లోని ఆల్ మోయ్యాద్ కంపెనీలో డ్రైవర్లు గా పని చేస్తున్న తొమ్మిది మంది తెలంగాణ వాసులను ఇందనం దుర్వినియోగం కేసులో ఇటీవల అరెస్టు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్లకు చెందిన డ్రైవర్ బొమ్మిడి సుదర్శన్ తో పాటు మరో ఎనిమిది మంది ఈకేసులో ఈనెల 4న అరెస్ట్ అయ్యారని, వారికి న్యాయ సహాయం అందించాలని ఆయన కుమారుడు నితిన్ మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లోని ప్రవాసీ ప్రజావాణి లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. ఎన్నారై అడ్వయిజరీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిల్ల రవి గౌడ్, నంగి దేవేందర్ రెడ్డి తోపాటు బొజ్జ అమరేందర్ రెడ్డి లను కలిసిన నితిన్ తన తండ్రిని, మరో ఎనిమిది మందిని బహరేన్ జైలు నుంచి విడిపించాలని కోరారు.

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

న్యూఢిల్లీ(జనంసాక్షి) : అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ - లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్- అమృత్‌సర్, బెంగళూర్- లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి.

# భార్యాకూతుళ్లకు నిత్య వేధింపులు

**తట్టుకోలేక రోకలిబండతో తండ్రిపై కూతురు దాడి**

**తండ్రి హతమవ్వడంతో పోలీసుల కేసు నమోదు**

నిజామాబాద్, జూన్ 17 (జనంసాక్షి) : తల్లి, అక్కను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని ఓ యువతి.. కన్న తండ్రిని హత్య చేసింది. నిత్యం నరకం చూపడాన్ని సహించలేక ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవిపేట్ మండలం ధర్మారంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నర్సయ్య (54)కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె పెళ్లి అయి విడాకులు తీసుకుని పుట్టింట్లోనే ఉంటోంది. ఈ క్రమంలో నర్సయ్య.. తన భార్య, పెద్ద కుమార్తెతో తరచూ గొడవ పెట్టుకోవడమే కాకుండా శారీరకంగా హింసించేవాడు. మంగళవారం కూడా నర్సయ్య గొడవ పడటంతో తల్లికుమార్తెలిద్దరూ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఇంటికి వచ్చిన చిన్న కుమార్తెతో నర్సయ్య అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విసిగిపోయిన ఆమె రోకలి బండతో తండ్రి తలపై మోది హత్య చేసింది. సమీప బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆమెను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అనిశ్చితి

**ఇప్పటికీ తేరుకోలేక పోతున్న భారత విద్యార్థులు**



వాషింగ్టన్, జూన్17 (జనంసాక్షి) : హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడ వెల్లడవుతోంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం సంక్షోభంలోకి నెడుతోంది. దీనికితోడు ఏరివేత కార్యక్రమాలు, ఆంక్షలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఆందోళనలు వస్తున్నా ట్రంప్ లెక్క చేయడం లేదు. లాస్ఏంజిల్స్ ఆందోళనలను సైన్యంతో అణిచివేయించారు. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతుల చేపట్టాక ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడి ప్రగాఢంగా చెప్పారు. పౌరహక్కుల చట్టమే లేకపోతే ప్రజాస్వామ్యం గురించి, సమన్యాయపాలన గురించి, పౌరసమానత్వం గురించి ప్రపంచానికి నీతులు చెప్పే నైతిక అర్హతే అమెరికాకు ఉండేది కాదు. అవకాశాల సీమగా ఇప్పటికీ అమెరికాను పరిగణిస్తూ ప్రతి ఏటా దాదాపు లక్షల మందికి పైగా ప్రజలు అక్కడికి వెళుతున్నారు. 2021-24 మధ్య సగటున ఏడాదికి 24లక్షల మంది అక్కడికి చేరుకున్నారు. 1965 నుంచి చూస్తే క్రమేపీ లాటిన్ అమెరికా, ఆసియా నుంచి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. మొత్తం వలసదారుల్లో 50 శాతం వారే ఉన్నారు. ఇంతగా వెళుతున్న వారందరికీ అక్కడ సమభావనతో సమాజంలో స్వాగతం లభిస్తోందనీ ఇప్పటికీ చెప్పలేం. ఎన్నోరూపాల్లో శ్వేతజాతి ఆధిక్యతా ధోరణులు ఎదురవుతున్నాయి. వలసల చరిత్రలోని విషాదాలనూ రాజకీయాలనూ జాతి ఆధిక్యతా ధోరణులనూ తెలుసుకుంటేనే ఈనాటి ట్రంప్ విధానాల నేపథ్యమూ అర్థం అవుతుంది. అమెరికా ఆధిక్యతకూ శ్వేతవర్గానికీ పెద్దపీట వేయాలనే తర్కానికీ ట్రంప్‌తో మళ్లీ ఊపు వచ్చినా దాని మూలాలు ఇప్పటివి కావు! ఆధిపత్య భావజాలాలపై ఆధారపడిన జాతీయవాదాలు ఎక్కడైనా నిలువరించాల్సిందే.


# కులగణనపై గళమెత్తిన రాహుల్

**బిసి మంత్రిత్వ శాఖ కోరినా ఇవ్వని మోడీ: విహెచ్**



హైదరాబాద్, జూన్ 17 (జనంసాక్షి) : కుల గణనపై ఎవరు మాట్లాడనప్పుడే రాహుల్ గాంధీ మాట్లాడారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు పేర్కొన్నారు. ఎవరు ఎంతో, వారికి అంత అని చెప్పారు.. ఇప్పటి వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మూడుసార్లు కలిసి బీసీలకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఇవ్వమని కోరినా ఇవ్వలేదు.. జన గణనతో మాకు వచ్చే లాభం లేదు అని తేల్చి చెప్పారు. కుల గణన చేస్తే మాకు మంచిది.. రాహుల్ గాంధీ అగ్రకులంలో పుట్టినా బీసీలకు న్యాయం చేయాలని మాట్లాడారు.. మోడీ బీసీ అయినా, కుల గణన చేయడానికి ఆలోచిస్తున్నాడు అని ఎద్దేవా చేశారు. జన గణనతోనే కుల గణన చేయాలి అని వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. ఇక, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖతో పాటు కుల గణన చేయాలని వీహెచ్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎంపీలు నోరు విప్పాలి.. లేదంటే, ఎంపీల ఇంటి ముందు ధర్నా చేస్తాను అని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే బీసీలకు న్యాయం చేసింది.. అలాగే, కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టి బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటాను అందజేయాలని అన్నారు.

# ఇష్టం లేని పెళ్లిళ్ల కారణంగానే హత్యలు!



మేఘాలయ 'హనీమూన్ మర్డర్' కేసు ఇటీవల సంచలనం సృష్టించింది. ఇండోర్‌కు చెందిన సోనమ్, రఘువంశీల వివాహం జరగ్గా.. ఆ పెండ్లి ఇష్టం లేకపోవడంతో ప్రియుడితో కలిసి సోనమ్ భర్తను హత్య చేసేందుకు సుపారీ ఇచ్చినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మీరట్‌లో సౌరభ్ రాజ్‌పుత్ అనే వ్యక్తిని అతని భార్య ముస్కాన్ రాస్తోగి, ఆమె ప్రియుడు సహిల్ శుక్లా హత్య చేసి, శవాన్ని సిమెంట్ డ్రమ్‌లో దాచారు. కర్ణాటకలో ఒక మాజీ డీజీపీని ఆమె భార్య కత్తితో పొడిచి హత్య చేసింది. యూపీ, ఢిల్లీ, బిహార్ ఇలా చాలా రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఘటనలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి. భార్యలను హత్య చేస్తున్న ఘటనలు దేశంలో నిత్యకృత్యంగానే మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో జీవితభాగస్వాముల మధ్య హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. అయితే ఇందులో 95 శాతానికి పైగా కేసుల్లో ఎవరికీ క్రిమినల్ రికార్డులు లేవు. 'పెళ్లి–విడాకులు' అనే రెండు అంశాలపై సామాజికంగా వస్తున్న ఒత్తిళ్లు సామాన్య పౌరులను సైతం నేరస్తులుగా మారుస్తున్నాయి. చిన్న సొల్యూషన్ తో పరిష్కారమయ్యే సమస్యలు కూడా హత్యల వరకు దారితీస్తున్నాయి.

**ఆందోళనకరంగా జీవితభాగస్వాముల హత్యలు**

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం.. 2022లో భారతదేశంలో మొత్తం 28,522 హత్య కేసులు నమోదయ్యాయి, ఇందులో దాదాపు పది శాతానికి పైగా అంటే 2,821 కేసులు జీవిత భాగస్వామి లేదా భాగస్వామి ప్రోత్సాహంతోనే జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి. 2022లో భార్యలు భర్తలను హత్య చేసిన, చేయించిన కేసులు 220కి పైగా నమోదయ్యాయి. అంటే ప్రతి 32 గంటలకు ఒక భర్త హత్యకు గురయ్యాడు. అదే సమయంలో భర్తలు భార్యలను హత్య చేసిన, చేయించిన కేసులు 270కి పైగా నమోదయ్యాయి. ఇందులో అదనపు కట్నం, వివాహేతర సంబంధాలు, ఇలా చాలా అంశాలు ఉన్నాయి. 2023, 2024 సంవత్సరాలకు సంబంధించిన డేటాను ఇప్పటికీ ఎన్సీఆర్బీ విడుదల చేయలేదు. అయితే 2023, 2024లో కూడా జీవితభాగస్వాముల హత్యలకు సంబంధించి కేసులు వేల సంఖ్యలోనే నమోదై ఉంటాయని ఒక అంచనా.

**ఇష్టం లేకున్నా వివాహబంధంలోకి..**

భారతదేశంలో 85 నుంచి 90 శాతం అరెంజ్డ్ మ్యారేజెస్ జరుగుతున్నాయి. అందులో అబ్బాయి, అమ్మాయిల సమ్మతి తీసుకోకుండానే ఒత్తిడితో చేసిన వివాహాలే అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. భారత సమాజంలో వివాహ బంధం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య కంటే.. కుటుంబాల మధ్య ఒప్పందంగా భావిస్తారు. కులం, మతం, ఆర్థిక స్థితి, సామాజిక స్థాయిని బట్టి జీవిత భాగస్వాములను ఎంపిక చేస్తారు. అయితే ఎక్కువ శాతం పెళ్లిళ్లలో జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ సంబంధిత వ్యక్తికి ఇవ్వరు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా కుటుంబంపై ఆధారపడి ఉండడంతో వారికి నిర్ణయం తీసుకునే ఫ్రీడమ్ తక్కువగా ఉంటున్నది. చాలా మంది తమ అభిప్రాయాన్ని చెప్ప లేక.. కుటుంబ సభ్యుల ఒత్తిడికి లొంగి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. ఆ తర్వాత అందులో ఇమడలేక నిరాశ, ఒత్తిడి, ఒంటరితనానికి గురవుతున్నారు. తమ జీవితంపై నియంత్రణ కోల్పోయి ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. ముఖ్యంగా మహిళలు గృహ హింసకు గురవుతున్న సందర్భాలు అనేకం. విడాకులు తీసుకోవడం తీవ్ర కష్టతరం కావడం, సమాజం ఏముంటుందోననే భావించి.. ఆ వివాహ బంధం నుంచి బయటపడలేక ఆందోళనకు గురవుతున్నారు. ఆ వివాహ బంధం నుంచి ఎలాగైనా బయటపడాలనే ఆతృతతో కొన్ని సార్లు కఠిన నిర్ణయాలు తీసుకొని నేరస్తులుగా మిగిలిపోతున్నారు. భారతదేశంలో విడాకుల ప్రక్రియలో అనేక సంక్లిష్టతలు ఉన్నాయి. పెండ్లి లాగే విడాకులు కూడా ఒక సుదీర్ఘమైన, సంక్లిష్టమైన, ఖర్చుతో కూడుకున్న ప్రక్రియగా మారింది. ఇది విడిపోవాలనుకునే వారికి తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నది. అంతేకాకుండా విడాకులు తీసుకున్న మహిళలను సమాజం ఇప్పటికీ చిన్నచూపు చూస్తున్నది. విడాకుల తర్వాత మహిళలు ఒంటరితం, ఆర్థిక అస్థిరతను ఎదుర్కొంటున్నారు. మహిళలు విడాకులు ఇచ్చిన పురుషులను సైతం చాలా మంది చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా భరణం చెల్లించాల్సి వస్తుందనే కారణంతో భార్యలను పురుషులు హత్యలు చేస్తున్నారని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. 2022 డేటా ప్రకారం భారతదేశంలో విడాకుల రేటు ప్రతి వెయ్యి మందికి 0.01 (వెయ్యి మందికి ఒకరు) మాత్రమే. 2020లో ఇది 0.022 ఉండగా, 2021లో 0.077 మాత్రమే ఉన్నది. అయితే, ఇటీవలి సంవత్సరాల్లో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో విడాకుల రేటు మెల్లమెల్లగా పెరుగుతున్నది. అయితే ఇతర దేశాలతో పోల్చుకుంటే ఈ శాతం చాలా తక్కువ. అయితే ఒక నివేదిక ప్రకారం 2023 వరకు దేశంలో సుమారు ఏడు లక్షలకు పైగా విడాకుల కేసులు వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్నాయి. విడాకుల ప్రక్రియ సుదీర్ఘమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో.. ఈ జాప్యం వివాదాలను తీవ్రతరం చేసి హత్యల వరకు తీసుకెళ్తున్నదనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతున్నది.

**ఇలా చేస్తేనే మంచిది..**

దేశంలో జీవిత భాగస్వాముల హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. వీటి నివారణకు కేంద్రంతోపాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. సమాజంలో మార్పు వస్తేనే ఈ హత్యల నివారణ సాధ్యమవుతుంది. ఒత్తిడితో కూడిన వివాహాలు భారతదేశంలో చట్టవిరుద్ధం. అయినా ఇది దేశంలో అమలు కావడం లేదు. ఇద్దరి సమ్మతి ఉంటేనే పెళ్లి చేయాలి. అబ్బాయి, అమ్మాయిల నిర్ణయాలను వారికుటుంబ సభ్యులు గౌరవించాలి. తమ అభిప్రాయాలను చెప్పుకునే స్వేచ్ఛ వారికి ఇవ్వాలి. వైవాహిక సంఘర్షణలు, ఒత్తిడి, లేదా హింసాత్మక ధోరణులను నివారించడానికి జంటలకు మానసిక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. వివాహ బంధం నుంచి బయటకు వెళ్లిపోయినా.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా పథకాలను అమలు చేయాలి. పెళ్లి చేయడానికి అయ్యే ఖర్చును భారీగా తగ్గించాలి. రిజిస్టర్డ్ మ్యారేజెస్ ను ప్రోత్సహించాలి. అంతేకాకుండా వివాహ బంధంలో ఇమడలేమని భావిస్తే.. ఆ బంధం నుంచి బయటపడేలా విడాకుల ప్రక్రియను సైతం సులభతరం చేయాలి. ముఖ్యంగా మహిళల కోసం, లీగల్ ఎయిడ్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలి. ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కూడిన న్యాయ సహాయం అందించాలి. విడాకులను ఒక వైఫల్యంగా చూడడం కంటే.. ఒక వ్యక్తి స్వాతంత్ర్యం, ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన ఎంపికగా సమాజంలో ప్రచారం చేయాలి.

*దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరియు ఉన్నత భావాలు కలిగిన టువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలో నలంద, తక్షశిల గుర్తుకొ చ్చేవి, ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి.ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయి.దానికి ప్రధాన కారణము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే.సరస్వతీ మాత కొలువై ఉండేటువంటి యూనివర్సిటీలలో చదువుకోవడానికి సరైన వసతు లు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు.దానికి ప్రధాన కారణం నిధుల కొరత. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయా ల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు వారి యొక్క భావాజాలలకు, సంఘర్షణలకు, రాజకీయా లకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసిన ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి.*



# నిధుల లేమితో తల్లడిల్లుతున్న యూనివర్సిటీలు!

నిత్యం అనేక అల్లర్లతో అట్టుడుకుపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. రాష్ట్రంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పూర్వ వైభవాన్ని,ప్రతిష్టను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించినటువంటి నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ( ఎన్ఐఆర్ఎఫ్ ) 2024 ర్యాంకింగ్‌లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు.మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11,ఆంధ్ర ప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికిని ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది.గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా ప్రస్తుతం 43 కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024 లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ రెండవ స్థానంలో ఉండగా,యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది.

ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొరా నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది.ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ,వర్సిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీ మినహా,రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల కలిపి 2024 2025 బడ్జెట్లో కనీసం రూ.1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని,అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేదనేటువంటి విమర్శలు ఉన్నాయి.విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు,హాస్టల్ భవనాలు సరిపోను లేకపోవడం, ఉన్న వాటికి పదేపదే రిపేర్లు రావడం,వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు.నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు,కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. గతంలో బడ్జెట్ ను గనుక చూస్తే 2017-2018 లో రూ. 420 కోట్లు,2018-2019 లో రూ. 210 కోట్లు,2019-2020 లో రూ. 480.52 కోట్లు కేటాయించగా,2020 - 2021 బడ్జెట్ ను పరిశీలిస్తే రూ. 536.36 కోట్లు కేటాయించగా నిర్వాహణకు ఇచ్చింది మాత్రం రూ. 533.36 కోట్లు. 2023 -2024 లో రూ. 835.94 కోట్లు ప్రతిపాదించి,రూ. 784.64 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ. 500 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో ఉస్మానియా, మహిళా విశ్వవిద్యాలయాలకు రూ. 100 కోట్ల చొప్పున కేటాయించగా మిగిలిన రూ.300 కోట్ల ప్రతిపాదించారు.నిర్వహణ పద్దు కింద రూ.956.34 కోట్లను ప్రతిపాదించారు. ఇందులో ఉస్మానియాకు రూ. 492 కోట్లు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ. 134.94 ,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి రూ.17.95 కోట్లు,తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ. 42.09 కోట్లు,తెలుగు విశ్వవిద్యాలయానికి రూ. 43.37 కోట్లు,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి రూ. 30.77 కోట్లు,శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ. 14.31 కోట్లు,పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ. 11.74 కోట్లు, జేఎన్టీయూకు రూ. 52.69 కోట్లు, జేఎన్ఏ ఫైన్ ఆర్ట్స్ కు రూ. 28.75 కోట్లు కేటాయించారు.ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ.300 కోట్ల నుంచి రూ.600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ట మసకబారుతుంది. ఈ విధంగా అరకోరా నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో మన విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ళ చరిత్ర కలిగి ఉన్నటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది.నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోతనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి.రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు.ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి.దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండి పడింది. ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి.కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం.కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి.రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి.వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి.అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు,నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి.అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది.ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు, అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు,ప్రైవేటు విశ్వవిద్యాలయాల పైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

## ఓటు విలువెంత




నేత గారి రాకకై నడిరోడ్డున
ఎదురు చూసి ఆసుపత్రి బండిలో
అలిసి ఆగిన ప్రాణమంత
జరగమంటూ జాగా కోసం
జగడమాడి జరుపుకున్న
రణంలాంటి రైలు పెట్టెలో
జన జాగారాల యాత్రంత
భరత భూమి స్తన్యమంటి వెలకొనని ఖనిజాలను
కారుచౌకగ కట్టబెడితే
అడగలేక ఆర్పేసిన నా కడుపులో నిప్పు
కణికంత
బాధితుడిగా బరితెగించి
న్యాయ దేవత చెంతజేరితే
బంకలాగా ఏళ్ళు సాగిన దొరకలేని
న్యాయమంత
ఓటు రోజు సెలవనుకుని
సొల్లు కబుర్లు చెప్పుకుంటూ
సల్లగా నిద్రించిన నా ఒక్కరోజు సుఖమంత

ఎదురొడ్డి ఎలాగోలా ఎన్నుకున్న
ప్రభుత్వాన్నిజి
పదోరోజు పడదోసే
ప్రజాస్వామ్య హంతకుల
నల్లధనపు మూటల్లో చెద పట్టిన నోటంత
కక్కేసిన వాంతిలా అదే
పాత పరిపాలన
మార్చి మార్చి మళ్ళీ తినే కుక్కలాంటి నా
బ్రతుకంత.

నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత. 8639442397.

## వికృత సేవ!



స్వార్థమే –మీ
అంతరార్థమైతే
ప్రజాసేవలోకి
మీరు రావద్దు!

మీలాంటివారివల్లే
సామాన్యులు
నష్టపోయారు!
పోతూనే ఉన్నారు!

ధనం కోసమూ
కీర్తి కోసమూ
ప్రజాసేవను
వాడుకుంటే
మీకుమిగిలేవి
గుండె జబ్బులే!

కులాలు మతాలు
గొప్పనుకోవద్దు!
వాటిసృష్టి అంతా
స్వార్థ నిర్మాణమే!

మీ మేధస్సును
నిస్వార్థంగా
సమాజానికి
అర్పించండి!

పంచభూతాలు
ఇవ్వటమే కాని
తిరిగి ఆశించవు!
అందుకే అవి
చిర స్థాయి!


ఏ చెట్టుకు
మరో చెట్టుతో
వివక్షలు లేవు!
ఇచ్చే ఫలాలు
ఇస్తూనేవుంటాయి!

ప్రజా సేవ
అలా ఉండాలి!
ఆనాడే ఆ సేవకు
శాశ్వత స్థానం!

ప్రకృతిని చూస్తే
మీకే తెలుస్తుంది!
మీరెంత స్వార్థ
వికృతసేవకులో!

ప్రకృతి సేవ
ప్రమోదం
వికృతసేవ
ప్రమాదం!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్




## కోతల రాయుడు

అక్కరకురాని మాటలు
బుక్కెడు కూడు దొరకని
అభూతపు పలుకుల్
లెక్కకు మించిన బూతులు
కొక్కెర బోలిన గుణములు
కోతల రాయా!

రేడియమ్
9291527757

# ట్రంప్‌కు పిచ్చి ముదిరింది!

## 36 దేశాలపై ట్రావెల్ బ్యాన్ !?




పన్నెండు దేశాల పర్యాటకులను అమెరికాకు రాకుండా నిషేధం విధించిన ట్రంప్ ప్రభుత్వం.. దీన్ని మరిన్ని దేశాలకు విస్తరించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు యూఎస్ విదేశాంగ శాఖ అంతర్గత నివేదికను ఊటంకిస్తూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశ భద్రత దృష్ట్యా పర్యాటకులపై నిషేధాన్ని మరిన్ని దేశాలకు విస్తరించాలని ట్రంప్ భావిస్తున్నారు. విదేశాంగ శాఖ రూపొందించిన నివేదిక లో అమెరికా ప్రభుత్వ ఆందోళన గురించి చర్చించారు. కొన్ని దేశాల్లో పౌరుల గుర్తింపునకు సంబంధించిన లోపాలు ఉన్నాయ ని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 36 దేశాలపై పాక్షిక, లేదా పూర్తిస్థాయి ట్రావెల్ బ్యాన్ విధించాలని విదేశాంగ శాఖ సూచించింది. పాస్పోర్టు భద్రతలో లోపాలు, వీసా గడువుకు మించి అమెరికాలో ఉంటున్న జనాలు, డిపోర్టేషన్‌కు కొన్ని దేశాలు సహకరించకపోవడం, ఉగ్రవాద కార్యకలాపాలు, యూదు వ్యతిరేక కార్యక్రమాల్లో విదేశీయులు పాలుపంచుకోవడం తదితర సమస్యలను విదేశాంగ శాఖ పేర్కొంది. ఒక్కో దేశంలో ఒక్కో సమస్య ఉన్నదని తెలిపింది. ఈ నేపథ్యంలో అమెరికా చేసిన సూచనలను 60 రోజుల్లో అమలు పరచని పక్షంలో ఆయా దేశాలపై నిషేధం అమలు చేయాలని నిర్ణయించింది. అంగోలా, ఆంటిగ్వా అండ్ బార్బుడా, బెనిన్, భూటాన్, బుర్కినా ఫాసో, కాబో వర్డే, కంబోడియా, కామెరూన్, కోట్ డి'వోయర్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, జిబూటీ, డొమినికా, ఈథియో పియా, ఈజిప్ట్, గ్యాబోన్, ద గాంబి యా, ఘానా, కిర్గిజిస్తాన్, లైబీరియా, మాలావి, మౌరిటా నియా, నైజర్, నైజీరియా, సెంట్ కిట్స్ అండ్ నేవిస్, సెంట్ లూసియా, సావ్ టోమే అండ్ ప్రిన్సిపే, సెనెగల్, దక్షిణ సూడాన్, సిరియా, టాంజానియా, టోంగా, టువాలు, ఉగాండా, వనాటు, జాంబియా, జింబాబ్వే దేశాలకు ట్రావెల్ బ్యాన్ వర్తింప చేసే అవకాశం ఉందని వెస్టర్న్ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో డోనాల్డ్ ట్రంప్ పదేపదే చేసే అనాలోచిత ప్రకనలు... "చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు" చేసిన నిర్ణయాలను వెను వెంటనే తిరిగి మార్చుకోవడం, అమెరికా లాంటి అగ్ర రాజ్యానికి అధిపతి హోదాకు తగదు. ఈ నేపథ్యంలో ట్రంప్ ను అర్థం చేసుకొనే కోణంలో అతని మానసిక స్థితిని పరిశీలన చేద్దాం.

డొనాల్డ్ జె. ట్రంప్, 1946 జూన్ 14న జన్మించిన వ్యక్తి, తన జీవితంలో ఆశయం, వివాదాలు, విభజన రాజకీయాలతో గుర్తింపు పొందాడు. రియల్ ఎస్టేట్ వారసుడిగా ప్రారంభమై, అమెరికా 45వ మరియు 47వ అధ్యక్షుడిగా మారిన అతని ప్రయాణం, మనస్తత్వ శాస్త్రం, నాయకత్వ శైలి, నిర్ణయాల అధ్యయనానికి ఒక ఆసక్తికర అంశం. ఈ వ్యాసం, ట్రంప్ యొక్క వ్యక్తిత్వం, ప్రవర్తన, నిర్ణయాలు, ఆర్థిక, వ్యాపార, రాజకీయ రంగాలలో అతని ప్రభావాన్ని, అలాగే అతని దూకుడు స్వభావం, మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, ఇతరులను అవమానించే ధోరణిని మనస్తత్వ శాస్త్ర దృక్కోణంలో విశ్లేషిస్తుంది.

**ట్రంప్ వ్యక్తిత్వం - ప్రధాన లక్షణాలు:**

మనస్తత్వ శాస్త్ర విశ్లేషణలు ట్రంప్ వ్యక్తిత్వాన్ని ఆశయం/స్వార్థం (నార్సిసిస్టిక్), ఆధిపత్యం/నియంత్రణ, బహిర్ముఖం/ ఆవేశపరు డిగా వర్ణిస్తాయి. ఇవి బిగ్‌ఫైవ్ వ్యక్తిత్వ లక్షణాలలో అధిక బహిర్ముఖత, తక్కువ సహృదయత, తక్కువ బాధ్యతా భావంతో సరిపోలుతాయి. అతని నార్సిసిజం, గొప్పగా మాట్లాడటం, స్వీయ-ప్రచారం, ప్రశంసల కోసం ఆరాటంలో కనిపిస్తుంది. అతని బంగారు బ్రాండింగ్, గొప్పలు చెప్పే భాష, తనకు , తానే... "తన బుద్ధిశక్తి అసమానమని" చెప్పడం దీనికి ఉదాహరణలు. 2017లో "పర్సనాలిటీ అండ్ ఇండివిడ్యువల్ డిఫరెన్సెస్" జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం, అతని గంభీరమైన, సాధారణ భాషా శైలి 2016 రిపబ్లికన్ ప్రైమరీలో విజయానికి కారణమని చెప్పింది. కానీ, అతని విమర్శకులకు అతని పై అసహ్యత కల్పించింది. ట్రంప్ యొక్క తక్కువ సహృదయత, అతని దూకుడు సంభాషణ లలో, మహిళలు, మైనారిటీలు, రాజకీయ వ్యతిరేకులపై అవమానకర వ్యాఖ్యలలో కనిపిస్తుంది. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు, లైంగిక ఆరోపణలు, మహిళలను ఆటబొమ్మలుగా తక్కువ దృష్టితో చూడటం... అతనికి సానుభూతి లేని స్వభా వాన్ని, "నార్సిసిస్టిక్" లక్షణాలను సూచిస్తాయి. ఎక్స్ పోస్టులు, విన్స్ గ్రీన్‌వుడ్ వంటి నిపుణుల విశ్లేషణలు, అతనిలో దురుద్దేశపూరిత నార్సిసిజాన్ని సూచిస్తాయి, అయితే గోల్డ్‌వాటర్ నియమం కారణంగా ఔపచారిక నిర్ధారణ అసాధ్యం.

ట్రంప్ నిర్ణయాలు ఆవేశపూరితంగా, ప్రణాళిక లేకుండా ఉంటాయి, ఇది తక్కువ బాధ్యతా భావాన్ని చూపిస్తుంది. వ్యాపారంలో, ట్రంప్ కొన్ని ఘన విజయాలు సాధించినా, అనేక సార్లు వ్యాపారంలో దివాలా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అతని "అతి" నమ్మకంతో కూడిన రిస్క్-టేకింగ్ స్వభావాన్ని సూచిస్తాయి. రాజకీయంగా, ఇరాన్ న్యూక్లియర్ ఒప్పందం నుండి వైదొలగడం, సుంకాలు విధించడం వంటి నిర్ణయాలు ఏకపక్షంగా, విభజన సిద్ధాంతం గా ఉన్నాయి. ఈ నిర్ణయా లు అతని మద్దతుదారులను ఆకర్షించినా, దీర్ఘకాలిక అమెరికా ఆర్థిక ప్రయోజనా లకు ముప్పు కలిగించే పరిణా మాలను పట్టించుకోలేదు. ఆర్థి క నిపుణుల సలహాలు అతనికి నచ్చవు. చవరకు మంచి మిత్రుడు ఎలాన్ మస్క్ సలహా కూడా వినలేదు. తనకు తానే మేధావి ని అనే అతి నమ్మకంతో ఎదుటి వారిని గేలి చేస్తారు "ఎపిసోడిక్" జీవన శైలిని ప్రస్తుత క్షణంలో వనగలగడం పై దృష్టి పెట్టడాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ మనస్తత్వం కలిగిన వారు భవిష్యత్తులో జరగబోయే పరిణామాలను పట్టించుకోరు.

అతని దూకుడు స్వభావం, ఆధిపత్య ధోరణి, అతని భాష ఎదుటి వారిని బెదిరించటం, దబాయించే ప్రవర్తనలో కనిపిస్తుంది. ట్రంప్ "పొలిటికల్ సైకాలజీ" అధ్యయనంలో, 2016 ప్రచారం అతని మద్దతుదారులలో పక్షపాతాన్ని పెంచింది.

**ఆర్థిక, వ్యాపార, రాజకీయ ప్రభావం:**

ఆర్థికంగా, 2017 టాక్స్ కట్స్ అండ్ జాబ్స్ యాక్ట్ వంటి ట్రంప్ విధానాలు ధనవంతులకు ప్రయోజనం చేకూర్చాయి, అతని స్వార్థ ధోరణిని సూచిస్తాయి. చైనాతో వాణిజ్య యుద్ధాలు ఆర్థిక అస్థిరతను సృష్టించాయి. వ్యాపారంలో, అతని బ్రాండ్-కేంద్రీకృత విధానం విజయవంతమైనా, ట్రంప్ యూనివర్సిటీ వంటి వాటిలో మోసం ఆరోపణలు ఎదుర్కొంది. రాజకీయంగా, అతని ఆధిపత్య, చరిస్మాటిక్ నాయకత్వం సాంప్రదాయాలను మార్చింది, గిరిజన ధోరణులను, విభజనను పెంచింది. అతని "ఫేక్ న్యూస్" ఆరోపణలు, సంస్థలపై అపనమ్మకం, సత్యంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ట్రంప్ అపనమ్మక ధోరణి, సంస్థలు, మిత్ర దేశాలపై సందేహంగా ఉండటంలో కనిపిస్తుంది, హెల్సింకీ సమా వేశంలో పుతిన్‌కు మద్దతు ఇవ్వడం దీనికి ఉదాహరణ. అతని దూకుడు స్వభావం, వ్యతిరేకులను అవమానించడం, అతని స్వీయ-ఇమేజ్‌కు ఇతరులను బెదిరింపుగా చూడటాన్ని సూచిస్తుంది. ట్రంప్ వ్యక్తిత్వం, మానసిక శాస్త్రం దృష్ట్యా ..." ఆత్మారాధన" కలిగిన "అహంభావ" స్వభావం కలిగినవాడు అని చెప్పవచ్చు. ఇది ఒక మానసిక జాడ్యం. తనను తానే అధికంగా ప్రేమించు కోవడం, కేవలం అన్ని విషయాల్లో తనకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చుకోవడం, ఇతరుల భావాలను గౌరవించకపోవడం వంటి లక్షణాలను సూచిస్తుంది. ఈ లక్షణాలు దీర్ఘకాలం గా తీవ్రమైతే మానసిక రుగ్మత గా మారుతుంది. చివరిగా...డోనాల్డ్ ట్రంప్ లో "నార్సిసిస్టిక్" "నేనే గొప్పవాడిని", "నన్ను మించినవాడు లేడు" అనే భావన.తన శ్రేయస్సు, కీర్తి, శక్తి గురించి అపరిమిత కల్పనలు. ఎప్పటికప్పుడు పొగడ్తలు, అభినంద నలు కావాలని తహతహలాడటం. ఇతరుల భావోద్వేగాలు, అవసరాలను గౌరవించకపోవడం.ఇతరుల బాధలతో తనకు సంబంధం లేదని భావించడం. ఎప్పటికీ తానే ప్రాధాన్యంగా ఉండాలని కోరుకోవడం. ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకపోవడం.తన స్వప్రయోజనాల కోసం ఇతరులను వాడుకోవడం:

**అధికారాన్ని దుర్వినియోగం చేయడం.**

ఇతరుల అనుభవాలు, అవసరాల్ని పక్కన పెట్టడం.ఇతరుల విజయాల్ని చూడలేని "ఈర్ష్య" కలిగి ఉండటం.ఎప్పుడూ "నాకేం లేనిది వారికి ఎందుకు?" అనే ప్రశ్నించటం.లుక్స్, డ్రెస్, సోషల్ మీడియా వేదికల్లో తనను బలంగా ప్రదర్శించు కోవడం.అన్నీ విషయాల్లో తానే సరైనవాడిని అనుకుంటూ, ఇతరుల అభిప్రాయాలను నిరాకరిస్తూ, పొగడ్తల కోసం ఏదైనా చేస్తే అతనిలో ఈ "నార్సిసిస్టిక్" (ఆత్మారాధన) లక్షణాలు ఉన్నాయనుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో ఈ లక్షణాలు స్వల్పంగా ఉండటం సహజం. కానీ ఇది ఇతరులను బాధించే స్థాయికి వెళ్తే, సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. తీవ్రమైన ఈ "నార్సిసిస్టిక్" లక్షణాలు ఉంటే, సైకాలజిస్ట్ సహాయం అవసరం కావచ్చు.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# కాంగ్రెస్ ప్రజాపాలనలోనే గ్రామాల అభివృద్ధి

- ఆరుట్ల చెన్నారెడ్డి గూడ గ్రామాల్లో 1.40 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం
- రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగుపరిచడానికి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంచాల మండలంలో 435 మందికి ఇళ్ళ మంజూరు పత్రాల అందజేత



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల వారి సొంతింటి కలను సాకారం చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం నాడు మంచాల మండలంలోని ఆరుట్ల చెన్నారెడ్డి గూడ గ్రామాల్లో పర్యటించిన ఆయన 1.40 లక్షల రూపాయలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరుట్లలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న మొట్టమొదటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మంచాల మండల కేంద్రంలో మంచాల మండలానికి చెందిన 435 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను మరియు మండల పరిధిలోని 53 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. గత పదేళ్ల కాలంలో వెనుక బడిన విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేయడానికి ప్రభుత్వ స్కూళ్ల బలోపేతం చేయడానికి రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్రంలో మొట్టమొదటగా ఆరుట్ల గ్రామంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అవుతుందని అన్నారు .గత పదేళ్లలో ఏ ఒక్క పేదవాడికి న్యాయం జరుగలేదని ఒక్క కుటుంబానికి ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంచాల మండలానికి 435 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క పేదవాడికి ఇండ్లు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు ,గుండెమోని జయమ్మ ,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి ,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, మండల పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్ ,సుంకరి పాండరీనాథ్, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగ వెంకటేష్ ,ప్రేమాకర్ రెడ్డి, మార సురేష్ , ఎర్పుల రాజు, అధికారులు ఎమ్మార్వో ప్రసాదరావు ఎంపీడీఓ బాలశంకర్ ఆరుట్ల స్కూల్ హెచ్ఎం గిరిధర్ గౌడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన శిల్పా లే ఔట్ ఫేస్ 2 ఫ్లైఓవర్ సుందరీకరణ

- జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్



**హైదరాబాద్, జూన్ 17 (జనం సాక్షి) :** శిల్పా లే ఔట్ ఫేస్ 2 ఫ్లైఓవర్ కు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ నుండి గచ్చిబౌలి వరకు రూ. 178 కోట్ల వ్యయంతో చేపట్టిన శిల్పా లే ఔట్ త్వరలో అందుబాటులోకి రానున్న నేపథ్యంలో మంగళవారం కమీషనర్ పరిశీలించారు. గచ్చిబౌలి, హాఫీజ్ పేట్ ఫ్లై ఓవర్లు, ఇతర అభివృద్ధి పనులు పరిశీలించి వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ శిల్పా లే ఔట్ ఫేస్ 2 ఫ్లైఓవర్ పనులు పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నందున మిగిలిన సుందరీకరణ, గ్రీనరీ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఐ.ఆర్.సి నిబంధనల మేరకు ట్రాన్స్ ఫర్ బార్ (రంబుల్ స్ట్రిప్స్) ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కమీషనర్ వెంట ప్రాజెక్ట్ సిఈ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ హరీష్, జోనల్ ఎస్ ఈ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హాఫీజ్ పేట్ లో పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హాఫీజ్ పేట్ ఫ్లై ఓవర్ కింద వ్యర్థాలను తొలగించి స్పోర్ట్స్ కు అనుకూలంగా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుండి ఈర్ల చెరువు డ్రైనేజీ డైవర్షన్ పనులను పరిశీలించి అసంపూర్తి గా ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మజీరా పైప్ లైన్ సి సి రోడ్డు పనులకు ప్రతి పాదనకు సిద్ధం చేయాలని ఎస్ఈనీ ఆదేశించారు. కమీషనర్ వెంట కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జోనల్ ఎస్ ఈ శంకర్ నాయక్, లేక్స్ ఈఈ నారాయణ, డిప్యూటీ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండేడ్ గ్రామ అభివృద్ధి లక్ష్యం

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- కొండేడ్‌లో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**జడ్చర్ల, జూన్ 17 (జనం సాక్షి) :** కొండేడ్ గ్రామ అభివృద్ధి లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో మౌలికసదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. మంగళవారం జడ్చర్ల మండలంలోని కొండేడ్ గ్రామంలో రూ.35 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని, కొండేడ్ గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు పనులకు నేడు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందని, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి



**శామీర్‌పేట్, జూన్ 17 (జనం సాక్షి) :** పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రగతి కోసం పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో అమలవుతాయని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్‌లు అన్నారు. మంగళవారం రోజు మేడ్చల్ నియోజక వర్గంలోని అంతాయిపల్లి ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్‌లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీని వాస్ రెడ్డి,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డితో కలిసి హాజరై మేడ్చల్ నియోజకవర్గంలోని 805 మంది లబ్ధి దారులకు 8 కోట్ల 5 లక్షల 93 వేల 380 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి,తోటకూర వజ్రేష్ యాదవ్ లు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీ నాటి పథకాలను అమలు చేస్తుందని చెప్పారు.ఈ నేపథ్యంలో రాజేంద్ర నగర్లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రాష్ట్రంలోని రైతాంగానికి రైతు భరోసా కింద ఎకరాకు రూపాయలు 12 వేల ఆర్థిక సహాయాన్ని ప్రారంభించారన్నారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లాలో 3656 మంది రైతులకు కోటీ 72 లక్షలు, రంగారెడ్డి జిల్లాలోని 1,54,62 మంది రైతులకు 81 కోట్ల 35 లక్షలు అలాగే వికారాబాద్ జిల్లాలోని 1,62,000 మంది రైతులకు 99 కోట్ల రైతు భరోసా అందిస్తున్నామని మహేందర్ రెడ్డి వెల్లడించారు. విద్య,వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం లాంటి వాటికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన నిధులను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో వెంకట్ ఉపేందర్ రెడ్డి ,నియోజకవర్గ ఏ,బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి ,వేముల మహేష్ గౌడ్, మండలాల తహశీల్దార్ లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నియోజకవర్గంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల మండల, మున్సిపల్,కార్పొ రేషన్ అధ్యక్షులు ,నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



**శామీర్‌పేట్, జూన్ 17 (జనం సాక్షి) :** ప్రజా ప్రభుత్వ హయంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని,పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని అంతాయి పల్లి లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,హౌసింగ్ ఏఈ కమలాకర్ ,వార్డు ఆఫీసర్ మహేందర్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కత్తి రమేష్,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,వజ్జల శేశాంత్ ,వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**మల్కాజిగిరి, జూన్ 17 (జనంసాక్షి) :** మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయి నగర్ చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన కేకును కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్‌తో కలిసి కట్ చేశారు. అనంతరం బాలసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నంది కంటి శ్రీధర్ మాట్లాడుతూ, మంచి మనసున్న నాయకుడు పేదల పక్షపాతి మర్రి రాజశేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు నిండా నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రానున్న రోజులలో బీఆర్ఎస్ కు బీఆర్ఎస్ కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న, బైరు అనిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**బొంరాస్‌పేట, జూన్ 17 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పద్మావతి అన్నారు.మంగళవారం సాలిండాపూర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 35 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు.ఈనెల 18న మదనపల్లి,19న నాందార్‌పూర్, 20న ఏర్పుమళ్ళలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## యోగతోనే శారీరక, మానసిక ఆరోగ్యం

- యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి



**జడ్చర్ల, జూన్ 17 (జనం సాక్షి) :** యోగ సాధనతోనే శారీరక మానసిక ఆరోగ్యం పొందవచ్చని యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆయుశాఖ సారథ్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గండీడ్ మండల యునాని హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రెడ్డిపల్లి తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో యోగాను ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని అందుకు సూర్య నమస్కారాలతో జ్ఞాపకశక్తి పెంచుకోవడానికి ప్రాణయామం, యోగ ముద్ర, జ్ఞాన ముద్ర, ఆది ముద్ర, సూర్య ముద్ర, ముద్ర ప్రాణయమాలు విద్యార్థులతో చేయించారు. ఆయుర్వేదిక్ డాక్టర్ శిల్ప మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగాను అలవాటు చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని, వర్షాకాలం ప్రారంభం కాబట్టి విద్యార్థులకు చేతులు ఎలా కడుక్కోవాలో అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాగిణి మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యం యోగా చేస్తూ ఉంటే రాబోయే కాలంలో ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. కార్యక్రమంలో గండీడ్ యునాని హాస్పిటల్ ఏఎన్ఎం నర్సులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు



**మోమిన్‌పేట, జూన్ 17 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కొత్త ఆర్ఆర్ 2025 చట్టం అమలులో భాగంగా మంగళవారం మండలంలోని మోరంగపల్లి టేకులపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి తహసిల్దార్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్ణయించారు ఈ సందర్భంగా వై మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో తహసిల్దార్ కు నేరుగా రైతులు అందించారు ఈ సమస్యలను వివరించి వాటిని ఆన్లైన్లో నమోదు చేసి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని మరియు 18వ తేదీ వరకు అప్లికేషన్ తీసుకొని తర్వాత ఎంక్వయిరీ చేసి సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు కార్యదర్శులు ఈ వెంకట్ మాణ య్య మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు మాజీ పిఏసిఎస్ చైర్మన్ బంద విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల మల్లారెడ్డి మన్మోహన్ గౌడ్ మాజీ ఎంపిటిసి భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు జనార్దన్ రెడ్డి మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నర్సింలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ మహేష్ గౌడ్ రాజు సునీత రాందాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



**ఉర్కొండ, జూన్ 17 (జనం సాక్షి) :** ప్రపంచ పరిశుభ్రత శ్రామికుల దినోత్సవం సందర్భంగా నవ భారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఊరుకొండ గ్రామపంచాయతీ లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న బ్యాగరీ శంకరమ్మ, బ్యాగరి పద్మ, ధార జంగయ్య, బ్యాగరి చంద్రయ్యలను సన్మానించి చిరు కానుకను బహుమతిగా ఇచ్చి కార్మికులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంజుగుల కృపయ్య ,ముదేటి పర్వతాలు, కొమ్ము లాలయ్య, కంఠం శ్రీశైలం ,బండారు బాలయ్య ,బాలస్వామి, ప్రసాదు ,భాస్కర్ ,తేజ ,చాకలి లక్ష్మయ్య, ఆకుల కుమార్ ,నేరెళ్లపల్లి ఆంజనేయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బీసీ రిజర్వేషన్ 42 శాతం కోసం కేంద్రం మెడలు వంచుతాం

- రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర
- జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో
- ఎమ్మెల్సీ కవిత



**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 17 (జనం సాక్షి) :** బీసీ రిజర్వేషన్లకై జులై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. అన్ని బీసీ సంఘాల నాయకులను కలుపుకొని రైల్‌రోకోలో పాల్గొంటామని ఆమె పేర్కొన్నారు. మెదక్ లో తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి చేస్తామన్నారు. ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషం ఏంటో చూపిస్తాం. ఢిల్లీ పాలనకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుంది. బీసీ విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున కలిసిరావాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తోంది అని కవిత ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఒత్తిడితోనూ అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టింది. వార్డు మెంబర్, సర్పంచ్‌లు కాని అనేక కులాలు బీసీలో ఉన్నాయి. అసెంబ్లీ గడప తొక్కని అనేక కులాలు ఉన్నాయి. రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ఉప కోటా ఉండాలి. ఇది రాజకీయ వేదిక కాదు%%% ఇది మానవ హక్కులు, సామాజిక హక్కులు వేదిక. సమాజంలో 56 శాతం జనాభాకు సంబంధించి హక్కులు కోరుతుంటే అవి మానవ హక్కులు కావా..? ఇప్పుడు మాట్లాడాల్సిన సందర్భం వచ్చింది.. కాబట్టి అందరూ కలిసికట్టుగా హక్కుల కోసం పోరాటం చేయాలి. సరైన సమయంలో జాగృతి మాట్లాడింది కాబట్టి అసెంబ్లీలో మూడు బిల్లులు వచ్చాయి. అదే స్ఫూర్తితో బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. ఢిల్లీకి బిల్లు పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీసీ బిల్లు గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు. రఘునందన్ రావు బీసీల కోసం ఎందుకు మాట్లాడడం లేదు..? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రతీ ఒక్కరు రఘునందన్ రావును ప్రశ్నించాలి. కులగణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ప్రకటించాలి. రౌండ్ టేబుల్ సమావేశానికి రానివ్వకుండా బీసీ నాయకులను మెదక్‌లో కొంత మంది బెదిరించే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టే వాళ్లు భయపడుతున్నారని అర్థమవుతోంది అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
18 జూన్ 2025

# చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**• డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 17 జనం సాక్షి) :** చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలనీ నారాయణపేట డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లంపల్లి చిన్న జట్రం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరీ మాట్లాడుతు న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయీ. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చుఅన్నారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు 18 ఇయర్స్ నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు .అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కో కుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డ్గే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయ పరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించారు. రైతు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలని, నకిలీ విత్తనాలు ,ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతో రైతులకు లాభాలు

**• కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 17 (జనం సాక్షి) :** రైతులకు లాభాలు చేకురే పంటలలో కూరగాయల పంట సాగు చాలా లాభాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ దామరగిద్ద మండలం లో పర్యటించారు. మద్యల్‌బిడ్ గ్రామ పంచాయతీ శివారు లో శంకర్ అనే రైతు తన పొలం లో తీగపందిరి పంట అయిన కాకర కాయ, సొర మరియు టమోటా పంటను పరిశీలించారు. రైతులకు ఇంకా మెరుగైన్ పంటలకు ప్రభుత్వం తరపునుండి హాని బాక్స్ లపై అవగాహన కల్పించి రైతులకు హాని బాక్స్‌లను అందిస్తామని కలెక్టెట్ రైతులకు తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా గత్ప గ్రామం లో నిర్వహిస్తున్న భూ భారతి రైతు సదస్సు కేంద్రాన్ని సందర్భించారు.ఈ గ్రామం లో నిర్వహించిన సదస్సులో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటి వివరాలను తెలుసుకున్నారు. ఎలాంటి ఫిర్యాదులు అందయి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నోటిస్ ఇవ్వాలని, నోటిస్ కు 7 రోజుల సమయం ఉంటుంది కాబట్టి పరిశీలించి పరుష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని శంసన్ అయినవి అందులో గ్రౌండింగ్ ఎంత అయిందని అడిగి తెలుసుకున్నారు. గత్ప గ్రామ పర్యటన కంటే ముందు దమర గిద్ద కేజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు తక్కువగా ఉండటంతో పాఠశాల ప్రారంభం అయి గత నాలుగు రోజులు అవుతున్న నేటికీ విద్యార్థులు రాకపోవడం తో విద్యార్థుల తల్లి దండ్రులకు ఫోన్ చేయాలని సూచించారు. రెండు రోజులలో అందరు విద్యార్థులు వచ్చేటట్లు చూడాలన్నారు. కానుకుర్తి, పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న 9 వ సంవత్సర ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా పాఠశాల లో ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈనెల 21 వ తేది నాడు యోగ డే సందర్భంగా విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించాలన్నారు. నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులు లతో పాఠశాల వసతుల పై ఆరా తీశారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

**• జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (జనం సాక్షి) :** హత్య కేసులో నిందితుని జీవిత ఖైదు విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడైన మంగలి భాస్కర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ , సెషన్స్ జడ్జి జి.భవానీచంద్ర తీర్పు ఇచ్చారు. శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరాలు వెల్లడించారు... జిన్నారం మండల మాదారం గ్రామానికి చెందిన మంగలి లక్ష్మీ తండ్రి నారాయణ మాదారం గ్రామం ఫిర్యాదు మేరకు ఫిర్యాది చెల్లెలు కొడుకైన మంగలి బాబు మద్యానికి బానిసై మద్యం సేవించి, ఫిర్యాది అక్క అయిన రాములమ్మను తరుచూ బుతూమాటలు తిట్టేవాడన్నారు. ఈ విషయంలో రాములమ్మ కొడుకు మంగలి బాస్కర్, బాబుల మద్య గొడవ జరిగి తేది 19.11.2021 నాటి రాత్రి అందాజ 7:30 గంటల సమయంలో వారి ఇంటిలోనే నిందితుడు బాస్కర్, బాబు ను మద్యం సీసాతో గొంతు, కడుపులో పొడిచి హత్య చేశాడన్నారు. బొల్లారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి యస్.హెచ్.ఒ జి.ప్రశాంత్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి జి.భవానీచంద్ర నిందితుడైన మంగలి భాస్కర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అప్పటి యస్.హెచ్.ఒ. జి.ప్రశాంత్ ఇన్స్పెక్టర్, ఇన్వెస్టిగేషన్ అధికారి, ప్రస్తుత యస్.హెచ్.ఒ. రవీందర్ రెడ్డి ఇన్స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ అశోక్, కోర్ట్ లైజనింగ్ అధికారి రాజశేఖర్, హెడ్.కానిస్టేబుల్, కె. సత్యనారాయణ ఎస్సైలను ఎస్పీ అభినందించారు.

## డాక్యుమెంట్స్, ఫిట్నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులు సీజ్

**• ఏఎంవిఐ శ్రీనివాసరావు**

**తూప్రాన్, జూన్ 17 (జనం సాక్షి) :** సరియైన డాక్యుమెంట్లు ఫిట్నెస్ లేని ప్రైవేట్ పాఠశాలల బస్సులను సీజ్ చేసినట్లు ఏఎంవిఐ శ్రీనివాస్ రావు తెలిపారు తూప్రాన్ లో ఒలంపియా స్కూల్ అభ్యాస స్కూల్ ఐడియల్ స్కూల్ చైతన్య స్కూల్ గీతా స్కూల్ సంబంధించిన బస్సులను తనిఖీ చేసినట్లు చెప్పారు. ఒలంపియా స్కూల్‌కి చెందిన నాలుగు బస్సులను ఐడియల్ స్కూల్‌కి చెందిన ఒక బస్సు అక్షర స్కూల్‌కి చెందిన ఒక బస్సు సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివా నందం సిబ్బంది పాల్గొన్నారు.




## నోట్ బుక్స్ ,స్టేషనరీ అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలి




**తూప్రాన్, జూన్ 17 (జనం సాక్షి) :** ప్రైవేటు పాఠశాలలలో స్కూల్ యూనిఫామ్ స్కూల్ బుక్స్ నోట్ బుక్స్ స్టేషనరీ వస్తువులను అమ్ముతున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో గల ఐడియల్ స్కూల్, అక్షర స్కూల్, శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అమ్ముతున్నారు అని కనీసం మున్సిపల్ పర్మిషన్ లేకుండా పుస్తకాలను యూనిఫాములకు పది వేలు నుంచి 15000 వరకు వసూలు చేస్తున్నారన్నారు. పాఠశాలలో లక్షల వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**• కలెక్టర్ పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి) :** పాఠశాలలు, వసతిగృహాల ఆహారం తయారీలో నాణ్యత పరిశుభ్రతలు పాటించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం విసీ హాల్లో ఫుడ్ సేఫ్టీ పై అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి అధికారు లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది కి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. యాక్షన్ ప్లాన్ తో డీఈవో తగు చర్య లు తీసుకోవాలన్నారు. పిల్లలు సబ్బుతో చేతులు కడుక్కునేనా వారికి అవగాహన కల్పించాల న్నారు. వసతి గృహాలను పర్యవేక్షించి రాత్రి బస చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ అధికా రులు తనకి చేసి క్లీన్ అండ్ గ్రీన్ చేయాలని స్కూల్స్ హాస్టల్లో నిర్వహించాలన్నారు. 300 కంప్యూటర్లు అన్ని స్కూళ్లలో అందుబాటులో ఉండాలని డిఈఓ ని ఆదేశిం చారు. స్కూల్స్ హాస్టల్లో హాజరు శాతం తెలుసుకు న్నారు. ప్రతినెలా 15 రోజు లకు ఒకసారి సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశంలో ఆర్డీవో రామచందర్, జడ్పీ సీఈవో శైలేష్, డిఇఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం సకాలంలో పూర్తి చేసుకోవాలి

**• ఎంపీడీవో కతలప్ప**



**బిజినేపల్లి, జూన్ 17 (జనం సాక్షి) :** లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పనులను సకాలంలో పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పొందాలని ఎంపీడీవో కతలప్ప అన్నారు. మండలంలోని శాయిన్పల్లిలో మంగళవారం 20 ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఇంటి నిర్మాణాలకు మాజీ సర్పంచ్ అవంతి శంకర్తో కలిసి భూమిపూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం నియమించిన సబ్ ఇంజనీయర్ పర్యవేక్షణలో ఇంటి నిర్మాణాని చేసుకోవాలని సూచించారు. విడుతల వారీగా రూ.5 లక్షల నగదు లబ్దిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అవంతి శంకర్ మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఇళ్లు లేని నిరుపేదలకు 20 ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డిలకు లబ్దిదారులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌లో వికలాంగులకు ర్యాంపు సౌకర్యం కల్పించాలి

**• ఎస్పీకి వినతి పత్రం అందజేసిన ఎండి షఫీ అహ్మద్ ఖాన్**



**సంగారెడ్డి, జూన్ 17 (జనం సాక్షి) :** పోలీసు స్టేషన్లలో వికలాంగులకు ర్యాంపు సౌకర్యం కల్పించాలని తెలంగాణ వెన్నెముక వికలాంగుల సంఘం (ఎస్‌సిఐఏటి) అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్ ఖాన్ ఎస్పీని కోరారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షఫీ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ..వికలాంగుల హక్కుల చట్టం, వృద్ధుల సంక్షేమ చట్టాలను జిల్లాలో కఠినంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ మెమో నెం: 871/PROG.II(1)/2025, 16-05-2025 ప్రకారం అన్ని పోలీస్ స్టేషన్ల తో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో వికలాంగులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ర్యాంపు ఏర్పాటుతో ఎలాంటి ఆధారం సహాయమూ లేకుండా స్వతంత్రంగా పోలీస్ స్టేషన్‌లకు వచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఎస్పీకి ఇచ్చిన వినతిపత్రంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వద్ద వీల్‌చైర్ వినియోగదారుల కోసం ర్యాంపులు వెంటనే ఏర్పాటు చేయాలి,పోలీసు స్టేషన్లలో వికలాంగులు మరియు వృద్ధుల హక్కులపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించాలని ఎస్పీని వేడుకున్నారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో వికలాంగుల బృందంలో దివ్యాంగ సంఘ నాయకులు రామ్ శెట్టి, మహేష్ కుమార్, వెంకట్, నవభారత్ పోచయ్య, డి ప్రవీణ తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి పాఠశాల బస్సులు నడిపితే చర్యలు

**• స్కూల్, కళాశాల బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

**• జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (జనం సాక్షి) :** మద్యం సేవించి పాఠశాల, కళాశాలల బస్సులు నడిపేతే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. మంగళవారం పటాన్ చెర్వు పరిధిలో స్కూల్స్, కళాశాలలకు వెల్లుతున్న బస్ డ్రైవర్లకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి స్కూల్, కళాశాల యాజమాన్యాలు తమ బస్సు డ్రైవర్లను విధులలోనికి అనుమతించే ముందు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసిన తరువాతనే విధులలోనికి అనుమతించాలని అన్నారు. ఎవరైనా పోలీసుల చెకింగ్‌లో పట్టుబడినట్లైతే డ్రైవర్‌తో పాటు విధ్యాసంస్థల యాజమాన్యాలపై చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవు అన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**• ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ అజహర్**




**బిజినేపల్లి, జూన్ 17 (జనం సాక్షి) :** ప్రతిరోజు యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా జీవిస్తామని మండల ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ అజహర్ అన్నారు. మండలంలోని పాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టీఎస్ఎం హైస్కూల్ విద్యార్థులతో మంగళవారం అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యోగావాక్ నిర్వహించి యోగా ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం టీఎస్ఎ ఎం హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సూక్ష్మ వ్యాయమాలు, యోగాసానాలు, ధ్యానం చేసి వాటి వల్ల. కలిగే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరు ఉదయం, సాయంత్రం విధిగా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవనం సాగిస్తారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మహమూద్, గోపాలస్వామి, విశ్రాంత ఉపాధ్యాయుడు గాడి సురేందర్, కొంకలి మదు, యోగా ఇన్స్ట్రక్టర్స్ శివప్రసాద్, శివలీల, శివకుమార్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి


**• నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి**



**శివ్వంపేట, జూన్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి కార్యక్రమంలో ప్రజలు అర్జీదారులు పెద్ద ఎత్తున భాగస్వాములై వారి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి అన్నారు. శివంపేట మండలం గోమారం గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సును హాజరై ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహిపాల్ రెడ్డి భూభారతి కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి, విధివిధానాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కారం అవుతున్నాయన్నారు. ఆ తర్వాత మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల గురించి డిప్యూటీ తహసిల్దార్ షఫీయోద్దీన్ ను అడిగి తెలుసుకొని భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆదేశించారు. ధరణి ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు ఈ భూభారతి కార్యక్రమం లో పరిష్కారం తప్పకుండా అవుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షఫీయోద్దీన్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**• కలెక్టర్ పట్నాయక్**




**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 17 (జనం సాక్షి) :** భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే దిశలో అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి భూభా రతిపై తహసీల్దార్ లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దామర గిద్ద, నారాయణపేటలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. పిఓపి కేసులు ఎన్ని వచ్చా యని అసైన్డ్ కేసులు ఎన్ని వచ్చాయని అడిగారు. రెండు రోజులలో ప్రోగ్రెస్ చూపించాలని కలెక్టర్ తెలిపారు. నర్వ మండలంలో వచ్చిన దరఖా స్తులను అడిగి తెలుసుకున్నారు. వాటికి సంబంధించిన నోటీసులను అందరికీ పంపా లన్నారు. కోస్గిలో వచ్చిన దరఖాస్తులు దాదాపు పూర్తి చేశామన్నరు తహసీల్దార్. గుండు మాల్ లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని తెలపగా 149 వచ్చాయని అధికారులు తెలిపారు. కొత్తపల్లిలో 11 గ్రామాలు ఉన్నాయని తాసిల్దార్ తెలిపారు. పెండింగ్ న్యూట్రి షన్స్ ఎన్ని కేసులు ఉన్నాయ ని ల్యాండ్ ఆక్టివిజేషన్ తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఊట్కూర్ లో ఎన్ని కేసులు వచ్చాయని అడగగా క్యాంపులు పూర్తి చేశామని తాసిల్దార్ తెలిపా రు.ఈనెల 20 వరకు దరఖా స్తు తీసుకోవాలని తాసిల్దార్ తెలిపారు. కృష్ణ లో 153 దరఖాస్తు లు ఉన్నాయని తెలిపారు మాగనూర్ మరి కల్లో ఎన్ని కేసులు అయ్యాయని అడిగారు. మాగనూరు లో 20 గ్రామాలు ఉన్నాయని గ్రామాల వారిగా దరఖాస్తుల ను తీసుకుంటామని తాసిల్దా ర్ తెలిపారు. మిస్సింగ్ సర్వే నంబర్, కోర్టు కేసులు నేమ్ కరెక్షన్ ఓఆర్‌సి ఫీల్డ్ వెరిఫై చేసి పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ తాసిల్దారులు పాల్గొన్నారు.


# నేడు అమరచింతకు మంత్రి రాక

**అమరచింత, జూన్ 17 (జనంసాక్షి) :** రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడలు యువజన శాఖ యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి బుధవారం ఉదయం 11 గంటలకు అమరచింతకు విచ్చేయుచున్నట్లు రాష్ట్ర టి పి సి సి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి. మంత్రి పర్యటన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కంచ కట్టయ్య జీవితం ఆదర్శనీయం

- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...
- ప్రొఫెసర్ కంచ ఐలయ్యకు పరామర్శ

**చెన్నారావుపేట, జూన్ 17 (జనం సాక్షి):** సైన్స్ మనిషి కంచ కట్టయ్య జీవితం పలువురికి ఆదర్శనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కటయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రొఫెసర్ కంచ ఐలయ్యతో పాటు మృతుడు కంచ కట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కంచ కట్టయ్య జీవితం చాలా గొప్పదన్నారు. గుండెకు సర్జరీ అయిన తర్వాత 46 సంవత్సరాలు ఒక స్టీల్ వాల్వ్ తో జీవించారంటే సైన్స్ చరిత్రలోనే గొప్ప విప్లవమన్నారు. ప్రజలందరూ మూఢనమ్మకాలను వీడనాడి కంచ కటయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాటి నెహ్రూ నుండి నేటి రాహుల్ వరకు సైన్స్ గురించి తెలియజేస్తూ వారిని చైతన్య పరుస్తున్నారని తెలిపారు. వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కంచ కట్టయ్యకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఓబీసీ వర్కింగ్ చైర్మన్ వీరన్న యాదవ్, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులు సుభాష్, కంపాటి వీరయ్య, ఓయూ జేఏసి నాయకులు కొంగళపాండు కురువ, కురుమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నడి రమేష్, వెంకట్ నాయక్, మేకల శివతోపాటు వివిధ జిల్లాల నాయకులు, నర్సంపేట నియోజకవర్గం, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.





## అబద్దాలతో కాంగ్రెస్‌కు అధికారం

- బీజేపీ రాష్ట్ర నాయకుడు రామ్మోహన్ రెడ్డి

**పాలకుర్తి, జూన్ 17(జనంసాక్షి) :** మోసపూరిత హామీలతో ప్రజలకు అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్రెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాలులో మండల సంకల్ప సభ జరుగగా ముఖ్యఅతిథిగా రామ్మోహన్రెడ్డి హాజరై మాట్లాడారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి 11 ఏండ్లు పూర్తయిందని అన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో భారతదేశం పోటీపడుతుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. కేంద్రం ఇస్తున్న బియ్యాన్ని కాంగ్రెస్ తామే ఇస్తున్నట్లు పెద్ద అబద్దాలాడుతుందని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. కార్యక్రమంలో కర్ర శ్రీనివాస్రెడ్డి, బాగాల నవీన్రెడ్డి, నిరంజన్రెడ్డి, కమ్మగాని శ్రీకాంత్, పెనుగొండ సోమేశ్వర్, దుపంల సంపత్, పబ్బ సంతోష్, కొడిశాల యాదగిరి, ఈర్ల రాజు, వేల్పుల దేవరాజ్, మహేశ్, ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ వైర్లు చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు



**పాలకుర్తి /కొడకండ్ల జూన్ 17(జనంసాక్షి) :** వ్యవసాయ విద్యుత్ వైర్లు దొంగిలించిన ఘటనలో ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ మహేందర్రెడ్డి వివరాలను వెల్లడించారు. వరంగల్ శంభునిపేటకు చెందిన బొమ్మిశెట్టి అశోక్ ఈజీ మనీకి అలవాటుపడి గత కొంతకాలంగా దొంగతనాలు పాల్పడుతున్నాడు. తాజాగా పాలకుర్తి సర్కిల్ పరిధిలోని కొడకండ్ల మండలం నర్సింగపురం గ్రామ శివారులోని కెనాల్ సమీపంలో విద్యుత్ మోటారు వైర్లు దొంగిలించాడు. దీనిని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏసీపీ నర్సయ్య నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ విచారణలో బొమ్మిశెట్టి అశోక్ నిందితుడని తేలింది. నిందితుడు గతంలో జగిత్యాల జిల్లా రామడుగు పోలీస్టేషన్ పరిధిలోని విద్యుత్ వైర్లను చోరీలకు పాల్పడ్డాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. అతని వద్ద రూ.20 వేలు విలువైన విద్యుత్ వైర్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని సకాలంలో పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కొడకండ్ల ఎస్సై సిహెచ్. రాజు, హెడ్ కానిస్టేబుల్ రవీందర్రెడ్డి, కానిస్టేబుల్ ను అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**నిర్మల్ రూరల్, జూన్17(జనం సాక్షి) :** నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల(కే) సోన్ మండల సిద్దలకుంట,లక్ష్మణ మండలం నరసాపూర్ డబ్బ్యా గ్రామాలలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,బిజెపి నాయకులు సరికల గంగన్న, మార గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్ ఎంజీఎం,జూన్ 17(జనంసాక్షి):** బల్దియా ద్వారా నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని విభాగాల అధికారులతో సమావేశమై పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, డి ఆర్ ఎఫ్ కార్యకలాపాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ, వాహనాల స్థితిగతుల పై వారు సమీక్షించగా, బల్దియా పరిధిలో 66 డివిజన్ లు ఉన్నాయని, ప్రతి డివిజన్ కు ఇద్దరు జవాన్లు, 28 నుండి 35 వరకు పారిశుద్ధ్య కార్మికులు, 501 పారిశుద్ధ్య వాహనాలు అందులో క్రాంప్టర్లు, డోజర్స్, హిటాచి మిషన్స్, టిప్పర్స్, స్వీపర్ మిషన్స్, స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు తదితర వాహనాలు ఉన్నాయని, మూడు వైకుంఠ రథాల సేవలు అందిస్తున్నట్లు,440 టన్నుల చెత్త ప్రతిరోజు సేకరణ జరుగుతుందని, 22 డిఆర్సి కేంద్రాలు,హసన్పర్తి లో ఏబీసీ సెంటర్ నిర్వాహణ, రాంపూర్ డంప్ యార్డ్ నిర్వహణపై సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి తెలుపగా పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలని, ప్రతి గృహం నుండి ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరణ జరిపి సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు తరలించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు జరగాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో ప్రతిరోజు మంచినీటి సరఫరా, ఫిల్టర్ బెడ్ల నిర్వహణ, లీకేజీల అరికట్టుట, వర్షాకాలంలో వరద నివారణకు చర్యలపై అధికారులతో సమీక్షించగా, మహానగరంలోని సుమారు 10 లక్షల మందికి 85% ప్రతిరోజు, 15 శాతం దినం తప్పి దినం మంచినీరు సరఫరా జరుగుతున్నదని, ధర్మసాగర్ లోని ప్రధాన నీటి సోర్స్ ద్వారా ధర్మసాగర్, కాకతీయ యూనివర్సిటీ, దేశాయిపేట్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ల ద్వారా రా వాటర్ ను శుద్ధి చేసి స్వచ్ఛ తాగునీటిని , 125 ఈ ఎస్ ఎల్ ఆర్ ల ద్వారా అందిస్తున్నట్లు, 230 ఎంఎల్డి నీటి సామర్థ్యం ఉండగా ప్రతిరోజు 205 ఎమ్మెల్డి నీటిని వినియోగిస్తున్నట్లు ఇంచార్జ్ ఈ ఎస్ సి శ్రీనివాస్ తెలుపగా, ప్రణాళిక బద్ధంగా ఎప్పటికప్పుడు లీకేజీలను అరికడుతూ, నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ చివరి ఇంటి వరకు నీరందేలా చూడాలని, ఏదైనా కారణాల చేత నీరందరిని ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. వర్షాకాలంలో నగరంలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు వీధులలో వీధి దీపాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శివ లింగం, హార్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఎఫ్ శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

- రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు
- భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు



**వాజేడు, జూన్17(జనంసాక్షి) :** పారదర్శకంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం వాజేడు రైతు వైదికలో వాజేడు మండలంకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వాజేడు మండలంలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామంలో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావుల చొరవతో ఈ నియోజక వర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్య నారాయణ, మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, పంచాయత్ రాజ్ డిఈ ఇంతియాజ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీకాంత్, పిఏ సియస్ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య, విద్యుత్ శాఖ ఏఈ అర్షద్, కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, కళ్యాణ్, ప్రసాద్ రాజు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి

- ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేందర్



**ములుగు,జూన్17(జనం సాక్షి):** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు భవన నిర్మాణ కార్మికులను కార్మిక శాఖ సంబంధం లేకుండా ఇన్సూరెన్స్ కంపెనీలకు దారా దత్తం చేసుకున్నారు. ఇది కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుంది. ఏఐటీయూసీ పోరాటాల వల్ల ఆరు లక్షల నుండి 8 లక్షల వరకు పెంచారు. ఇకముందు కార్మిక శాఖ ఇకముందు కార్మిక శాఖ కు సంబంధం లేకుండా చేస్తున్నారు. సాధించుకున్న చట్టాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. సంక్షేమ నిధులు కార్మికులకు కాకుండా ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. మరో పెద్ద నష్టం భవన కార్మికులకు యూనియన్లకు దూరం చేసుకున్నారు. భవిష్యత్తులో కార్మికులు లేకుండా చేసే ప్రమాదం పొంచి మన భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ను కాపాడుకునేందుకు రాష్ట్రంలో మంగళవారం రోజున అనగా జూన్17వ రోజున హైదరాబాద్ కార్మిక శాఖ కార్యాలయం ములుగు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం,ఏఐటియుసి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, కొక్కుల రాజేందర్ మరియు జిల్లా నుండి 23, సభ్యులతోమహా ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన నిరుపేదలకు చెందాలని పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపి అనార్హులను గుర్తించి తొలగించాలని అన్నారు. తొందరపడి తప్పులు చేయొద్దని, రేషన్ కార్డుల జారీ చేసేందుకు విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో క్వాలిటీ, క్వాన్టిటీ ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా 6ఏ కేసు నమోదులు చేయాలని ఆదేశించారు.

## 48 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, జూన్ 17(జనంసాక్షి) :** చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా... పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని.. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం కింద..జిల్లాలో 61 వేల మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 86234 మంది రైతులకి గాను 103 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 61666.( 48 కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని, మిగిలిపోయినటువంటి రైతులకు వారం పది రోజులు లోపల వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు జమ చేయబడతాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏజెన్సీలో ప్రజల కోసం పనిచేయాలి

- అటవీ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్



**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 17 (జనం సాక్షి):** ఏజెన్సీలో ప్రజల కోసం పని చేయాలని ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో మంగళవారం అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూమిని సాగు చేసుకుంటున్న గిరిజన రైతులను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మా దృష్టికి ప్రజలు తీసుకోచ్చారని ఇప్పటి నుంచి ఏ ఒక్క రైతును ఇబ్బంది పెట్టిన సహించేది లేదని కొన్ని చోట్ల పోడు భూములలో బావులకు విద్యుత్ సరఫరా లేక పంటపొలాలు ఎండిపోతున్నాయని అటవీశాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులకు అనుమతులు ఇవ్వకపోవడం మూలంగానే విద్యుత్ శాఖ అధికారులు లైన్ లు కనెక్షన్ ఇవ్వడం లేదని ఇకనైనా వీలైనంత త్వరగా అటవీ శాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులకు అనుమతులు ఇవ్వాలని రైతులకు కరెంట్ కష్టాలు ఉండకుండా చూడాలని అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కేసముద్రం మహబూబాబాద్ మండలంలో పలు గ్రామాలకు శ్మశాన వాటికలు లేక దహన సంస్కరణ చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అటవీ శాఖ అనుమతులతో స్థలాలను గుర్తించి దహన సంస్కరణకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు, గూడూరు మండలం భీముని పాదం ను ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనని దానికి సంభందించిన రూప కల్పన గురించి అటవి శాఖ అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో జిల్లా అటవీశాఖ అధికారి విశాల్ మహబూబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి జోస్నా గూడూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి బానోత్ సురేష్ నాయక్ తదితర ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలకు చేపట్టే కార్యక్రమాలకు సహకారం అందిస్తా

- ఏసిపి రవీందర్ రెడ్డి



**నర్సంపేట, జూన్ 17 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణం లోని ఏసిపి కార్యాలయం లో నూతనంగా ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన ఏసిపి పున్నం రవీందర్ రెడ్డిని స్థానిక స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక స్వచ్ఛంధ సంస్థలు చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. నేటి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, మహిళలు, ఆడపిల్లలు అక్రమ రవాణా బారిన పడకుండా నిరంతర ప్రజా చైతన్య కార్యక్రమాలు స్వచ్ఛంధ సంస్థలు రూపొంది నిర్వహించాలని కోరారు. మహిళల, ఆడపిల్లల, యువత రక్షణకు తాను ఎల్లవేళలా అండగా ఉండి చేయూతను అందిస్తానని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు సహకారం అందించి అలాంటి చర్యలకు పాల్పడిన వారి పైన చట్ట పరమైన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వచ్ఛంధ వాలంటీర్స్ కాసుల వెంకటాచారి, మొగిలిచర్ల రాము, గన్ మెన్ రమేష్, ఏసిపి ఆఫీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 18 జూన్ 2025

# ట్రాఫిక్ నై..నై..చలాన్లకు సై..సై..



- బండ్ల తాళాలు లాక్కుని వాహనదారులకు ముప్పతిప్పలు
- పెండింగ్ చలానా చెల్లిస్తేనే బండి ఇస్తామంటూ హుకుం
- కార్పొరేట్ మాల్స్ వద్ద ట్రాఫిక్ క్లియరెన్స్‌ను ఎందుకు మరిచారో..?

**ఖమ్మంలో ట్రాఫిక్ పోలీసులు కొత్త అవతారమెత్తారు. రోడ్లపై వారు నిర్వర్తించాల్సిన విద్యుక్త ధర్మాన్ని విస్మరించి వాహనదారులపై "రుస్తుం" ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా వీరి అతి చేష్టలకు జనం విసిగిపోతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చలాన్లు వేయడం వరకే ట్రాఫిక్ పోలీసుల బాధ్యత. ఆ చలాన్లను బలవంతంగా చెల్లించాలని హుకుం జారీ చేసే అధికారం వారికెవరిచ్చారు.? ఖమ్మంలో ఇదే జరుగుతోంది.**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 17 (జనంసాక్షి)** నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతూ రోడ్లపైకి వచ్చే వాహనదారులను రోడ్డుపై అడ్డంగా నిలపడం తెల్ల డ్రెస్ పోలీసులకు ఆనవాయితీగా మారింది. వాహనాన్ని నిలిపి లైసెన్స్, పొల్యూషన్, వాహన పేపర్స్ వంటివి తనిఖీ చేయడంలో తప్పు లేదు. కానీ మన ట్రాఫికోళ్లు అంతటితో ఆగరు. బండి తాళాలు బలవంతంగా లాక్కుని ఆ వాహనాలపై ఉండే పెండింగ్ చలాన్లు ఓపెన్ చేసి చూడటం పనిగా పెట్టుకున్నారు. ఆ చలాన్లను మీ సేవలో చెల్లించి వస్తేనే బండి ఇస్తామంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఒకవేళ ఏదైనా ఎమర్జెన్సీగా హాస్పిటల్ కి వెళ్లేవారు ఉంటే వారి పరిస్థితి ఏం కావాలి..? ఎంత అర్జెంట్ అని చెప్పినా ఎవరినీ వదలకుండా యమ భటుల్లా ప్రవర్తిస్తున్నారు. ఈక్రమంలో ఇష్టారీతిన మాట్లాడుతూ నోటి దురుసును సైతం చూపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఈ తీరున ఉద్యోగం చేయాలని ప్రభుత్వం చెప్పలేదు. ట్రాఫిక్ నిబంధనల్లోనూ లేదు. అయినా మన పోలీసులు అతి చేస్తూ జనానికి విస్మయం, విసుగు కలిగిస్తున్నారు. దీంతో పాటు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ విషయంలోనూ వల్లమాలిన అతి చేష్టలకు మన ఖమ్మం పోలీసులు పెట్టింది పేరుగా మారారు. ఈ టెస్ట్ ను ఏదైనా వైన్ లేక బార్ షాపునకు దగ్గరలో చేస్తే వారి లక్ష్యం నెరవేరుతుంది. అలా కాకుండా వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో బ్రీత్ అనలైజర్ టెస్ట్ నిర్వహిస్తూ మరింత ట్రాఫిక్ ఇబ్బందులకు కారణమవుతున్నారు. ఆకతాయిల పని పట్టేందుకు, ప్రమాదాలను నివారించేందుకు చేస్తున్న ఈ టెస్ట్ లు సమాజంలో కొందరు ప్రముఖులకు శరాఘాతంగా మారుతున్నాయి.

### మాల్స్ వద్ద ట్రాఫిక్ సంగతేంటి..?

గత పదేళ్లుగా ఖమ్మం నగరాన్ని కార్పొరేట్ మాల్స్ కబళించాయి. వీటి దెబ్బకు పూర్వపు వస్త్ర, బంగారు దుకాణాలు కుదేలయ్యాయి. అయితే మిరుమిట్లు గొలిపే వెలుగులతో మెరిసిపోతున్న ఈ షాపింగ్ మాల్స్ ఎదుట విపరీతంగా ట్రాఫిక్ జామ్ అవ్వడం సర్వసాధారణంగా మారుతోంది. మరి ఈ మాల్స్ వద్ద ట్రాఫిక్ ను ఎందుకు నియంత్రణలో పెట్టడం లేదో..? కొన్ని మాల్స్‌కు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నా ట్రాఫిక్ పోలీసులు చోద్యం చూస్తున్నారే తప్ప లాఠీకి పని చెప్పడం లేదు. మరి వారిపై ట్రాఫిక్ పోలీసులు ఎరకమైన ప్రేమను చూపిస్తున్నారో అన్న విషయంపై జనంలో చర్చ జరుగుతోంది.

## జిల్లా స్థాయి ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (జనం సాక్షి)** : మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో జరిగిన మొదటి డిఎల్ఈపిసి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి క్వాలిటీ గల బియ్యం, మొక్కజొన్న మరియు సోయాబీన్ పంటలు పండుతున్నాయని వీటిని సరైన రీతిలో మార్కెటింగ్ మరియు ఎక్స్పోర్ట్ చేస్తే జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని, రైతులకు వ్యాపారులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు. జిల్లా పరిశ్రమలశాఖ అధికారుల సలహాలు తీసుకొని జిల్లాలోని వ్యాపారులు, మిల్లర్లు హైదరాబాదులోనీ కామర్స్ అండ్ ఎక్స్పోర్ట్ శాఖ వారితో సంప్రదించి జిల్లా నుంచి మంచి క్వాలిటీ గల రైస్, మొక్కజొన్నలు, సోయాబీన్ ఎక్స్పోర్ట్ చేయాలని సూచించారు. జిల్లా నుండి నాణ్యమైన ఉత్పత్తులు ఎక్స్పోర్ట్ అయ్యేలా పరిశ్రమల శాఖ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా మహిళా సమైక్య ద్వారా ఒక రైస్ మిల్లును మరియు ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ కామర్స్ ఇండస్ట్రీస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శైలజ,ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఎల్డిఎం చంద్రశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమణ, రైస్ మిల్లర్లు, వ్యాపారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమరానికి సిద్ధం కావాలే..!

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, జూన్ 17 (జనంసాక్షి)** : గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్ధేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రస్థానం బుక్‌ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలు, నాయకులకు అందజేశారు.

## ముగిసిన అమ్మ మాట అంగన్‌వాడీ బాట



**రాయికల్, జూన్ 17 (జనం సాక్షి)** : రాయికల్ మండలంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా,,నరేష్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో అంగన్వాడీ ప్రీస్కూల్ పిల్లలతో జ్యోతి ప్రజ్వల చేయిస్తూ అంగన్వాడి ప్రార్థన రెండు రకాలు తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలో ప్రార్థన తో కార్యక్రమాన్ని ఉద్దేశించి 2:30 సంవత్సరాలు నుండి పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. నరేష్ మాట్లాడుతూ...రెండున్నర సంవత్సరాలు పిల్లలను అంగన్వాడి సెంటర్‌కి పంపాలి అని, అంగన్వాడిలో పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య ఉంటుంది. అని అంగన్వాడి సెంటర్‌కి వచ్చే పిల్లలకు ప్రిస్కూల్ పుస్తకాలు, రెండు డ్రెస్సులు, అసెస్మెంట్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది.అని మంచి అలవాట్ల గురించి చెప్పడం జరుగుతుంది అని, ప్రి స్కూల్ టైం టేబుల్ ఉంటుంది అని,అంగన్వాడిలో ప్రి స్కూల్ కంప్లీట్ అయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కూడా నిర్వహించడం జరుగుతుందని మరియు ఆటపాటలతో విద్య పిల్లల మెదడుపై భారం లేకుండా మరియు చిన్న కండరాలు పెద్ద కండరాలు అభివృద్ధి పొందుతూ మెదడు చురుగ్గా ఉంటే పిల్లలకి జ్ఞాపక శక్తిని పెంచుతుందని అందువల్ల పిల్లలు మంచి అభివృద్ధిలో మెరుగు దిద్దుతారని అని మరియు ప్రైవేట్ స్కూల్లో కన్నా దీటుగా అంగన్వాడీలు పనిచేస్తున్నాయని పిల్లలు ఇంగ్లీషులో చదవడం రాయడం మాట్లాడడం తల్లిదండ్రులకు ఆసక్తిని పెంచుతుందని చిన్నపిల్లలకు అంగన్వాడి అంటే ఇంటికి పునాది లాగా ఉంటుందని పిల్లల భవిష్యత్తు మెరుగులో మంచి ప్రవర్తనలో మెరుగు దిద్దుతుందని ప్రొజెక్టర్ ద్వారా పిల్లల తల్లితండ్రులకు చూపించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా,,నరేష్, జగిత్యాల ప్రాజెక్టు సి.డి.పి.ఓ మమత, రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, రాయికల్ మండల తహసీల్దార్ నాగార్జున, మెప్మా టి.యల్.యం శరణ్య, ఈఓ పవిత్ర, జిల్లా మిషన్ శక్తి కోర్డినేటర్ అశ్విని, హేమ, హెల్త్ సూపర్వైజర్ లు శ్రీనివాస్, ఉమ, రాయికల్ మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, ఎ.ఎన్.ఏం లు, ఆశలు, ఆర్.పి లు పిల్లలు, పిల్లల తల్లితండ్రులు, గర్భిణిలు, బాలింతలు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన టిఎన్‌జిఓల సంఘం నాయకులు



**కరీంనగర్ బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి)** : కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) గా మంగళవారం రోజు బాధ్యతలు స్వీకరించిన అశ్విని తనాజీ వాకడేని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు ఆమెకు పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులను ఉద్దేశించి దారం శ్రీనివాసరెడ్డి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ... జిల్లా స్థాయి పరిపాలనా వ్యవస్థలో అడిషనల్ కలెక్టర్ అనుభవం ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధికి దోహదపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులంతా, జిల్లాలో స్థానిక పరిపాలన వ్యవస్థలో అభివృద్ధి, పారదర్శకత, ప్రజలకు సులభంగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా పరంగా ప్రభుత్వ వ్యవస్థను బలోపేతం చేయడంలో సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ కరీంనగర్ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు, టీజీవోలు సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్, గడ్డం సుధాకర్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ జిల్లా టీఎన్జీవో నాయకులు ఇరుమల్ల శారదా, విజయలక్ష్మి, లవ కుమార్, కరుణాకర్, నారాయణ, శ్రీనివాస్, ఉమారాణి, శోభ, అశోక్, మధు, రవి, సోమయ్య, అనిత, మంజుల, సుగుణ, ఆషీష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగుతున్న దుకాణాలు కూల్చివేత పనులు



- 144 సెక్షన్ అమలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17 (జనంసాక్షి)** : వేములవాడ మూలవాగు నుండి రాజన్న ఆలయం వరకు రహదారి విస్తరణ పనులు మూడో రోజు కొనసాగుతున్నాయి. పోలీసు బందోబస్తు మధ్య ఇండ్లు,దుకాణాలు కూల్చి వేశారు.ప్రభుత్వం భూ నిర్వసితులకు రూ 47 కోట్లు మంజూరు చేయగా 250 మంది భూనిర్వాసితులలో సుమారు 130 మంది చెక్కులు తీసుకున్నారు.ఇండ్లు,దుకాణాలు ఖాళీ చేయాలని గత 18 రోజుల క్రితమే అధికారులు నోటీసులు జారీ చేశారు. అధికారులు నోటీసులు జారీ చేసిన గడువు ముగియగానే ఆదివారం మున్సిపలు దుకాణాలు కూల్చి వేశారు.సోమవారం నుండి బ్రిడ్జి నుండి దేవాలయం వరకు రోడ్ల విస్తరణ పనులు చేపడుతున్నారు.210 దుకాణాలు కూల్చివేసేందుకు పోలీసుల బందోబస్తుతో కూల్చివేతలు చేస్తున్నారు.బ్రిడ్జి నుండి దేవాలయం వరకు నష్టపరిహారం తీసుకున్న వారి ఇళ్ళను ముందుగా తొలగిస్తున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం ఇక్కడ తిష్ట వేసి పనులు చేపడుతున్నారు.కూల్చివేత ప్రక్రియలో భారీ యంత్రాలను వినియోగించారు. ముందస్తు చర్యలో భాగంగా అంబులెన్స్,అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేశారు. 88 మంది ఇండ్లు, దుకాణాలకు హైకోర్టు నుండి స్టే ఆర్డర్ ఉన్నట్లు అధికారులు స్టే ఆర్డర్ ఉన్న ఇండ్లను, దుకాణాలను వదిలేసి మిగతా నిర్మాణాలను తొలగించే పనిలో అధికారులు నిర్మగ్నమయ్యారు.రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఆర్డీవో రాధాబాయ్ పరిశీలించారు. కూల్చివేత కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో విస్తరణ పనులు కొనసాగుతున్నాయి.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో పోలీస్ కమీషనర్ సమన్వయ సమావేశం

**కరీంనగర్ బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి)** : కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, గత శనివారం రోజు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసు అధికారులతో సమన్వయం చేసి 3,478 కేసులను పరిష్కరించినందుకు గాను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించారు. ఏదైనా కోర్టులో పెండింగ్ కేసులను పరిష్కరించుటకు పోలీసు అధికారుల సమన్వయ లోపం ఉన్నట్లయితే, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఇదే విధంగా సహకరించుకుని కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని వారిని కోరారు. రానున్న అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంలో భాగస్వామ్యులు కావాలని, పోలీసు అధికారులకు గల సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సీసీఆర్బి ఏసీపీ జి. విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి. శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శ్రీరాములు, అడిషనల్ పీపీ లు ఎ. రాములు, గౌరు రాజిరెడ్డి, పి. కుమారస్వామి, కె. జాన్సీ, ఏపీపీ లు గాయత్రి, జి. వీరాస్వామి, ఎ. రంజిత్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఇందిరా మహిళా శక్తి చీరలతో చేతి నిండా ఉపాధి


- గడువులోగా మొదటి చీర అందించాలి
- బతుకమ్మ చీరల గత బకాయిలు 280 కోట్లు చెల్లించాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17 (జనంసాక్షి)** : రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని గణేష్ నగర్లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ కార్మికులతో మాట్లాడారు.ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని, వారానికి ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూ 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామన్నారు. కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామన్నారు.ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందన్నారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు రూ 280 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూ 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలన్నారు.సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూ 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్‌కు సిద్ధం కావాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు, ఆసాములు, కార్మికులు పాల్గొన్నారు.

## వర్షాలు లేక ముందుకు సాగని సాగు

- పత్తి పంట వేసిన రైతుల్లో ఆందోళన...



**గంభీరావుపేట, జూన్ 17 (జనం సాక్షి)** : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో వివిధ గ్రామాలు పొన్నాలపల్లి, లక్ష్యంపూర్, దమ్మన్నపేట నాగంపేట్, గోరంటాల, సముద్ర లింగాపూర్, మండలంలోని అనేక గ్రామాలలో వర్షాలు లేక వ్యవసాయం ముందుకు సాగక రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ పంట కాలం ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. తొలకరి జల్లులను నమ్ముకొని వేసిన విత్తనాలు మొలకెత్తలేదు. మొలకెత్తిన మొక్కలు ఎండలకు వాడిపోతున్నాయి. ఇక కొత్తగా విత్తనాలు వేసేందుకు భూమిలో పదును లేదు. కాగా దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు వర్షం ఎప్పుడు పడుతుందా.. విత్తనాలు ఎప్పు డు వేద్దామా అని ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాకాలంలో ఎంత త్వరగా విత్తనాలు వేస్తే.. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల బారిన పడకుండా, పంటలు చేతికి వస్తాయని రైతుల నమ్మకం. అందుకోసమే జూన్ నెల ప్రారంభం నుంచే విత్తనాలు వేస్తారు. ఈసారి కాస్త ముందుగానే వర్షాలు కురియడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. జూన్‌కి ముందే దుక్కులు దున్ని తమ వ్యవసాయ క్షేత్రాలను సిద్ధం చేసుకున్న రైతులు ఎప్పటిలాగే పత్తి విత్తనాలు వేసుకున్నారు,. అంతలోనే వర్షం మొఖం చాటేయడంతో విత్తనాలను పురుగులు తినేస్తున్నాయి. అక్కడక్కడ కురిసిన వర్షానికి పత్తి మొలకలు వచ్చినా నీటి లభ్యత లేక ఆ మొక్కలు కూడా ఎండిపోయిన పరిస్థితి. కొన్ని చోట్ల నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రం తమ పత్తి మొక్కలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికంగా వర్షం పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు రైతులు. ఎప్పుడు వర్షాలు కురుస్తాయోనని రైతులు ఎదురుచూస్తున్నారు,




## ఇంధనం వాడకుండానే వాహనాల తరలింపు

**• మారుతి సుజుకి మానేసర్ ఫెసిలిటీలో అభివృద్ధి**

**జనంసాక్షి:** గ్రీన్ లాజిస్టిక్స్, సమర్థవంతమైన వెహికల్ డిస్పాచ్ కోసం మారుతి సుజుకి తన మానేసర్ ఫెసిలిటీలో భారతదేశపు అతిపెద్ద ఆటోమొబైల్ ఇన్-ప్లాంట్ రైల్వే సైడింగ్‌ను ప్రారంభించింది. లాజిస్టిక్స్‌లో కార్బన్ ఉద్గారాలను, శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించడం, రహదారి రద్దీని కట్టడి చేయడం ఇన్-ప్లాంట్ రైల్వే సైడింగ్ లక్ష్యంగా పెట్టుకుంది. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా హరియాణా ఆర్బిటల్ రైల్ కారిడార్ (హెచ్ఓఆర్సీ)తో భాగస్వామ్యం ఏర్పరుచుకొని మారుతి సుజుకి ఈ సదుపాయాన్ని సోనిపట్ నుంచి పల్వాల్ వరకు 126 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసింది. ఈ సదుపాయాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, హరియాణా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు మల్టీ మోడల్ కనెక్టివిటీకి గేమ్ ఛేంజర్ అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రశంసించారు. సమర్థవంతమైన ఆటోమొబైల్ రవాణాలో కొత్త ఆవిష్కరణలు చేస్తూ, గ్రీన్ లాజిస్టిక్స్‌లో మారుతి సుజుకి ఆవిష్కరణలు చేస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీదారుగా మారుతి సుజుకి పర్యావరణ ప్రభావాన్ని తగ్గించేందుకు దాని సరఫరా గొలుసును ఆప్టిమైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త రైల్వే సైడింగ్ వాహనాల డిస్పాచ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని కంపెనీ భావిస్తుంది.

# యుద్ధభయంలో సూచీలు

**• 24,900 దిగువకు నిఫ్టీ**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం మరింత తీవ్ర రూపం దాల్చనుందనే సంకేతాలు ఇందుకు కారణమయ్యాయి. టెహ్రాన్‌ను ఖాళీ చేయాలని పౌరులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించడం ఇందుకు నేపథ్యం. ఇరు దేశాల మధ్య యుద్ధం ప్రాంతీయ పోరుకు దారితీయొచ్చన్న భయాలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు ధరలు కూడా పెరగడంతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్ 200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,900 దిగువన ముగిసింది. సెన్సెక్స్



ఉదయం 81,869.47 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,796.15) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,427.01 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. 212 పాయింట్ల నష్టంతో 81,583.30 వద్ద ముగిసింది. నిఫ్టీ 93.10 పాయింట్ల నష్టంతో 24,853.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.24గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, సన్‌ఫార్మా, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.28 డాలర్లవద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3405 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## రేపటి కోసం ఏం చేస్తానో తెలుసా..?

**ఎక్స్ వేదికగా రాబర్ట్ కియోసాకి పోస్ట్**

రిచ్‌డాడ్ పూర్‌డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి ప్రతిఒక్కరి భవిష్యత్తు కోసం ఉన్నతమైన ఆలోచనలు ఎప్పుడు చేయాలో తెలిపారు. ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఈమేరకు కొన్ని ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. దాంతో ఈ పోస్ట్ కాస్తా వివిధ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో వైరల్‌గా మారింది. ఎక్స్ వేదిక రాబర్ట్



కియోసాకి తెలిపిన పోస్ట్‌లో..'మీ భవిష్యత్తు ఈ రోజే నిర్ణయించబడుతుంది. మరో రకంగా చెప్పాలంటే ఈ రోజు మీ జీవితంలో అత్యంత ముఖ్యమైన రోజు. దయచేసి దాన్ని వృథా చేయకండి. ఈ రోజు నేను మరింత బిట్ కాయిన్ కొనుగోలు చేస్తున్నాను. దాంతోపాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి కొత్త పుస్తకంపై పనిచేస్తున్నాను. ఈ రోజు మీరు మీ భవిష్యత్తు కోసం ఏమి చేస్తున్నారు..? దయచేసి మీ ఈ రోజును గొప్ప రోజుగా మలుచుకోండి. జాగ్రత్త' అని రాసుకొచ్చారు.

## జియో బంపర్ ఆఫర్

**కొత్త సిమ్ తీసుకునేవారికి**




కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం రూ.349 తో యూజర్లు ఈ ప్యాక్‌ను పొందవచ్చని కంపెనీ తెలిపింది. కొత్తగా సిమ్ కొనుగోలు చేసే యూజర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ప్యాక్ డిజిటల్ యుటిలిటీ, కస్టమర్ల అనుభవాన్ని పెంచే లక్ష్యంతో కొన్ని ప్రయోజనాలను అందిస్తుంది.
జియో స్టార్టర్ ప్యాక్ ప్రయోజనాలు..
5%+నెట్‌వర్క్‌లో 28 రోజుల పాటు అపరిమిత సేవలు వినియోగించుకోవచ్చు. 50 రోజుల ఉచిత జియోఫైబర్/ఎయిర్‌ఫైబర్ ట్రయల్ కనెక్షన్ (టీవీ ం వైఫై ం %యాు% యాప్‌లు) పొందవచ్చు. 50 జీబీ ఉచిత జియో ఏఐ క్లౌడ్ స్టోరేజీ పొందవచ్చు. క్వాలిటీతో టీవీ / మొబైల్‌లో 90 రోజుల పాటు ఉచిత జియో హాట్‌స్టార్ వీక్షించవచ్చు. ఈ ప్రయోజనాలను ఒకే ఆఫర్‌లో అందించడం ద్వారా కొత్త వినియోగదారులకు డిజిటల్ అనుభవాన్ని సులభతరం చేయడం జియో లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలాఉండగా, ఏప్రిల్ 2025కి విడుదలైన ట్రాయ్ నివేదిక ప్రకారం.. అత్యంత పోటీ ఉన్న వైర్‌లెస్ (మొబైల్) విభాగంలో అధికంగా సబ్‌స్క్రైబర్లను జోడించింది. జియో 95,310 కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి మార్చి 2025లో 3,17,76,074 ఉన్న మొత్తం వినియోగదారులను ఏప్రిల్ 2025లో 3,18,71,384కి పెంచుకుంది.



# మేలో మందగమనమే..

**• స్వల్పంగా తగ్గిన వస్తు ఎగుమతులు**

న్యూఢిల్లీ: వరుసగా రెండు నెలల పాటు సానుకూల వృద్ధిని నమోదు చేసిన వస్తు ఎగుమతులు మే నెలలో స్వల్పంగా క్షీణించాయి. మొత్తం 38.73 బిలియన్ డాలర్ల ఎగుమతులు (రూ.3.29 లక్షల కోట్లు) నమోదయ్యాయి. అంతర్జాతీయంగా పెట్రోలియం ధరలు తగ్గడమే ఎగుమతుల విలువ తగ్గడానికి దారితీసినట్టు తెలుస్తోంది. మే నెలలో వాణిజ్య లోటు 21.88 బిలియన్ డాలర్లకు (రూ.1.86 లక్షల కోట్లు) పరిమితమైంది. ఇక మే నెలలో వస్తు దిగుమతులు సైతం క్రితం ఏడాది ఇదే నెలతో పోల్చి చూస్తే 1.7 శాతం తగ్గి 60.61 బిలియన్ డాలర్లుగా (రూ.5.15 లక్షల కోట్లు) ఉన్నట్టు ప్రభుత్వం విడుదల చేసిన డేటా స్పష్టం చేసింది. బంగారం, ముడి చమురు దిగుమతులు క్షీణించడం మొత్తం మీద దిగుమతులు తగ్గేందుకు సానుకూలించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలలు (ఏప్రిల్-మే) కలిపి చూస్తే వస్తు ఎగుమతులు క్రితం ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల కంటే 3.11 శాతం అధికంగా 77.19 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇదే కాలంలో దిగుమతులు సైతం 8 శాతం పెరిగి 125.52 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్య లోటు 48.33 బిలియన్ డాలర్లుగా ఉంది. అంతర్జాతీయంగా అనిశ్చితులు పెరగడం, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు ఎగుమతులు తగ్గడానికి కారణమని తెలుస్తోంది. తాజాగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఎగుమతుల పరంగా ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందన్న దానిపై కేంద్ర వాణిజ్య శాఖ ఈ వారంలోనే అంతర్ మంత్రిత్వ శాఖ సమావేశం నిర్వహించనుంది. మే నెలో సేవల ఎగుమతులు 33 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2024 మే నెలలో ఇవి 29.61 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సేవల దిగుతులు సైతం మే నెలలో 17.14 బిలియన్ డాలర్లకు పెరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో ఇవి 16.88 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

**సవాళ్ల మధ్య మెరుగైన పనితీరు**

అంతర్జాతీయంగా ఎన్నో అనిశ్చితులు నెలకొన్న తరుణంలోనూ ఏప్రిల్, మే నెలల్లో ఎగుమతుల పరంగా భారత్ మెరుగైన పనితీరు చూపించినట్టు కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ తెలిపారు. వాణిజ్యానికి సంబంధించి విధానపరమైన అనిశ్చితులు, పలు దేశాల మధ్య ఘర్షణలను ప్రస్తావించారు. బ్రిటన్, ఈయూ, యూఎస్‌లతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల దిశగా వాణిజ్య శాఖ చురుగ్గా పనిచేస్తున్నట్టు తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులను ఎగుమతిదారులు సర్దుబాటు చేసుకుంటున్నట్టు భారత ఎగుమతిదారుల సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) ప్రెసిడెంట్ ఎస్‌సీ రల్హాన్ పేర్కొన్నారు.

**ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రయ్..**

బియ్యం, ఐరన్‌ఓర్, రత్నాభరణాలు, ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ ఉత్పత్తులు దిగుమతులు క్షీణించడానికి దారితీశాయి. ముఖ్యంగా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు మే నెలలో 30 శాతం తగ్గి 5.6 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ముడి చమురు దిగుమతులు 26 శాతం తగ్గి 14.75 బిలియన్ డాలర్లు, బంగారం దిగుమతులు 12.6 శాతం తగ్గి 2.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. తేయాకు, కాఫీ, దినుసులు, రెడీమేడ్ వస్త్రాలు, కెమికల్స్, సముద్ర ఉత్పత్తులు, ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు సానుకూలంగా నమోదయ్యాయి. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ఎగుమతులు 54 శాతం పెరిగి 45.7 బిలియన్ డాలర్లకు చేరాయి.

**గుడ్ల ధరలు**

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.10 | ₹ 5.12 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| ₹ 92,000 | ₹ 1,00,370 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,20,000

# టెక్ కంపెనీల్లో ఇక కోతలే..

**నిర్ణయం బాధాకరమైనా తప్పదు • త్వరలో వందలో 20 మంది ఉద్యోగుల తొలగింపు**

**టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత పెరుగుతోంది. ఇప్పటికే చాలా మందికి లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్ కంపెనీ జులైలో మరింత మందిని తొలగించాలని యోచిస్తోంది. ఈసారి తొలగింపులు సంస్థ ఫ్యాక్టరీ కార్మికులు 15 నుంచి 20 శాతం మందిని ప్రభావితం చేస్తాయని తెలుస్తోంది. కొత్త సీఈఓ లిప్-బు టాన్ మార్చిలో బాధ్యతలు స్వీకరించిన తరువాత సంస్థ త్వరలో భారీగా శ్రామిక శక్తిని తగ్గించుకోవాలని చూస్తుంది. రాబోయే కోతలు ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులను ప్రభావితం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.**

ముఖ్యంగా ఇంటెల్ ఫౌండ్రీ కార్యకలాపాలతో సంబంధం ఉన్నవారిపై దీని ప్రభావం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. కంపెనీ విడుదల చేసిన అంతర్గత మెమో ప్రకారం ఇంటెల్‌లో కొత్త విడత తొలగింపులు జులై మధ్యలో ప్రారంభమై నెలాఖరు నాటికి ముగిసే అవకాశం ఉంది. ఇంటెల్ చిప్ మ్యానుఫ్యాక్చరింగ్ చీఫ్ నాగ చంద్రశేఖరన్ తెలిపిన వివరాల ప్రకారం.. 'ఈ నిర్ణయం చాలా బాధాకరమైనది. కానీ పరిశ్రమ సవాళ్ల ను పరిష్కరించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతో అవసరం' అని చెప్పారు. ఉద్యోగుల తగ్గింపు శాతంపై ఇంటెల్ నేరుగా వ్యాఖ్యానించనప్పటికీ ఉద్యోగులను 'జాగ్రత్తగా, గౌరవంతో' చూస్తామని కంపెనీ పేర్కొంది. వినియోగదారుల అవసరాలకు మెరుగ్గా స్పందించడానికి ఇంజినీరింగ్ బృందాలను శక్తివంతం చేయడానికి విస్తృత ప్రయత్నంలో భాగంగా




ఈ మార్పులు ఉన్నాయని తెలిపింది. గణనీయమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలో ఇంటెల్ ఉద్యోగుల తొలగింపు నిర్ణయాన్ని ప్రకటించింది. పీసీ, డేటా సెంటర్ మార్కెట్లలో పెరుగుతున్న పోటీ వల్ల కంపెనీ కాస్త వెనుకబడుతుందనే వాదనలున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో కూడా అవకాశాలను అందిపుచ్చుకోవడంలేదనే అభిప్రాయాలున్నాయి. ఇంటెల్ 2024లో 15,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందులో ఒరెగాన్‌లో 3,000 మంది ఉన్నారు. రాబోయే తొలగింపులు ప్రపంచవ్యాప్తంగా ఇంటెల్ కర్మాగారాలపై ప్రభావం చూపనుండగా, సుమారు 20,000 మంది కార్మికులున్న ఒరెగాన్‌లో గట్టిదెబ్బ పడే అవకాశం ఉంది. పెట్టుబడి ప్రాధాన్యతలు, నైపుణ్య మదింపుల ఆధారంగా కోతలకు సిద్ధం కావాలని కంపెనీ ఇప్పటికే విభాగాలను నోటీపై చేసింది. ఉన్నత యాజమాన్యం అందించిన చట్రంలోనే తొలగింపులను అమలు చేసే విచక్షణాధికారాన్ని ఆయా విభాగాధిపతులకు ఇచ్చినట్లు తెలిసింది.

## ప్రభుత్వ బ్యాంకు సారథులతో త్వరలో మంత్రి భేటీ



ప్రభుత్వరంగ బ్యాంక్‌ల చీఫ్‌లతో ఈ నెల 27న ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ భేటీ కానున్నారు. బ్యాంకుల పనితీరుతో పాటు పలు ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బ్యాంకుల లక్ష్యాలపైనా చర్చ జరుగుతుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆర్‌బీఐ ఈ నెల మొదట్లో రెపో రేటును అర శాతం తగ్గించిన తర్వాత ఆర్థిక మంత్రి బ్యాంక్‌లతో నిర్వహిస్తున్న మొదటి సమీక్ష కావడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. జీడీపీ వృద్ధి నాలుగేళ్ల కనిష్ట స్థాయి 6.5 శాతానికి తగ్గడంతో ఆర్థిక వృద్ధికి మద్దతుగా ఉత్పాదక రంగాలకు రుణ వితరణ పెంచాలని ఆర్థిక మంత్రి ఈ సమావేశంలో బ్యాంక్‌లను కోరే అవకాశాలున్నట్టు తెలిపాయి. కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం ముద్రా, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల పరంగా పురోగతిని మంత్రి సమీక్షించనున్నట్టు వెల్లడించాయి. గత ఆర్థిక సంవత్సరంలో 12 ప్రభుత్వరంగ బ్యాంక్‌ల లాభం అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 26 శాతం పెరిగి రూ.1.78 లక్షల కోట్లకు చేరడం గమనార్హం.


**ఉక్రెయిన్‌పై రష్యా**

## క్షిపణి దాడి..

అపార్ట్‌మెంట్లు ధ్వంసమయ్యాయని తెలిపారు. ఇప్పటికే 14 మంది మృతి చెందినట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేకమంది ప్రజలు చిక్కుకున్నారని.. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఘటనా స్థలాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ దాడిలో ఓ అమెరికా పౌరుడు కూడా మరణించినట్లు వెల్లడించారు. రష్యా ప్రయోగించిన పలు డ్రోన్లను ఉక్రెయిన్ వైమానిక రక్షణ దళాలు కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. అయితే డ్రోన్ల శిథిలాలు పడడంతో కీవ్‌లోని పలు ప్రాంతాల్లో మంటలు చెలరేగాయన్నారు. కాగా కెనడాలో జరుగుతున్న "జీ7 సదస్సు" కు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హాజరవ్వనున్నారు. కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ రష్యా వరుసగా ఉక్రెయిన్‌పై అతిపెద్ద వైమానిక దాడులకు పాల్పడుతోంది. ఇటీవల ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా 69 క్షిపణులు, 298 డ్రోన్లను ప్రయోగించినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో 80 నివాస భవనాలు సైతం ధ్వంసమయ్యాయి. ఇరాన్ రూపొందించిన షాహెద్ డ్రోన్లను ఉక్రెయిన్‌పై రష్యా ప్రయోగించినట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధాన్ని ఆపడానికి రష్యాపై ఒత్తిడి పెంచాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా, పశ్చిమదేశాలను కోరారు.

## టెలికాం రంగంలోకి డొనాల్డ్ ట్రంప్!

**ఫోన్, టెలికాం నెట్‌వర్క్‌ల ట్రేడ్‌మార్క్‌కు దరఖాస్తు**




న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఆయన మద్దతుదారులు రెడ్ టోపీలను మాత్రమే కాదు..ఇక నుంచి పసిడి వర్ణపు ఫోన్లను కూడా క్యారీ చేయనున్నారు. ఎందుకంటే ట్రంప్ ఇప్పుడు టెలికాం రంగంపై దృష్టి సారించారు. కొత్త ఫోన్ బ్రాండ్‌తోపాటు ఒక నెట్‌వర్క్‌నే ఏర్పాటు చేయాలనే ప్రణాళికలో ఉన్నారు. ఆయన ట్రేడ్‌మార్క్‌లను నిర్వహించే కంపెనీ డీటీటీఎమ్ ఆపరేషన్స్ ఎల్ఎల్‌సీ రెండు ట్రేడ్ మార్క్‌లకోసం యునైటెడ్ స్టేట్స్ పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకుంది. అందులో ట్రంప్ బ్రాండ్ మొబైల్‌ఫోన్, టెలికాం నెట్‌వర్క్ ఉన్నట్లు తెలుస్తోంది. జూన్ 12న ట్రంప్, టీ1 పేర్లపై పేటెంట్ కోరినట్లు తెలుస్తోంది. దరఖాస్తు పత్రాల ప్రకారం.. మొబైల్ ఫోన్లు, ఫోన్‌కేసులు, బ్యాటరీ ఛార్జర్లు, వైర్‌లెస్ టెలికాం సేవలు, ట్రంప్ బ్రాండ్‌తో రీటైల్ దుకాణాలు ప్రారంభించే ప్రణాళికలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ఊతమిస్తూ ట్రంప్ వ్యాపారాలను నిర్వహించే ఆయన కుమారుడు ఎరిక్ ట్రంప్ ఓ ప్రకటన చేశారు. ట్రంప్ మొబైల్ అనే కొత్త వెంచర్ అమెరికాలో తయారయ్యే ఫోన్లను విక్రయిస్తుందని, కాల్ సెంటర్‌కూడా నిర్వహిస్తుందని వెల్లడించారు. ఆగస్టులో అందుబాటులోకి వచ్చే టీ1 ఫోన్ బంగారు రంగులో ఉంటుందని, అయితే దీనిని మరో కంపెనీ తయారు చేస్తుందని ట్రంప్ కుటుంబ సంస్థ తెలిపింది. మరిన్ని వివరాలను వెల్లడించలేదు.

## మోదీ సైప్రస్ యాత్ర...తుర్కియేకు గట్టి హెచ్చరిక!

ప్రపంచ దేశాల్లో మనవారెవరు, పరాయివారెవరు అన్నదానిపై ఆపరేషన్ సిందూర్‌తో భారత్‌కు బాగా స్పష్టత వచ్చింది. ముఖ్యంగా తుర్కియే నైజం పూర్తిస్థాయిలో బయటపడింది. అప్పట్లో భూకంపంతో కకావికలమైన వేళ అందరికంటే ముందుగా స్పందించి అన్నివిధాలైన సాయం పంపి ఆదుకున్న భారత్ పట్ల సిందూర్ వేళ తుర్కియే అక్షరాలా విషం కక్కింది. పాకిస్తాన్‌కు డ్రోన్లతో పాటు అన్నివిధాలా సాయుధ సాయం చేసి మనపట్ల కృతఘ్నత ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్ తర్వాత తన తొలి విదేశీ పర్యటనకు అనూహ్యంగా సైప్రస్‌ను ఎంచుకోవడం ఆశ్చర్యపరిచింది. ఇది యాదృచ్ఛికమేమీ కాదని విదేశాంగ నిపుణులు అంటున్నారు. ఈ చర్య ద్వారా తుర్కియేకు గట్టి సందేశమే ఇచ్చారని విశ్లేషిస్తున్నారు. ఆదివారం మోదీ సైప్రస్‌లో పర్యటించారు. ఒక భారత ప్రధాని ఆ దేశానికి వెళ్లడం 23 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. ఈ ఎంపిక వెనక పలు భౌగోళిక, రాజకీయ ప్రాథమ్యాలు దాగున్నాయి. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు మోదీ ఈ యాత్ర చేపట్టారు. అంతేగాక విమానాశ్రయంలో మోదీని ఆయన స్వయంగా స్వాగతించారు. సైప్రస్ అత్యున్నత పురస్కారంతో గౌరవించారు. తద్వారా భారత్‌తో మైత్రీ బంధానికి తాము అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్టు స్పష్టం చేశారు. మోదీ ఆయనతో ద్వైపాక్షిక చర్చలు జరపడమే గాక వ్యాపార దిగ్గజాల సదస్సులో కూడా పాల్గొన్నారు. ప్రధాని సైప్రస్ యాత్రకు పలు రకాలుగా ప్రాధాన్యముంది. కశ్మీర్ విషయంలో



తుర్కియే తొలి నుంచీ పాక్‌కు మద్దతిస్తూ వస్తోంది. ఇక ఇరుదేశాల మధ్య ఘర్షణలు తలెత్తితే తను ఎటువైపో సిందూర్ వేళ కుండబద్దలు కొట్టింది. ఉగ్రవాదం పట్ల కూడా దానిది తొలినుంచీ మెతక వైఖరే. కానీ సైప్రస్ అలా కాదు. కశ్మీర్ విషయంలో ఎప్పుడూ భారత్‌కు మద్దతుగా ఉంటూ వస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలించాల్సిందేనన్న మన వైఖరికి మొదటినుంచీ పూర్తిగా దన్నుగా నిలిచింది. పహల్గాం ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించింది. అంతేగాక పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదాన్ని యూరోపియన్ యూనియన్ వేదికపై ఎండగడతానని హామీ ఇచ్చింది. ఈ విషయమై ఈయూ దేశాల నుంచి మనకు మద్దతు కూడగట్టింది. 2026లో ఈయూ సారథ్య బాధ్యతలు కూడా చేపట్టనుంది. ఈ నేపథ్యంలో సైప్రస్ మద్దతు భారత్‌కు చాలా కీలకం. అంతేగాక ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని ఎప్పటినుంచో కోరుతోంది. భారత్-అమెరికా పౌర అణు ఒప్పందానికి కూడా మద్దతుదారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్‌కు సైప్రస్ పూర్తిగా నమ్మదగ్గ మిత్రుడని విదేశాంగ శాఖ పేర్కొనడంలో అంతరార్థం కూడా అదే. పహల్గాం నేపథ్యంలో ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తోడు నిలిచిన మిత్ర దేశాలకు కృతజ్ఞత తెలిపేందుకు తాజా మూడు దేశాల పర్యటన చక్కని అవకాశమని మోదీ ప్రకటించారు కూడా. వీటికి తోడు తుర్కియేతో సైప్రస్‌కు నడుమ పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వాటి నడుమ విభేదాలు ఈనాటివి కావు. సైప్రస్‌ను ఆక్రమించాలని గ్రీస్ ఎప్పటినుంచో ప్రయత్నిస్తోంది. 1974లో అక్కడి ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు గ్రీస్ పూర్తిగా సహకరించింది. అదే అదనుగా తుర్కియే మరోవైపు నుంచి సైప్రస్‌పై దండెత్తింది. నాడు ఆక్రమించిన భూభాగాల నుంచి నేటికీ వైదొలగలేదు. అంతేగాక మోదీ పర్యటన సందర్భంలో వర్తక, ఇంధన తదితర రంగాల్లో భారత్‌తో సైప్రస్ కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. దీనికి తోడు భారత్-పశ్చిమాసియా-యూరప్ ఆర్థిక కారిడార్‌లో భౌగోళికంగా సైప్రస్ అత్యంత వ్యూహాత్మక స్థానంలో ఉంది. ఆ దేశంలో అతి పెద్ద బ్యాంకుల్లో ఒకటైన యూరో బ్యాంక్ ముంబైలో ప్రాతినిధ్య కార్యాలయం ఏర్పాటు చేయనుంది. సానుకూల పన్నుల వ్యవస్థ, అద్భుతమైన ఆర్థిక సేవల రంగం, బాగా అభివృద్ధి చెందిన షిప్పింగ్ రంగం మనకు వర్తకపరంగా బాగా అనుకూలించే విషయాలు. తూర్పు మధ్యధరా ప్రాంతంలో సహజ వాయువు వెలికితీత ప్రాజెక్టుల్లో సైప్రస్ కీలక భాగస్వామి కూడా.

సంకల్పం ఉంటే ఏది అసాధ్యం కాదు. పుట్టుకతోనే అంగవైకల్యం ఉన్నా.. ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చనే ఆత్మవిశ్వాసంతో ఆమె అంగవైకల్యాన్ని జయించింది. ధైర్యంతో ముందడుగు వేస్తే అంగవైకల్యం వెనకడుగు వేస్తోంది. సమాజం వేసే నిందలు, ఆరోపణలు పట్టించుకోకండా పనిచేస్తే నేడు కాకపోతే రేపైనా విజయం తథ్యం అని నమ్మిన మహిళా అత్యున్నతమైన పదవిని చేపట్టారు. పదవిలోకి వచ్చిన తర్వాత కూడా సమాజ సేవే ధ్యేయంగా మందుడుగు వేస్తున్నారు. తన వైకల్యాన్ని దాటే క్రమంలో అనేక కష్టాలు పడినా ప్రస్తుతం సాధించిన ప్రగతి పలువురి ప్రశంసలు అందుకుంటుంది సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ధర్మాపూర్‌కు చెందిన మఠం మౌనిక.

కుటుంబ నేపథ్యంలో...

# ఆలోచనల ఆచరణ ఆమె

## వైకల్యాన్ని జయించి.. నిలబడింది



### ప్రముఖుల ప్రశంసలు :

అంగవైకల్యం ఉన్నప్పటికీ చదువులో ప్రతిభ కనబరుస్తున్న మఠం మౌనికకు ప్రముఖులు ప్రశంసించారు. గతంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రోనాల్డ్ రోస్, హనుమంతరావు, అదనపు కలెక్టర్ నిఖిలతో పాట ప్రముఖ ప్రఖ్యాత గాయని గాన కోకిల ఎస్.జానకి మౌనికను ప్రశంసించి సత్కరించారు.



మౌనిక వాళ్ల అమ్మ మఠం బసమ్మ నాన్న మఠం రాచయ్య స్వామి. బసమ్మ గృహిణి. తండ్రి రోడ్డు పక్కనే తోపుడు బండి ఇడ్లీ బండి పెట్టుకొని కుటుంబ పోషణను సాగిస్తున్నాడు. మౌనికకు తమ్ముడు మఠం రేవపయ్య స్వామి ఉన్నారు. ఇతను కూడా అంగవైక్యలా బాధితుడే. కానీ అక్కడ ఇచ్చిన మనోధైర్యంతో ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్య విద్యానికేతన్ పాఠశాల, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, ఉస్మానియా పీజీ ఆర్. ఆర్. దూర విద్య ద్వారా పీజీ,సెట్,నెట్(జె.ఆర్.ఎఫ్),పిహెచ్.డీ, టీఎస్పీఎస్సీ ద్వారా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ (తెలుగు సబ్జెక్ట్) 2025 మార్చి 13న ఉద్యోగంలో చేరాడు.

- అటు ఉద్యోగం.. ఇటు కుటుంబ భారం
- కుంగిపోకుండా ఆత్మస్థైర్యాన్ని పెంచుకుంది
- ప్రతిభకు అంగవైకల్యమే చిన్నబోయింది
- సమాజంలో ఎందరికో ఆదర్శం మౌనిక

**ఎందరికో స్ఫూర్తి**

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 15(జనంసాక్షి)

కుటుంబంలో ఇద్దరు బిడ్డలకు అంగవైకల్యాన్ని మిగిల్చింది. వారిని బాగు చేసుకునేందుకు ఆ తల్లిదండ్రులు చేసిన ప్రయత్నాలు వర్ణనాతీతం. ఎన్నో ప్రయత్నాల ఫలితంగా చివరకు మఠం మౌనిక వైకల్యాన్ని జయించి సమాజంలో నిలబడింది. అవయవా లు అన్నీ ఉన్నా చదువుల పట్ల మక్కువ చూపని ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది. మిగిలిన వారికి ఏ మాత్రం తీసిపోకుండా అందరిలోనూ తన ప్రత్యేకతను నిరూపించు కుంది మఠం మౌనిక. తన ప్రతిభ ఆధారంగా ఉన్నత చదువుల పై మరింత దృష్టి సారించింది. చదువునే తన అస్త్రంగా మలుచు కుంది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఉన్నత చదువులే లక్ష్యంగా ముందుకు అడుగులు వేసింది. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, తన శరీరం సహకరించకపోయినా తల్లిదం డ్రులు ఇస్తున్న ప్రోత్సాహంతో ఎన్నో అద్భుతాలు చేసింది. నిలబడటమే కాదు ఇప్పుడు విజయపథంలో దూసుకుపోతుంది. అంగవైక ల్యాన్ని జయించి తనకు నచ్చిన రంగంలో రాణిస్తోంది. ఆమె విజయాలను చూసి వైకల్యమే చినబోయింది. తనలాంటి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది.

**విధి విధించిన కష్టాలు..**

నేను, తమ్ముడు కండర క్షీణత అనే జన్యు పరమైన డీజీనరేటివ్ వ్యాధితో తీవ్ర వైకల్యం తో పోరాడుతూ ఉన్నారు. చిన్నప్పటి నుండి ఇప్పటి వరకు కూడా మా రోజువారీ పనుల కు కూడా వారి తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉన్నారు. చిన్నప్పుడే వారు సంగారెడ్డి పట్టణానికి వలస వచ్చారు. విద్యాభ్యాసం అంతా కూడా సంగారెడ్డి లోనే జరిగింది. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్య శాంతి నగర్ లోని విద్యానికేతన్ పాఠశాలలోను, ఇంటర్ శ్రీతేజ జూనియర్ కాలేజీ, ఎల్లెంకి డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తవ్వగానే 2012 లో గ్రూప్4 నోటిఫికేషన్ ద్వారా ఎంపికై సంగారెడ్డి కలెక్టరేట్ లోని రెవెన్యూ డిపార్టుమెంటులో 2013 నుండి 2019 వరకు జూనియర్ సహాయకురాలిగా విధులు నిర్వహిస్తూనే ఉస్మానియా పీజీ.ఆర్.ఆర్ కళాశాలలో దూరవిద్య ద్వారా పీజీ పూర్తి చేశారు.



**దయ చూపండి : మౌనిక..**

సెట్ అర్హతతో పాటు, నెట్ జెఆర్ఎఫ్ 3 సార్లు అర్హత పొందాను. 2017లో గురుకుల డిగ్రీ లెక్చరర్ నోటిఫికేషన్ ద్వారా ఎంపికై 2019 నుండి సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేర మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నాను. కొన్ని నెలలు నేను నేరుగా తరగతు లు తీసుకున్నాను. కోవిడ్ సమయం లో మా ఇంట్లో అందరం కోవిడ్‌తో పోరాడి బయటపడ్డాము. కానీ తర్వాత శరీరం మరింత బలహీనంగా అవ్వడం వల్ల సెక్రెటరీ యొక్క ప్రత్యేక అనుమతి, కళాశాల సిబ్బంది, విద్యార్థుల యొక్క సహకారంతో 2020 నుండి ఇంటి వద్ద నుండే అంతర్జాల తరగతులు తీసుకోవడం జరుగుతుంది. తాను ఆన్‌లైన్ విధానంలో కాకుండా తప్పనిసరిగా కళాశాలకు వచ్చి విద్యబోధన చేయాలని నోటిసులు రావడం జరిగింది. మా తల్లిదండ్రులు వయోభారం అనారోగ్య సమస్యలతో పోరాడుతూ ఉన్నా కూడా ఇప్పటికీ వారు తల్లిదండ్రులపై ఆధార పడవలసి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని తపై దయ చూపాలని పై ఉన్నతాధికారులను కోరుతున్నాను. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడ్డాను. తనను అంతర్జాల విధానంలోనే తరగతులను తీసుకునే విధంగా విద్యాశాఖ చూడాలి. అలాగే తన నియోజకవర్గ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తనపై దయ చూపి అంతర్జాల తరగతులు తీసుకోవడానికి అవకాశం ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నా..



# పెన్ పహాడ్ పిహెచ్‌సిలో సమగ్ర విచారణ

**డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కోటి రత్నం**



**పెన్ పహాడ్, జూన్ 17 (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎంలు ఇరువురు గొడవ పడి డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఘటనలో భాగంగా ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిఎంహెచ్ఓ ఆఫీసర్ డాక్టర్ కోటి రత్నం సమగ్ర విచారణ చేపట్టారు. ఏఎన్ఎంల రిజిస్టర్లు తనకి చేశారు. ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంల దగ్గర డీటెయిల్స్ తీసుకుని, ఇద్దరు హెచ్ఈఓలు ఇద్దరు, హెచ్ఎస్లు, పిహెచ్ఎన్‌ల నుండి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు, ఆర్థిక లావాదేవీలు బ్యాంకు అకౌంట్లు డీటెయిల్స్ తీసుకొని డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో ఈరోజు సబ్మిట్ చేస్తామని డాక్టర్ కోటి రత్నం తెలిపారు . అదేవిధంగా మండలంలోని గ్రామాలలో జూన్ 16 నుండి జూలై 31 వరకు పంచాయతీ కార్యదర్శిలు లాక్ బుక్ మైంటైన్స్ చేయాలి డ్రింకింగ్ వాటర్ పరిసరాల పరిశుభ్రత గురించి, అంగన్వాడి టీచర్లు స్కూల్ పిల్లలకు రోజు గుడ్డు పాలు పౌష్టికాహారం అందించాలి. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత, ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో విస్తృతంగా పాల్గొన్న సుడా చైర్మన్

- చర్లభూత్కూర్, దుబ్బపల్లి, చామనపల్లి, నగునూర్ బడిబాటలో పాల్గొన్న సుడా చైర్మన్
- అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ అందజేత

**కరీంనగర్ బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి) :** కరీంనగర్ రూరల్ మండలం చర్ల భూత్కూర్, దుబ్బపల్లి, చామన్ పల్లి, నగునూర్ గ్రామాల బడిబాట కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలోని కొత్తగా చేరిన విద్యార్థులు దాదాపు వంద మందికి స్వయంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. పాఠశాలల్లోని అందరు విద్యార్థులకు దాదాపు అయిదు వందల మందికి నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి వాతావరణం గాని భోదన గాని వేరే దగ్గర ఉండదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు గర్వంగా చెప్పుకోవాలని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకున్న వారు దాదాపు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించినవారేనని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలను పొందుతూ రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. చర్లభుత్కూర్, దుబ్బపల్లి, చామన్ పల్లి, నగునూర్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగానే ఉందని స్థానిక నాయకుల సహకారంతో పాటు ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలకోసం ప్రధానోపాధ్యాయులు సుడా చైర్మన్ కు విజ్ఞాపన



పత్రాలు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించడానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. చర్లభూత్కూర్ పాఠశాలలో ఈజీయస్ నిధులతో నూతన ప్రహరీ గోడ , గేటు నిర్మాణ పనులకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో రవీందర్, ఎంపిడివో సంజీవ రావు, కంరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, పెంచలా లక్ష్మన్ రావు, నరేష్ రెడ్డి, నారాయణ గౌడ్, స్వామి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, అల్వాలా శ్రీకాంత్, అల్వాలా ప్రశాంత్, జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య, రాజు, తాండ్ర లక్ష్మన్, శేఖర్, రాజేష్ కన్నా, అధ్యాపకులు బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపోలో రీచ్ హాస్పిటల్‌లో ఇక గ్యాస్ట్రో, లివర్ ప్రత్యేక చికిత్సల సేవలు

- ఎండోస్కోపిక్ ఆధునిక పద్ధతిలో జీర్ణ సంబంధిత రోగాలకు సమగ్ర పరిష్కారం
- హాస్పిటల్ ఏవో డాక్టర్ నాగ సతీష్ కుమార్

**కరీంనగర్ బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి) :** నగరంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థ అపోలో రీచ్ హాస్పిటల్‌లో మంగళవారం నూతనంగా గ్యాస్ట్రోఎంటరాలజీ, లివర్ డిసీజ్ విభాగం ఏర్పాటు చేశారని హాస్పిటల్ ఏవో డాక్టర్ నాగ సతీష్ కుమార్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజి డాక్టర్. పరమేశ్వర్ తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... అత్యాధునిక ఎండోస్కోపిక్ పరికరాలతో, జీర్ణ, ప్రేగు, లివర్ సంబంధిత రోగాలకు సమగ్ర చికిత్సలను అందించనున్నట్లు హాస్పిటల్ ఏవో డాక్టర్ నాగ సతీష్ కుమార్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజి డాక్టర్. పరమేశ్వర్ తెలిపారు. ఈ విభాగం ద్వారా గ్యాస్, పుల్ల త్రేన్పులు, కడుపుబ్బారం, కడుపు నొప్పి, మంట, ఛాతిలో ఇరుపు వంటి సాధారణ సమస్యల నుంచి కడుపు అల్సర్లు, క్యాన్సర్, లివర్ సిర్రోసిస్, పిత్తాశయ రాళ్లు, ప్రేగు గడ్డలు, పాంక్రియాటైటిస్ వంటి క్లిష్ట సమస్యల వరకు చికిత్స అందించనున్నారని తెలిపారు.

**అత్యాధునిక ఎండోస్కోపిక్ సేవలు :**

ఈ కేంద్రంలో ఎండోస్కోపి,కొలనోస్కోపి, బ్రాంకోస్కోపి, సిగ్మాయిడోస్కోపి, ఇఆర్సీపీ, ఎండోస్కోపిక్ ఫారిన్ బాడీ రిమూవల్, పాలిపెక్టమి, వారిషియల్ బ్యాండింగ్, స్ట్రిక్చర్ డైలటేషన్, స్టెంటింగ్ వంటి అత్యున్నత సేవలు అందుబాటులోకి వచ్చాయిని తెలిపారు. పొరపాటున మింగిన నాణెములు, బ్యాటరీస్, ఎముకలు, చేప ముక్కలు వంటి వస్తువులను శస్త్రచికిత్స లేకుండా ఎండోస్కోపి సాయంతో తొలగించే సదుపాయం కల్పించారు. అలాగే ప్రేగులో



గడ్డలను కోత లేకుండా తొలగించే అత్యాధునిక సాంకేతికతతో వైద్యం అందించనున్నాట్లు చేప్పారు. మలబద్దకం, అతివిరేచనాలు, పైల్స్, ఫిస్టులా, అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్స్ డిసీజ్గర్భధారణ సమయంలో కలిగే లివర్, గ్యాస్ట్రిక్ సమస్యలు, రక్తపు వాంతులు, విరేచనాలు, హెపటైటిస్ ఎ, బి, సి, డి, ఈ, మద్యపానంతో కలిగే లివర్ సమస్యలు, ఫ్యాటీ లివర్ సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. అపోలో రీచ్ హాస్పిటల్ లో 24 గంటల ఐసీయూ సేవలు, ఇన్‌పేషెంట్ రూమ్స్, ఫుల్ ఫ్లెడ్జ్ ల్యాబ్, ఫార్మసీ వంటి సౌకర్యాలు ఉన్నాయని, నిపుణులైన గ్యాస్ట్రో లివర్ సర్జన్స్ ఆధ్వర్యంలో సేవలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. జీర్ణ సంబంధిత సమస్యలు చిన్నవిగా అనిపించినా అవి తీవ్రమవుతాయని, ఇప్పుడున్న ఆధునిక వైద్య సదుపాయాలతో వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం వల్ల ఆరోగ్యపూరిత జీవితం సాధ్యమని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఇకపై హైదరాబాద్ వెళ్ళాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అత్యుత్తమ గ్యాస్ట్రో లివర్ చికిత్సలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో రిచ్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థినికి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

**కరీంనగర్ బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి) :** సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంతృప్తితోపాటు పలు విషయాలపట్ల పూర్తిగా అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని ప్రతిష్ఠాత్మక గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించుకోవడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళల పరిరక్షణ ముఖ్యంగా ప్రాచీన కాలంనాటి వైభవాన్ని, కట్టడాలను గురించి తెలుసుకోవా లని తద్వారా చరిత్రను తెలుసుకున్న వారవుతారని వారు చెప్పారు. నేడు చాలా మంది పలు కార్యకలాపాల నుండి ఎదురయ్యే ఒత్తిడిని అదిగమించడానికి పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని వారు సూచిస్తూ.. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధానిలోని ఎల్‌బి. స్టేడియంలో నిర్వహించి నటువంటి గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ పాఠశాలకు చెందినటువంటి బుక్క దీత్య, 5వ తరగతి, హైద్రాబాద్లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో సుమారు 2400 మందికి పైగా కళాకారులతో కలిసి పాల్గొని ప్రతిష్ఠాత్మక గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు కైవసం చేసుకోవడం చాలా చారిత్రాత్మక విజయమని, చిన్నారి ఇతరులకు ఆదర్శమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని, అత్యుత్తమ విజయ సాధించిన విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయా లను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలు పరిష్కరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని 1 వ వార్డు ఇల్చిపూర్ లో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టంను తీసుకువచ్చిందని ఈ భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోని భూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని చూచించారు.అలాగే భూభారతి రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవిన్యూ రికార్డ్ లను సరిచూసుకుని రెవిన్యూ భూభారతి చట్టం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని, అన్ని దరఖాస్తులను ఆన్లైన్‌లో పొందుపరిచలని తహసీల్దార్ జనార్దన్ ను ఆదేశించారు.




# కామారెడ్డి పోలీస్ శాఖ కొత్త లోగో ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17 (జనం సాక్షి) :** కామారెడ్డి పోలీస్ శాఖ కొత్త లోగో ఆవిష్కరించి. మార్పుకు నాంది పలికిన జిల్లా ఎస్పీపారదర్శకతతో ముందుకు సాగుతున్న కామారెడ్డి పోలీసింగ్ ప్రజల భద్రతే ధ్యేయం అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు.కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం కొత్త లోగోను ఆవిష్కరించారు. ఫియర్ లెస్ ఆల్వేస్. విజిలెన్స్ ఫరెవర్ అనే నినాదంతో రూపొందిన ఈ లోగో, పోలీసింగ్‌లో ధైర్యం, అప్రమత్తత, పారదర్శకతను ప్రతిబింబించడమే కాకుండా, పోలీసింగ్‌లో వస్తున్న మార్పుకు ప్రబలమైన ప్రతీకగా నిలుస్తోందిని. ఇందులో ప్రతిఫలించే నినాదం జిల్లా పోలీసుల నిబద్ధతను, కమిట్‌మెంట్‌ను స్పష్టంగా వ్యక్తపరుస్తోందన్నారు. ఈ లోగోను జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, అధికారిక పత్రాలు, సోషల్ మీడియా వేదికలలో అమలులోకి తీసుకురాబోతున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ లోగో కేవలం గుర్తింపు మాత్రమే కాదు, కామారెడ్డి పోలీస్ శాఖ నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతా భావం, న్యాయబద్ధమైన విధానాలను ప్రతిబింబిస్తుందని. పోలీసింగ్‌ను ప్రజలకు మరింత సమీపంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నామని,అని పేర్కొన్నారు.పారదర్శకతే మా బలం ధైర్యమే మా ఆయుధం అనే లక్ష్యంతో పోలీసులు వ్యవహరించాల్సిన దిశగా మార్గదర్శకాలు రూపొందించామని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి అధికారి శ్రద్ధగా, సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ప్రజల మద్దతుతో మరింత శక్తివంతమైన పోలీసింగ్‌ను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.



# జుక్కల్ అసెంబ్లీ అభివృద్ధికి సహకరించండి

**జిల్లా ఇంచార్జి మంత్రికి జుక్కల్ ఎమ్మెల్యే వినతి**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 17 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన ఇంచార్జి మంత్రిగా నియమింపబడ్డ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క)ను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని అయన శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జుక్కల్ నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్ రోడ్లకు అదనంగా నిధులను కేటాయించాలని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. తన విన్నపాన్ని విని మంత్రి సానుకూలంగా స్పందించినట్లు అయన వివరించారు.

# కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి అధికారులు స్వాధీనం

- శభాష్ అనిపించుకున్న మూడు శాఖల అధికారులు.
- మున్సిపల్ శాఖకు స్థలాన్ని అప్పగించేందుకు సన్నాహాలు.



**ఆర్మూర్, జూన్ 17 (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 63 నంబర్ జాతీయ రహదారి వెంట కబ్జాకు గురైన 82/2/1/1 నిజాంసాగర్ డిస్ట్రిబ్యూషన్ కాలువ స్థలంలో ఆక్రమణలను మూడు ప్రభుత్వ శాఖల అధికారులు మంగళవారం తొలగించారు. 50 కోట్ల పై చిలుకు విలువ చేసే ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకుని పట్టణ ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిజాంసాగర్ డిస్ట్రిబ్యూషన్ కాలువ నెంబర్ 82/2/1/1 చెందిన ప్రభుత్వ స్థలం ఒక ఎకరం 30 గుంటల స్థలానికి కొన్ని వారాల క్రితం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి కెనాల్ భూమి హద్దులు గుర్తించారు.ఒక ఎకరం 30 గుంటల ప్రభుత్వ భూమిలో గల అక్రమ నిర్మాణాలను ఆర్మూర్ తహశీల్దార్ సత్య నారాయణ,ఇరిగేషన్ డిఈ కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ రాజులు మంగళవారం జేసీబీ సహాయంతో సిబ్బంది చేత తొలగించి స్వాధీన పరుచుకున్నారు.ప్రభుత్వ ఇరిగేషన్ స్థలం వేరొకరు జప్తు చేయకుండా కంచె నిర్మాణం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా కూల్చివేతలు జరిగే సమయంలో అడ్డగింతకు వచ్చిన పలువురిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రభుత్వ స్థలం విషయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకువచ్చారు.ఇరిగేషన్ ప్రభుత్వ స్థలం ప్రజల ఉపయోగాలకు మున్సిపల్ శాఖకు అప్పగించేందుకు ఇతర శాఖల అధికారులు లిఖితపూర్వక సన్నాహాలు చేస్తున్నారు.



## ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైన
# యువ ఆటగాళ్ళు

భారత క్రికెట్ జట్టు దాదాపు ప్రతి ఫార్మాట్ ఈ నెల నుండి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో ఇండియా సీనియర్, ఇండియా అండర్-19, ఇండియా-A, మహిళల జట్టు, ఇండియా దివ్యాంగ్ జట్టు ఉన్నాయి. అయితే ఇండియా-A ప్రయాణం ఇప్పుడు ముగిసింది. జూన్ 20 నుండి ఇండియా సీనియర్ జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత జూన్ 24 నుండి జూలై 23 వరకు జరిగే అండర్-19 జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ పర్యటనకు స్పెషల్ అట్రాక్షన్‌గా వైభవ్ సూర్యవంశీ, కెప్టెన్ ఆయుష్ మాత్రే. కాగా ఈ పర్యటన కోసం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం గాయపడిన ఇద్దరు ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చారు. ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అద్భుతంగా రాణించిన ఆయుష్ మాత్రే భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గత ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరపున 35 బంతుల్లో సెంచరీతో సహా 252 పరుగులు చేసిన 14 ఏళ్ల పేలుడు బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ జట్టులో ఉన్నాడు. గత సంవత్సరం యుఏఈలో జరిగిన అండర్-19 ఆసియా కప్‌లో సూర్యవంశీ, మాత్రే భారత రన్నరప్ జట్టులో కూడా ఉన్నారు. అదే సమయంలో, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ అభిజ్ఞాన్ కుందును జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు.

ఈ ఇండియా-ఇంగ్లాండ్ అండర్-19 మ్యాచ్ లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ అవుతుంది. ఆ తర్వాత హెూవ్, నార్తాంప్టన్ , వోర్సెస్టర్‌లలో ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఉంటుంది. దీని తర్వాత, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు వరుసగా బెకెన్‌హామ్, చెల్మ్స్‌ఫోర్డ్‌లో జరుగుతాయి.

**భారత అండర్-19 జట్టు:**
ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు, హర్వాన్ష్ సింగ్, ఆర్ఎస్ అంబ్రిస్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్జిత్, డిపెష్.

**వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ అండర్-19 జట్టు**
థామస్ రీవ్ (కెప్టెన్), రాల్ఫీ ఆల్బర్ట్, బెన్ డాకిన్స్, జాడెన్ డెన్లీ, రాకీ ఫ్లింటాఫ్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, జాక్ హెూమ్, జేమ్స్ ఇస్బెల్, బెన్ మేయెస్, జేమ్స్ మింటో, ఐజాక్ మొహమ్మద్, జోసెఫ్ మూర్స్, సెబ్ మోర్గాన్, అలెక్స్ వేడ్.

# ఒకే మ్యాచ్
## మూడు సూపర్ ఓవర్లు



టీ20 మ్యాచ్‌లో ఒక సూపర్ ఓవర్ జరగడం మామూలు విషయమే. ఇక మ్యాచ్ ఫలితం కోసం రెండో సూపర్ ఓవర్ ఆడడం కూడా అప్పుడప్పుడు చూశాం. అయితే దాదాపు రెండో సూపర్ ఓవర్‌లోనే మ్యాచ్ ఫలితం వచ్చేస్తుంది. కానీ, తాజాగా ఓ మ్యాచ్‌లో రెండో సూపర్ ఓవర్? కూడా టై అయ్యి, మ్యాచ్ మూడో సూపర్ ఓవర్‌కు వెళ్లింది. దీంతో ఇంటర్నేషనల్ టీ20 క్రికెట్ చరిత్రలోనే సంచలనం నమోదైంది. నెదర్లాండ్స్, నేపాల్, స్కాట్లాండ్ జట్ల మధ్య టీ20 ట్రై సిరీస్ జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం నెదర్లాండ్స్- నేపాల్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో నేపాల్ కూడా 20 ఓవర్లు ఆడి 152 పరుగులకే పరిమితమైంది. చివరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా, నేపాల్ 15 రన్స్ మాత్రమే చేసింది. దీంతో మ్యాచ్ టై అయ్యింది. ఇక ఫలితం కోసం సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది.

తొలి సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 19 పరుగులు చేసింది. అనంతరం నెదర్లాండ్స్ కూడా 19 పరుగులే చేయడం వల్ల సూపర్ ఓవర్ కూడా టై అయ్యింది. రెండో సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 17 రన్స్ చేసింది. తర్వాత ఛేదనలో నేపాల్ కూడా 17 పరుగులే చేసింది. దీంతో రెండో సూపర్ ఓవర్ కూడా డ్రా అయ్యింది. ఇక ఫలితం కోసం మూడో సూపర్ ఆడాల్సి వచ్చింది మూడో సూపర్ ఓవర్‌లో నేపాల్ నాలుగు బంతులు ఆడి ఒక్క పరుగు కూడా చేయకుండా, రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో 1 పరుగు టార్గెట్‌తో బరిలోకి నెదర్లాండ్స్ తొలి బంతికే సిక్స్ బాది ఉత్కంఠ మ్యాచ్‌లో విజయం సాధించింది. కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో ఒకే మ్యాచ్‌లో మూడు సూపర్ ఓవర్లు జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## అక్రమ బెట్టింగ్ యాప్‌లపై
# ఈడీ విచారణ

**యాప్‌లను ప్రోత్సహించారని క్రికెటర్లపై దర్యాప్తు**

భారతీయ మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా కష్టాల్లో పడినట్లు కనిపిస్తున్నారు. వారి పేర్లు చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంలో వినిపిస్తున్నాయి. ఈ విషయంలో యువరాజ్, హర్భజన్, రైనా కాకుండా, బాలీవుడ్ నటులు సోనూ సూద్, ఊర్వశి రౌతేలా పేర్లు కూడా వచ్చాయి. ఈడీ ఈ విషయంలో అందరినీ ప్రశ్నిస్తోంది. ఈ విచారణ 1ఎక్స్ బెట్ వంటి నిషేధిత ప్లాట్‌ఫారమ్‌ల ప్రచారానికి సంబంధించినది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ప్రకటనలు, తప్పుడు మార్గాల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ భావిస్తోంది. 1 ఎక్స్ బెట్ వంటి ప్లాట్ ఫారమ్‌లు సెలబ్రిటీలతో కలిసి పెద్ద సంఖ్యలో ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ చెబుతోంది. నివేదికల ప్రకారం, ఈ ప్లాట్‌ఫారమ్‌లు 1ఎక్స్ బెట్ వంటి పేర్లను ఉపయోగించి ప్రచారం చేస్తున్నాయని ఈడీ విచారణలో తేలింది. ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లు వెబ్ లింక్‌లు, క్యూఆర్ కోడ్‌ల ద్వారా వినియోగదారులను అసలైన చట్టవిరుద్ధమైన బెట్టింగ్ సైట్‌లకు పంపే పని చేస్తాయి. ఈడీ ప్రకారం, ఇది భారతీయ చట్టాలను నేరుగా ఉల్లంఘించడమే. ఈ ప్లాట్‌ఫారమ్‌లు తమను నైపుణ్యం ఆధారిత గేమ్‌లుగా చెప్పుకుంటాయని ఈడీ తెలిపింది. కానీ, ఇవి రిగ్డ్ అల్గారిథమ్‌ను ఉపయోగిస్తాయి. దీని కారణంగా ఇవి జూదం పరిధిలోకి వస్తాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరగడం ఇదే మొదటిసారి కాదు. 2023-24లో ప్రసిద్ధ మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ కుంభకోణం, ఇందులో చాలా మంది రాజకీయ నాయకుల పేర్లు వచ్చాయి. మాజీ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేరు కూడా ఇందులో ఉంది, ఈ కుంభకోణంలో లబ్ధి పొందారని ఆరోపించారు. బఘేల్ ఆరోపణలను రాజకీయ ప్రేరేపితంగా పేర్కొన్నారు. మహాదేవ్ ప్రమోటర్లు. ప్రస్తుతం దుబాయ్ నుంచి బహిష్కరణను ఎదుర్కొంటున్నారు, వారు ఆపరేషన్‌ను కొనసాగించడానికి అనేక ఫెయిర్ ప్లే యాప్‌లను తయారు చేశారు. ఈడీ ప్రకారం మహాదేవ్ కేసులో చట్టవిరుద్ధమైన లాభం 6,000 కోట్లకుపైగా ఉంటుందని అంచనా.

## బుద్దే షణ్ముఖి నాగసాయి ప్రపంచ రికార్డు

ఆర్చరీ ఏషియా కప్ స్టేజ్-2లో ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బుద్దే షణ్ముఖి నాగసాయి రెండు ప్రపంచ రికార్డులు (టీం మిక్స్‌డ్) సాధించింది. ఏషియా కప్ స్టేజ్-2 అండర్ 21 ఆర్చరీ పోటీలు జూన్? 15వ తేదీన సింగపూర్?లో ప్రారంభమయ్యాయి. ఇవి ఈ నెల? 21వ తేదీ వరకు జరుగుతాయి. అయితే ఈ ఆర్చరీ పోటీలలో సోమవారం వ్యక్తిగత ర్యాంకింగ్ నిర్వహించగా, అత్యధిక స్కోరు చేసి అండర్ 21లో రెండు ప్రపంచ రికార్డులను భారతదేశం నమోదు చేసింది. ఈ రికార్డుల సాధనలో ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బుద్దె షణ్ముఖి నాగ సాయి కీలక పాత్ర పోషించింది. నాగసాయి ఆర్చరీలో అత్యధిక పాయింట్లు నమోదు చేసి 2 రికార్డులు సొంతం చేసుకుంది. ముఖ్యంగా 350o356 = 706 పాయింట్లు స్కోర్ చేసి మిక్స్ టీం విభాగంలో రికార్డ్ సృష్టించింది. అలాగే మహిళల టీం విభాగంలో వ్యక్తిగతంగా ప్రపంచ రికార్డు సాధించింది

# గిల్ చరిత్ర సృష్టించే అవకాశం!?

### 18ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచే చాన్స్



విరాట్ కోహ్లీ, ధోనీ టెస్టులలో భారతదేశం అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా పరిగణిస్తారు. కానీ వారు తమ సుదీర్ఘ కెరీర్‌లో ఒక్కసారి కూడా ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవలేదు. టీమ్ ఇండియా చివరిసారిగా 18 సంవత్సరాల క్రితం ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 18 సంవత్సరాల తర్వాత, టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. గిల్ కెప్టెన్సీలో భారత్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఇది జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ తొలిసారిగా కెప్టెన్‌గా ఆడనున్నాడు. అతనికి ఇది అంత సులభం కాదు. కానీ గిల్ జట్టులో కెఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు, మ్యాచ్ స్వరూపాన్ని మార్చే సత్తా కలిగి ఉన్న ఆటగాళ్లు వీళ్లంతా. అటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా ఇంగ్లండ్‌కు గట్టి పోటీనిస్తుంది. ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌ను కూడా గెలుచుకోవచ్చు. ఒకవేళ ఈ జట్టు అలా చేయగలిగితే, 18 సంవత్సరాల తర్వాత భారత జట్టు ఇంగ్లండ్‌లో సిరీస్‌ను గెలుచుకుంటుంది. భారత జట్టు చివరిసారిగా 2007లో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. అప్పుడు రాహుల్ ద్రవిడ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారతదేశం, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూన్ 20 నుంచి హెడింగ్లీలో జరగనుంది. అదే సమయంలో, రెండో టెస్ట్ జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లో ప్రారంభమవుతుంది. మూడో మ్యాచ్ జులై 10 నుంచి లార్డ్స్‌లో జరగనుంది. సిరీస్‌లో నాల్గో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. అదే సమయంలో, సిరీస్‌లో చివరి మ్యాచ్ జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్‌లో జరుగుతుంది.

# బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినివ్వండి

### ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్

ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు.. ఆ టీమ్ తో తొలి టెస్టు ఆడేందుకు ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికీ కూడా ప్లేయింగ్ లెవన్ పై ఎలాంటి అప్డేట్ లేదు. సాధారణంగా టాస్ వేసిన తర్వాత మాత్రమే ప్లేయింగ్ లెవన్ పై స్పష్టత వస్తుంది. ఈసారి కూడా అదే తరహాను టీమిండియా ఫాలో కావచ్చు. అయితే పర్యటన ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పినట్లుగా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ సిరీస్ లో కేవలం 3 మ్యాచ్ లు మాత్రమే ఆడే అవకాశముంది. అయితే తన ఏయే టెస్టుల్లో బరిలోకి దిగాలనే దానిపై టీమ్ మేనేజ్మెంట్ మల్లగుల్లాలు పడుతోంది. తాజాగా దినిపై ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ వ్యాఖ్యానించాడు. ఫలానా టెస్టుల్లో ఆడించాలని టీమిండియాకు సూచించాడు.. బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినిచ్చి, తర్వాత జరిగే రెండు టెస్టుల్లో ఆడిస్తే బాగుంటుందని హాగ్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వ్యూహాన్ని కూడా వివరించాడు. తొలి టెస్టులో బుమ్రా లేకపోవడం వల్ల అతనికి తగినంత విశ్రాంతి లభిస్తుందని, తొలి టెస్టు ఫలితంతో రెండో టెస్టులో బరిలోకి ఎలా ఆడాలనేదనిపై ఒక స్పష్టత వస్తుందని పేర్కొన్నాడు. ఇక బుమ్రా వరుసగా రెండు టెస్టుల్లో బరిలోకి దిగితే ఇంగ్లాండ్ జట్టు ఒత్తిడిలో పడిపోతుందని, దాంతో టీమిండియా పని కాస్త సులభం అవుతుందని వ్యాఖ్యానించాడు. రోహిత్ శర్మ నుంచి తను వారసత్వాన్ని స్వీకరించనున్నాడు. రోహిత్ తో పాటు విరాట్ కోహ్లీ కూడా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. దీంతో వీరిద్దరి స్థానాలను భర్తీ చేయాలని పలువురు క్రికెటర్లు తహతహ లాడుతున్నారు.




ముఖ్యంగా కరుణ్ నాయర్ లాంటి వెటరన్ క్రికెటర్ చాలా కాలం తర్వాత వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా యూజ్ చేసుకుని, జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని భావిస్తున్నాడు. అలాగే మరికొంత మంది తమ లక్కును పరీక్షించుకోనున్నారు.

# గంభీర్ ఆటగాళ్లను మేనేజ్ చేయలేకపోతున్నాడు

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు కోచ్‌గా గంభీర్‌కు ఈ సిరీస్ పరీక్షగా నిలవనుంది. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినా.. టెస్ట్ క్రికెట్‌లో ఘోర పరాజయాలను చవిచూసింది.గంభీర్ పర్యవేక్షణలో బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచిన టీమిండియా.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. ఈ వరుస పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను చేజార్చుకుంది. ఈ క్రమంలోనే గంభీర్ కోచింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి.తాజాగా గంభీర్ కోచింగ్ గురించి మాట్లాడిన టీమిండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదని, కానీ ఆటగాళ్లను సరిగ్గా మేనేజ్‌చేయలేకపోతున్నాడని, ఇదే అతని కోచింగ్‌లో లోపంగా మారిందన్నాడు. ఈ ఒక్క విషయాన్ని గంభీర్ సరిచేసుకోవాల్సిందన్నాడు.'వ్యూహాత్మకంగా గౌతమ్ గంభీర్ చాలా మంచి కోచ్. ఆటగాళ్లను మేనేజ్ చేసే విషయంపై అతను మరింత ఫోకస్ పెట్టాలి.

## టాస్క్ రీజినల్ సెంటర్‌లో శిక్షణ పొందిన
# నిరుద్యోగ యువతకు జాబ్ మేళా



**ములుగు ప్రతినిధి, జూన్ 17 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, మరియు పీజీ విద్యార్థులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు, 19-06-2025 (గురువారం) ఉదయం 10:00 గంటలకు జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయంలో జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమం) నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కేంద్రంలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ అందించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ శిక్షణ పొందిన యువతకు హైదరాబాద్, ములుగు, మరియు వరంగల్‌లోని సాబిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, సిఎస్ఎస్ 4యు, టాటా స్ట్రైవ్, జస్ట్‌డయల్, జహ్నవి కమ్యూనికేషన్స్, హెచ్‌డిబి ఫైనాన్స్, షాన్ముక్ బయో ఆర్గానిక్స్, ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్, పేటీఎమ్, ఆదిత్య ఆర్గానిక్ ఈసిఓ టెక్నాలజీ, ఎస్ఎస్ఎస్‌వి సొల్యూషన్స్, మరియు కెపిఆర్ డెవలపర్స్ వంటి కంపెనీలలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ట్రైనీ, ప్రాసెస్ అసోసియేట్, హెచ్‌ఆర్ రోల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ (బిడిఇ), ప్లేస్‌మెంట్ మేనేజర్, నాన్-వాయిస్ ప్రాసెస్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్, ఫుడ్ అండ్ బెవరేజెస్ స్టీవార్డ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, టెలి-సేల్స్, హెచ్‌ఆర్ రిక్రూటర్, సేల్స్ ఆఫీసర్, టెలి-మార్కెటింగ్ ఆఫీసర్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, గ్రూప్ లీడర్, టీమ్ లీడర్, టెలి-కాలర్, మార్కెటింగ్ మేనేజర్ వంటి వివిధ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఈ జాబ్ మేళా అవకాశాన్ని ములుగు జిల్లాలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని, తమ కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటును అందించడంతో పాటు, సమాజంలో గౌరవప్రదమైన గుర్తింపుతో జీవనం సాగించాలని కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచించారు. మరిన్ని వివరాల కోసం ములుగు టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళిని సెల్ నంబర్ 96184 49360 ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# రైతుల ఖాతాల్లో పెట్టుబడి నిధులు జమ

- రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 17 (జనం సాక్షి):**
వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 3,18,447 మంది రైతులకు రూ. 384.4 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించి ఈ రోజు వరకు మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని రైతుల ఖాతాలలో ఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. తాజాగా మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మిగతా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు



## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసీసీ ప్రధాన కార్యదర్శి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి ఇంచార్జ్ శిశు సంక్షేమ శాఖ, మంత్రి సీతక్కను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నట్లు తెలిపారు. ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకం ఆయిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతక్క కు పుష్పగుచ్చం అందించారు. తనకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీతక్క కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీతక్క అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, మంత్రివర్యులు సీతక్క, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్, గడ్డం ఇందుప్రియ,మాజీ కౌన్సిలర్లు,పంపరి లత శ్రీనివాస్,పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, పిడుగు మమత సాయిబాబా, సలీం, జూలూరి సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

*డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో తొలి సిరీస్‌కోసం భారత జట్టు పక్కాగా సిద్ధమవుతోంది. ఇంగ్లండ్‌తో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది శుభ్‌మన్ గిల్ సేన. సిరీస్ ఆరంభానికి మూడు రోజులే ఉండడంతో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది.*

# పేదవాడి కళను సహకారం చేస్తున్నాం

- రానున్న నాలుగేళ్ళలో ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు
- ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాపీలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**నూగూర్ వెంకటాపురం జూన్ 17(జనంసాక్షి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన ఉత్తర్వులను ఎమ్మెల్యే వెంకట రావు, కలెక్టర్ దివాకర టి.ఎస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వెంకటాపురం వాజేడు మండలంలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని అన్నారు. పారదర్శకంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే వెంకటరావు తెలిపారు. పేదవాడి కళ సాకారం చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామంలో ఇల్లు మంజూరు చేసి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మొదటిదపాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కాలం నిజం చేస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికీ ఆర్టీసీలు మహిళలకు వస్తే బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని అన్నారు. ఎందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి చెందిన నీతి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంద్రమైనులు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లేవనుకు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సూర్య నారాయణ, మండల ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు బిల్లులు చెల్లించండి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 17 (జనం సాక్షి) :**
డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించుకున్న నిరుపేదలకు వెంటనే బిల్లులు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ అయన మాట్లాడుతూ కోటగిరి గ్రామంలో గత ప్రభుత్వంలో ఇల్లు నిర్మించుకున్న సుమారు 170 మంది లబ్ధిదారులకు నిరుపేద కుటుంబాలకు చెందినవారని అప్పులు చేసి మరి ఇల్లు నిర్మించుకున్నారని అప్పులు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. లబ్ధిదారులకు ఒకటి రెండు మూడు బిల్లులు ఇచ్చి మిగతా రెండు బిల్లులు ఇవ్వలేకపోవడం సూచనియమని మరి హౌసింగ్ అధికారులు బిల్లులు ఇచ్చారా లేదా ఈ విషయంపై క్లారిటీ లేదని స్థానిక ప్రజా ప్రతినిధులు హౌసింగ్ అధికారులు కుమ్మక్కై డబ్బులు కాజేసారేమోనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానిక శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు ఒక సభలో హౌసింగ్ బిల్లులు ఇప్పిస్తానని ప్రజల కోసమే పార్టీ మారానని చెప్పడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన ఇప్పటివరకు లబ్ధిదారులకు బిల్లును ఇప్పించలేదని అన్నారు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న మీరు ప్రజా సమస్యలు పట్టవా అని అన్నారు ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు వెంటనే ఇప్పించి వారికి న్యాయం చేయగలరని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు దశల వారికి దఫలవారీగా కొనసాగుతాయని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నెలవారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయాలి

## పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



హైదరాబాద్ (జనంసాక్షి) : నెలవారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సమీక్ష సమావేశంలో శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని, అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యకలాపాలను, హామ్ విధానంలో రోడ్ల నిర్మాణం, ఇందిరా మహిళా శక్తి, స్త్రీ నిధి, మిషన్ భగీరథ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై హెచ్వోడీలు ప్రజెంటేషన్లు ఇచ్చారు. సకాలంలో పనులు పూర్తిచేసేలా పనిచేయాలన్నారు. పనులను గాని ఫైళ్లను కానీ పెండింగ్లో పెట్టకుండా త్వరగా డిస్పోస్ చేయాలన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ శాఖలో పనితనాన్ని మెరుగుపరుస్తూ శాఖకు నూతన సెక్రెటరీ శ్రీధర్ మంచి పేరు తెస్తారని నమ్మకం ఉందన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు మన శాఖలో ఉద్యోగులంతా కష్టపడుతున్నారన్నారు. ఎంపీడీవోల బదిలీల ఫైలు సీఎం వద్ద ఉంది, ఎంపీడీవోలకు వాహనాల అలవెన్స్ ఫైల్ ఆర్థిక శాఖ వద్దకు చేరిందన్నారు. ఈ రెండు ఫైళ్ళకు కొద్దిరోజుల్లో క్లియరెన్స్ వస్తోందన్నారు. గ్రామ స్వరాజ్యం మన శాఖ చేతుల్లోనే ఉంది, కాబట్టి మనమంతా పనులు వేరంగా పూర్తిచేసేలా పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం కోసం నూతన విధానం తీసుకొచ్చామన్నారు. గతంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో హామ్ విధానానికి ఆమోదం లభించిందని, హామ్ విధానం ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుందని, గతంలో గ్రామీణ రోడ్లు అంటే చిన్నచూపు ఉండేదని తెలిపారు. హామ్ ప్రాజెక్టుకు సంబంధించి మార్గదర్శకాలతో నేడో రేపో జీవో విడుదల చేస్తామన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో హామ్ విధానాన్ని అవలంబిస్తున్నారన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకలకు అధికారుల బృందాలను పంపించాలని ఆదేశించారు. ఆ రెండు రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి హామ్ విధానాన్నీ మన రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. హామ్ విధానం ద్వారా మొత్తం 18,472 కిలోమీటర్ల మేరా గ్రామీణ రహదారులను ఆధునీకరిస్తామని తెలిపారు. పంట పొలాలకు మట్టి రోడ్ల నిర్మాణం వంటి వ్యవసాయ అనుబంధ పనులను ఎక్కువగా చేపడుతున్నామన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో ప్రతి విభాగం నెలవారీగా టార్గెట్లు రూపొందించుకొని పనిచేయాలన్నారు. ఎక్కువగా లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు తక్కువగా చేయటం వల్ల లాభం లేదన్నారు. ఎంతోకాలంగా గ్రౌండింగ్ కానీ పనులను రద్దు చేయాలన్నారు.

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ముఖ్య కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ జనాభాలో సగ భాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి ద్వారా మన శాఖ విశేషంగా కృషి చేస్తోందన్నారు. గ్రామ వార్డు నుండి జిల్లా స్థాయి వరకు మన శాఖ విస్తృత సేవలు అందజేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క మార్గదర్శకత్వంలో ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అందరం కలిసి పని చేద్దామన్నారు. అన్ని విభాగాలతో విడివిడిగా సమావేశమై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

# నార్కోటిక్ నియంత్రణలో తెలంగాణ అగ్రగామి

**గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం**

**రెండు రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా**

**రాష్ట్రంలో సైబర్ నేరాలు తగ్గుముఖం**

**నకిలీ విత్తనాల అక్రమ రవాణా టాస్క్ ఫోర్స్**

**నిందితులపై పిడి యాక్ట్**

**జిల్లాలో రెండు చోట్ల మత కలహాల ప్రాంతాల గుర్తింపు**

**రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి**

**తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి**




వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 17 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రం నార్కోటిక్ నియంత్రణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు మల్టీ జోన్ -2 ఐ జి పి సత్యనారాయణ చార్మినార్ జోన్ డిఐజి తస్వీర్ ఇక్బాల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో పర్యటించి అనేక అంశాలపై చర్చించి సూచనలు కొన్నింటికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేశారు. తెలంగాణ పోలీస్ నార్కోటిక్ నియంత్రించడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీరో నార్కోటిక్ రాష్ట్రంగా నిలబెట్టడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కేసుల్లో అనేకమంది విదేశీ స్వదేశీ నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 సైబర్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసి రెండు వందల మంది సిబ్బందిని నియమించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలో గంజాయి ఉత్పత్తి తగ్గిందని ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందని తెలిపారు. రెండు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి గంజాయి అక్రమ రవాణాకు బ్రేక్ వేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియజేశారు. ఈ రెండు రాష్ట్రాల్లో గిరిజనులు అధికంగా గంజాయి ఉత్పత్తి చేస్తున్నట్లు వివరించారు. వారు గంజాయి ఉత్పత్తి చేయకుండా అక్కడి ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయని గంజాయి కి బదులుగా ఇతర పంటలను పండించడానికి గిరిజనులు సుముఖంగా ఉన్నారని అన్నారు. అక్కడి ప్రభుత్వాల చర్యల వలన గంజాయి ఉత్పత్తి 60 శాతానికి తగ్గించినట్లు ఇతర మిశ్రమ పంటలను ప్రోత్సహించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలోకి నకిలీ విత్తనాలు రవాణా జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని వరంగల్ గజ్వాల్ వికారాబాద్ జిల్లాలో నకిలీ విత్తనాల ముఠాను అరెస్టు చేసి పిడిఎఫ్ ప్రయోగించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలో సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు . సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు వల్ల సాధ్యపడిందని అన్నారు. రాష్ట్రంలో సైబర్ నేరాల సంఖ్య తగ్గుతాయి ఇతర రాష్ట్రాలు దేశాల్లో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయపడ్డారు . గత ఏడాది సైబర్ నేరగాల నుంచి 195 కోట్ల రూపాయలు రికవరీ చేసామని ఈ ఏడాది 50 కోట్లు రికవరీ చేసి లోక్ అదాలత్ లో బాధితులకు డబ్బులు అందజేసినట్లు తెలియజేశారు. సైబర్ నేరం జరిగినట్లు వెంటనే గుర్తించగానే ఇతర దేశాల్లో ఉన్న నేరస్తుల ఖాతాలను నిలిపివేసి 100 కోట్ల రూపాయలు తిరిగి బాధితుల ఖాతాలో జమ అయ్యేటట్లు చర్యలు తీసుకున్నామని వివరించారు. కేసులలో కన్విక్షన్ (నేర రుజువు) శాతాన్ని గణనీయంగా పెంచి, ఫిర్యాదులకు న్యాయం చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై రికార్డులు పక్కాగా నమోదు చేసి, వారి నేర చరిత్రను బట్టి రౌడీ షీట్, సస్పెక్ట్ షీట్ తెరవాలని లేదా పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగకముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. అదేవిధంగా, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని డీజీపీ నొక్కి చెప్పారు.

# ఇండిగో విమానానికి బాంబ్ బెదిరింపు

**అత్యసవరసరంగా నాగ్‌పూర్‌లో ల్యాండింగ్**

**ముంబై,,జూన్ 17(జనంసాక్షి) :** విమానాల్లో సాంకేతిక సమస్యలు, బాంబు బెదిరింపులు ఇటీవలే కాలంలో ఆందోళన కలిగిస్తున్నాయి. గతవారం అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అనంతరం ఇలాంటి ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. తాజాగా కేరళ రాష్ట్రం కొచ్చి నుంచి దేశ రాజధాని ఢిల్లీ వెళ్తున్న ఓ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6ఇ 2706 విమానం మస్కట్ నుంచి కొచ్చి మీదుగా ఢిల్లీ వెళ్తోంది. అయితే, విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని నాగ్‌పూర్‌ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అక్కడ ప్రయాణికులందరినీ కిందకు దింపి.. తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదని నాగ్‌పూర్ డీసీపీ లోహిత్ మతాని తెలిపారు.

# అహ్మదాబాద్-లండన్ విమానంలో సాంకేతిక సమస్యలు

- **అత్యసవరంగా అండన్ విమానం నిలిపివేత**

**న్యూఢిల్లీ, జూన్ 17(జనంసాక్షి) :** దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం ఇటీవల లండన్ వెళ్తుండగా అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరిన్ని విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడటం కలవరపెడుతోంది. తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన మరో విమానంలోనూ సాంకేతిక సమస్య ఎదురైంది. టేకాఫ్‌కు ముందే సమస్యను గుర్తించడంతో ఈ సర్వీసును రద్దు చేశారు.

ఎయిరిండియా ఏఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరాల్సి ఉంది. ఈ క్రమంలోనే విమానంలో తనిఖీలు చేస్తుండగా.. సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి సర్వీసును రద్దు చేశారు. గత వారం నాటి విమాన ప్రమాదం తర్వాత లండన్‌కు వెళ్లాల్సిన తొలి షెడ్యూల్డ్ విమానం ఇదే కావడం గమనార్హం.

జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఏఐ 171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం క్షణాల వ్యవధిలోనే కుప్పకూలి దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒకేఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక విమానం నివాస సముదాయంపై పడటంతో మరో 33 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ఏఐ 171 నంబర్‌ను ఎయిరిండియా పక్కనబెట్టింది. దాని స్థానంలో ఏఐ 159 నంబరును వినియోగించింది. ఇప్పుడదే సిరీస్ విమానంలో సాంకేతిక సమస్య ఎదురైంది. మరోవైపు, ఈ ఘటన తర్వాత పలు ఎయిరిండియా విమానాల్లో సాంకేతిక లోపాలు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ముంబయి వెళ్తున్న ఏఐ 180 విమానంలో సమస్య రావడంతో దాన్ని కోల్‌కతాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులను దించేసి తనిఖీలు చేపట్టారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం

**అంతవరకు విశ్రమించేది లేదు**

**రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత**



**మెదక్, జూన్ 17 (జనంసాక్షి) :** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

# సింగరేణి సంస్థ బలోపేతమే లక్ష్యం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి సంస్థ బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం కెటికె 2 గనిని పరిశీలించారు. అనతరం జిఎం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సింగరేణి ఎదగాలని సూచించారు. బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని సూచించారు. 45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని తెలిపారు. గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియాలది ఏకచత్రాధిపత్యం కానీ, ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు.

ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ ఏమిటి , వాటికి ఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రెండు గ్రామాలు ప్రభావితం అవుతున్నాయని స్థానికులు తెలిపారు, ఈ అంశంపై విచారణ చేయాలని, సింగరేణి మైన్స్ కోసం భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన జాబితా పై విచారించాలని అర్హుల జాబితా పంపాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై ఫీవర్


**పలకరింపులతో హల్‌చల్**



**నిజామాబాద్, జూన్17 (జనంసాక్షి) :** బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్‌ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి.

# హైదరాబాద్ నుంచి నేరుగా ఇథియోపియా సర్వీస్

**హైదరాబాద్, జూన్ 17 (జనంసాక్షి) :** హైదరాబాద్ నుంచి ఆఫ్రికాకు నేరుగా మొట్టమొదటిసారి విమాన సర్వీసు ప్రారంభమైంది. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి ఇథియోపియా రాజధాని అడ్డిస్ అబాబాకు నాన్-స్టాప్ సేవలను ప్రారంభించారు. దీంతో హైదరాబాద్ గ్లోబల్ కనెక్టివిటీ మరింత బలపడింది. ఈ సేవలను ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నిర్వహిస్తోంది. అడ్డిస్ అబాబా నుంచి హైదరాబాద్‌కు సోమ, బుధ, శుక్రవారాల్లో.. హైదరాబాద్ నుంచి అడ్డిస్ అబాబాకు మంగళ, గురు, శనివారాల్లో సర్వీసులు నడపనున్నారు. ఈ విమాన సర్వీసుతో అడ్డిస్ ఇథియోపియాతో భారత వ్యాపార, పర్యాటక ప్రయాణికులకు మరింత అనుకూలత లభించనుంది. మరోవైపు భారత్‌లో వైద్యం చేయించుకునేందుకు ఆఫ్రికాలోని ఇథియోపియా, నైజీరియా, టాంజానియా, ఉగాండా, రువాండా, జాంబియా, కేమరూన్, కెన్యా దేశాల నుంచి అనేక మంది రోగులు వస్తుంటారు. అలాంటి వారికి ఈ విమాన సర్వీసు ఉపయుక్తంగా ఉండనుంది.



కుటుంబ సమేతంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిసారు.
- హైదరాబాద్ (జనంసాక్షి)

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370